VISALAANDHRA ~VIJAYAWADA~ Phone No 276

8 పేజీలు రెండణాలు రిజిస్టర్డు నెం A 193

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ ఆదివారం అగస్టు 12, 1956 ★ సంచిక 119

కెయిరో మీదుగా లండన్‌కు శ్రీ కృష్ణమీనన్ పయనం

బొంబాయి, ఆగస్టు 11

శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు ఢిల్లీనుంచి బొంబాయి చేరారు. నేటిరాత్రి ఆయన విమానంలో కెయిరో బయలుదేరారు. కెయిరోలో కర్నల్ నాజర్‌తో సంభాషణలు జరిపిన పిమ్మట, సూయెజ్ సమావేశంలో పాల్గొనడానికై లండన్ బయలుదేరతారు.

బెంగాల్ బీహార్ సరిహద్దుల బిల్లుపై ఆగస్టు 16 న లోక్‌సభ చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 11

సెలెక్టుకమిటీ కోసిన మార్పులతో బీహార్-బెంగాల్ సరిహద్దుల బిల్లుపై లోక్‌సభ ఆగస్టు 16 న కేటాయించిన చర్చ జరుపుతుందని పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడు ప్రకటించారు. లోక్‌సభ సమావేశాలు సెప్టెంబరు 18 వరకు జరుగుతాయి.

ద్విభాషారాష్ట్రానికివ్యతిరేకంగా గుజరాత్‌లో నిరసన ప్రదర్శనలు

అహమ్మదాబాద్‌లో తిరిగి రెండుసార్లు కాల్పులు: ఇప్పటికి మొత్తం మరణించినవారి సంఖ్య 17

రైల్వే స్టేషన్లపై అనేకచోట్ల దాడులు
రాష్ట్ర వ్యాపితంగా హర్తాళ్లు, సమ్మెలు

అహమ్మదాబాద్, ఆగస్టు 11

అహమ్మదాబాద్ మదనగోపాలహవేలీ ప్రాంతంలోను రాయపూర్ ప్రాంతంలోను జనసమూహాలపై పోలీసులు కాల్పారు. నేటికి నాల్గు రోజులుగా గుజరాత్ రాష్ట్రమంతటా సాగుతున్న ద్విభాషారాష్ట్ర వ్యతిరేకోద్యమం సందర్భంలో పోలీసులు జరిపిన కాల్పులవలన ఇప్పటికి మొత్తం 17 మంది మరణించారు. అనధికార వార్తలను బట్టి రాష్ట్రంలో అనేక చోట్ల రైలుస్టేషన్లపై దాడులు జరిగినట్లు, రైలుపట్టాలు పీకివేసినట్లు తెలియవచ్చింది.

అహమ్మదాబాద్‌లో 15 మంది, కాలోల్‌లో ఇద్దరు మరణించినట్లు ఇప్పటికి అందిన వార్తలనుబట్టి తెలిసింది. ఇంకా ఇతరచోట్లకూడా కాల్పులు జరిగాయి.

అహమ్మదాబాద్‌లో గత 42 గంటలుగా కర్ఫ్యూ అమలులోఉంది. రెండుగంటలు కర్ఫ్యూ సడలించి నందున ప్రజలుదైనందినకార్యకలాపాలకు సిద్ధపడుతున్నారు. నగరంలో కొనుక్కున్నారు. నగర శివారుప్రాంతాల్లోమాత్రం బస్‌లు తిరగడం లేదు. నగరంలోని పత్రికాప్రతినిధులు పత్రికాలు కొనడానికి వీలులేక నిలిచిపోయారు.

నేటి ఉదయం 10 గంటలకు తిరిగి కర్ఫ్యూ అమలుచేయడంతో అల్లర్లు ప్రారంభమయ్యాయి. ప్రదర్శకులు ప్రజలను వీధులనుండి పంపివేసి తాము అనువైన స్థానాలో నిలబడ్డారు. పోలీసులు కూడా వీధులలో గస్తీ మొదలుపెట్టారు. మధ్యాహ్నానికి రెండుచోట్ల కాల్పులు జరుపారు. కాల్పులవలన ఇప్పటికి మొత్తం 17 మంది మరణించారు. అనధికార వార్తలను బట్టి రాష్ట్రంలో అనేక చోట్ల రైలుస్టేషన్లపై దాడులు జరిగినట్లు, రైలుపట్టాలు పీకివేసినట్లు తెలియవచ్చింది.

సూరత్‌లో 2 వేలమంది విద్యార్థులు సమ్మెచేశారు. ఊరేగింపు నేడు జరిగింది. బజారులో కొట్లన్నింటిని మూయించారు. ఒక ఫ్యాక్టరీని మూసివేయడానికి యజమాని నిరాకరించాడు. కార్మికులతోకూడి విద్యార్థులు దానిని మూయించారు.

బ్రోచ్‌లో

బ్రోచ్‌లో విద్యార్థుల ప్రదర్శనలపై పోలీసులు లాఠీచార్జి చేశారు. ఇక్కడ ఒక మిల్లు మూసివేయవలసివస్తున్నదని కోపోద్రిక్తులైన విద్యార్థులు మిల్లుగోడను పడగొట్టారు. కిటికీల అద్దాలు పగులగొట్టారు.

రాజకోటలో, సూరత్‌లో కూడా విద్యార్థులు సమ్మెలు, ప్రదర్శనలు జరిపారు.

ఆగస్టు 15 వరకు హర్తాళ్లు సాగించండి

ప్రజాసోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, మహాగుజరాత్ విద్యార్థి సమితి ప్రతినిధులు నేడు ఒక ప్రకటనలో ఆగస్టు 15 వ తేదీవరకు హర్తాళ్లు కొనసాగించండవలసిందిగా కోరారు. ఆగస్టు 18 వ తేదీన మృతులకు నివాళిగా జరుపుతామని విద్యార్థి సమితి ప్రతినిధి శ్రీ హరిహర్ కాంభోజ ప్రకటించారు.

నవసారిలో సమ్మె

నవసారిలో మూడవ రోజున విద్యార్థులుసమ్మె కొనసాగుతోంది. బస్ బస్‌లు నిలిపివేయబడింది.

నాడియాడ్‌లో

అహమ్మదాబాద్‌కు 25 మైళ్ల దూరంలో ఉన్న నాడియాడ్‌లో హర్తాళ్ ప్రదర్శనలు జరిగాయి. పోలీసు స్టేషన్‌లపై ప్రదర్శకులు రాళ్లు విసిరారు. ఒక కాంగ్రెసు వాదిని కొట్టారు. ప్రజలు తల్లక్రిందులు చేశారు. అతనులపడిపోయింది. ఇందు వలన కొనులో ఉన్నవారికి కొద్దిగాయాలు తగిలాయి.

తొలివార్తలు

అహమ్మదాబాద్ ఆగస్టు 10

ఇక్కడికి పదహారుమైళ్ళ దూరంలో వున్న కాలోల్ పట్టణంలో ఈరోజు ద్విభాషారాష్ట్ర వ్యతిరేక ప్రదర్శకులపై పోలీసులు కాల్పులు సాగించారు. అక్కడ ఇద్దరు చనిపోయినట్లు ఈరోజు సాయంకాలం వార్త అందింది.

నగరంలో కాలుపూర్ గేటువద్ద పోలీసు లాఠీపై దాడిచేసి, దానికి నిప్పుపెట్టారని రెండువేల మందిపై పోలీసులు లాఠీచార్జీ చేశారు. ఉదయం

(మిగతా 8 వ పేజీలో)

ద్విభాషారాష్ట్రనిర్ణయాన్ని తక్షణం రద్దు చేయండి

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ సమావేశంలో ప్రతిపాదించనున్న తీర్మానం

అహ్మదాబాద్, ఆగస్టు 10

గుజరాతీ కాంగ్రెసు ముఖ్యులలోనే ద్విభాషారాష్ట్ర నిర్మాణంపట్ల వ్యతిరేకత క్రమంగా పెచ్చుపెరిగిపోతున్నది. ద్విభాషారాష్ట్ర నిర్ణయాన్ని రద్దుచేయాలని కాంగ్రెసు కార్యవర్గాన్ని కోరతీరాలాన్ని ముగ్గురు రాష్ట్రకాంగ్రెసు సభ్యులు ఆగస్టు 19 వ తేదీన జరిగే గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసుసంఘ సమావేశంలో ప్రతిపాదించబోతున్నారు.

అహ్మదాబాద్ నగర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శులైన శ్రీయుతులు త్రికమ్‌లాల్ పటేల్, కృష్ణలాల్ షా, శ్రీ జేజీ జేజీయోగార్లు ఆతీర్మానాన్ని ప్రతిపాదించబోతున్నారు.

ద్విభాషారాష్ట్ర నిర్ణయాన్ని గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు ఎంతుంచేత ఒప్పించేందుకు ఆగస్టు 19 వ తేదీ సమావేశం ఏర్పాటు చేయబడినప్పటికి పాతకులకు విదితమే.

బొంబాయి సభ ఖండన

తక్షణం న్యాయవిచారణను ఏర్పాటు చేయాలని అభ్యర్థన

బొంబాయి, ఆగస్టు 10

అహమ్మదాబాద్‌లోని పోలీసు కాల్పులను తీవ్రంగా నిరసిస్తూ బొంబాయిలోని కంగార్ మైదానంలో నేడు జరిగిన బహిరంగసభ తీర్మానించింది.

ఆ కాల్పులను గురించి విచారణ జరిపేందుకు తక్షణం న్యాయ విచారణ సంఘాన్ని నియమించాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

మహా గుజరాత్, మహారాష్ట్ర నిర్మాణానికి పోరాడుతున్న గుజరాతీ మహారాష్ట్ర ప్రజలమధ్య సంభ్రాతృత్వం అవసరమని వక్తలు చెప్పుతూ సభలో పలువురు ఉపన్యసించారు.

బొంబాయి మార్కెట్లు మూసివేత

బొంబాయి, ఆగస్టు 10

అహమ్మదాబాద్‌లో జరిగిన కాల్పులకు నిరసనగా బొంబాయిలో మస్జిద్‌బందర్, మంగళదాస్ మార్కెట్లు, నూలు, నూనెగింజ లమ్మే మార్కెట్లు నిన్న, ఈరోజు మూసివేశారు.

గుజరాతీ విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలకు వెళ్ళడంమానుకున్నారు.

భోపాల్, భువనేశ్వర్, కాచిన్‌లలో యాత్రా కార్యాలయాలను స్థాపించాలని భారతప్రభుత్వం నిర్ణయించింది.

దక్షిణాఫ్రికాలో పదిహేలమంది మహిళల అసమ్మతిప్రదర్శనలు

"అధికార పత్రాల" చట్టాన్ని నిరసిస్తూ

ప్రిటోరియా, ఆగస్టు 9

దక్షిణాఫ్రికా ప్రభుత్వం ప్రవేశపెట్టుతున్న "అధికార పత్రాల"చట్టానికి తమ తీవ్ర నిరసనను వ్యక్తీకరిస్తూ పది వేలమంది మహిళలు నేడిక్కడ ప్రభుత్వ భవనాల ముందు ప్రదర్శనలు చేశారు.

దక్షిణాఫ్రికాలో నివసించే పదహారేళ్లు పైబడిన ప్రతి పురుషుడు 'అధికార పత్రాన్ని' కలిగివుండాలనీ, పోలీసులు అడిగినప్పుడు ఆ 'అధికార పత్రాన్ని' చూపెట్టవలసి వుంటుందనీ ఆదేశించే చట్టం ప్రస్తుతం అమలులో వుంది.

ఇంతకు ముందెన్నడూ దక్షిణాఫ్రికాలో స్త్రీలు యింత పెద్ద ఎత్తు ప్రదర్శనలు చేసివుండలేదని ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రదర్శకులలో అన్ని జాతులకు చెందిన మహిళలున్నారు. దక్షిణాఫ్రికా మంత్రులకు వారు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో ఇలా పేర్కొన్నారు.

"అధికార పత్రాలచట్టంక్రింద ఆఫ్రికా ప్రజలు కందలాది సంవత్సరాలుగా అనేక యమయాతనలు అనుభవించారు. ఇళ్ళపై పోలీసు దాడులు, అరెస్టులు, జీతాలతోత, జైలు జీవితం, కొట్టి చాకిరీ యిత్యాది యమయాతనలకు ఆఫ్రికన్ పురుషులలోను జేయబడుతూ వచ్చారు. ఇప్పుడు ఆ చట్టాన్ని మహిళలకూడా వర్తించ బోతున్నారు. దీని వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమైపోతాయి. తల్లికీ, పిల్లకూ ఎడబాటు సంభవిస్తుంది. పిల్లలను చూసే దిక్కులేకుండా పోతుంది. ప్రతి మహిళ అధికార పత్రం పొందాలంటే ఎన్నో అవస్థలకు లోనుకావలసి వస్తుంది. అందువల్ల ఈఅధికార పత్రాలచట్టాలు రద్దయి పోయేదాకా మేము విశ్రమించబోము."

డెయిలీ పత్రిక వ్యక్తం చేసింది

'టాకుంగ్ పావో' పత్రిక హర్షం

మాయిజ్ సమస్యపై ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనను సమగ్రంగా బలపర్చగలదని వ్యక్తం చేస్తూ టీక్స్‌టికి నుంచి వెలువడే 'టాకుంగ్ పావో' పత్రిక సోమవారం సంపాదకీయం ప్రకటించింది. ఆసియా ప్రజల అభిప్రాయాన్ని ప్రధాని నెహ్రూ వ్యక్తీకరించారని అందులో పేర్కొన్నదిట.

బ్రిటను, ఫ్రాన్సు, అమెరికా దేశాలు పన్నుతున్న పన్నాగం సమ్మతమైనదని ఉద్ఘాటించింది. ప్రధాని నెహ్రూ సూచించిన శాంతియుత పరిష్కార మార్గం మెక్కటే సరియైనదని 'టాకుంగ్ పావో' వ్రాసింది.

కొనుగోలు పన్ను బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 10

ఆంధ్ర కొనుగోలు పన్ను బిల్లుకు నేడు రాష్ట్రపతి ఆమోదముద్ర లభించింది. బియ్యం, వరి, కొబ్బరికాయలు, కర్రీలు, ముడిజనపనార, పసుపుల మొదటి కొనుగోలుపైన, పరిచారక మొదటి అమ్మకంపైన ఈ బిలు పన్ను విధిస్తుంది. ఈ సరకులలో వ్యవహరించే వారందరూ రిజిస్టర్ చేసుకోవాలని బిల్లు నిర్దేశిస్తుంది. మరీచిన్న కర్తలకు రిజిస్ట్రేషన్ అవసరంలేదు.

వరద ప్రాంతాలలో చౌక డిపోల స్థాపన

కర్నూలు, ఆగస్టు 10

వరద పీడిత ప్రాంతాలలో జిల్లా కలెక్టర్లను సంప్రతించి, అవసరమైనన్ని చౌక డిపోలు ఏర్పాటు చేయాలని ఆంధ్ర ప్రభుత్వం రెవెన్యూబోర్డును ఆదేశించింది.

ఈ చౌక డిపోలను నడిపేందుకు కేంద్ర ప్రభుత్వం తమ స్టాకులనుండి మరుగు 16 రూపాయల కంటే తక్కువ బియ్యం సరఫరా చేయడానికి అంగీకరించినట్లు ఒక ప్రకటనలో తెలియజేయబడింది. బియ్యం చిల్లర ధరకు మార్కెట్ ధరకు తేడా రూపాయికి మించరాదని, బియ్యం అమ్మకంవల్ల వచ్చిన లాభాన్ని తమకు పంపాలని కేంద్రం తెలియజేసిందట.

మహారాష్ట్రలో సానుభూతి ప్రదర్శనలు

సంయుక్త మహారాష్ట్ర సమితి పిలుపుపై కొల్హాపూర్‌లో హర్తాళ్

కొల్హాపూర్, ఆగస్టు 11

అహమ్మదాబాద్‌లో జరిగిన పోలీసు కాల్పులకు నిరసనగా మహారాష్ట్ర ప్రాంతంలో సానుభూతి ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి.

అహమ్మదాబాద్ కాల్పులకు, ద్విభాషారాష్ట్ర నిర్ణయానికి నిరసన తెలుపుతూ హర్తాళ్ జరపవలసిందిగా సంయుక్త మహారాష్ట్రసమితి యిచ్చిన పిలుపునందుకుని నేడు కొల్హాపూర్‌లో పూర్తిహర్తాళ్ జరిగింది. పట్టణంలో పాఠశాలలు, దుకాణాలు అన్ని విద్యాసంస్థలు మూసివేశారు. బడ్డాయి.

పోలీసులుపట్టణంధ్యంలో గస్తీతిరుగుతున్నారు. బహిరంగసభలు, ప్రదర్శనలు, ఊరేగింపులు నిషేధిస్తూ జిల్లా మేజిస్ట్రేట్ 144 సెక్షన్ జారీచేశారు. ఆగస్టు 13 వ తేదీవరకు ఈ నిషేధాజ్ఞలు అమలులో వుంటాయి.

సౌరాష్ట్రలో అనేకచోట్ల విద్యార్థుల సమ్మెలు

రాజకోట, ఆగస్టు 10

ద్విభాషారాష్ట్ర నిర్ణయాన్ని నిరసిస్తూ సౌరాష్ట్రలో అనేక చోట్ల విద్యార్థులు సమ్మెలు, ప్రదర్శనలు చేశారు. జునాగడ్, జామ్‌నగర్, అమరేలీ, బోటడ్, ధరంగధ్రా, సావర్‌కుండ్లలో సమ్మెలు, ప్రదర్శనలు జరిగాయి. ప్రోచ్ ఘటనలలో 13 మంది పోలీసులు గాయపడ్డారు.

కృష్ణానది వరదలు

ఆనకట్టపై 19.1 అడుగులనీరు

విజయవాడ, ఆగస్టు 11

నేటి మధ్యాహ్నం, 2 గంటలకు కృష్ణానది ఆనకట్టపై నీటి మట్టం 19.1 అడుగులున్నది. నీటి మట్టం మరింత పెరుగుదలలేదని, క్రమంగా తగ్గుతున్నదని తెలుస్తున్నది. వరద ప్రాంతాలలో పర్యటించిన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు, గత 50 సంవత్సరాల్లో ఇంతటి వరదను తాను చూడలేదని అన్నారు.

(విద్యార్థులు) మాట్లాడుతూ, కాలువ ద్వారా వినియోగంలో భూస్వాములకు కాలక్రమేణ ఇచ్చిన భూములకూ, మధ్యతరగతి వారు ఇచ్చిన భూములకూ భేదం చూపకుండా ప్లానింగ్ కమిషన్ సూచిస్తే దానిని ఈప్రభుత్వం అంగీకరించడం లేదన్నారు. ఇంకా ఇలా అన్నారట్లే.

బంజర్లు ఉచితంగా ఇవ్వడంలేదన్నారు. ఇంగా కోరుతూ - పెద్దకాలువలలో పదిహేలమంది రైతాయ జమీందార్లకు చేదఖల్ నోటీసులు ఇచ్చారు. పెన్నా డెల్టాలోని చెరువు పట్టు భూముల ఆయకట్టుదారులకు ఇబ్బందిలేదు. ఇప్పటికే రాజకీయ కారణాలతో పూర్తి పట్టాలు ఇచ్చారు. రైతాయి జమీందార్లకు శాశ్వతపట్టాలు ఇచ్చారు. ఈ రైతాయి జమీందార్లకే ఇప్పుడు తొలగింపు తప్పదు. న్యాయంకాదు.

పాటుపడ్డ గ్రామంలో పేదలకు భూములు రెండుకుండల యోగాలు పేలం లేకుండానే ట్రస్టీ ఒక భూస్వామికి కొలం కివ్వడానికి భూమి కేటగా ఇది చట్టవిరుద్ధమని కమిషనరు పేలం పెట్టమన్నారు. కాని ప్రభుత్వం భూస్వామికి మద్దతుగా పదరు భూములను భూస్వామికి కట్టబెట్టింది.

జాగార్లమీద సూపర్ ఒక పేదరికంలో పూర్తి చేయుటకు పూనుకోవాలి. నెల్లూరుజిల్లా కరువు ప్రాంతాలకు ఖోస్లా కమిటీ సూచనల మేరకు కాల్వకిందకు చేరాలి. కాలి, కృష్ణ పూడు కాల్వల త్రవ్వకానికి ఆంధ్ర ఇరిగేషన్ బోర్డు పిథాన్ చేసినందుకు నెల్లూరుజిల్లా ప్రజలు పొగిడ్తున్నారు. ప్రజా సంఘాలన్నీ ఏకాభిప్రాయంతో ఈ కాలువలను వెంటనే త్రవ్వాలంటున్నాయి. ప్రభుత్వం అందుకు తగు చర్యలు తీసుకోవాలి.

జాగార్లమీద సూపర్ ప్రాజెక్టులో భాగంగా వున్న పెన్నాబ్యారేజీని వెంటనే నిర్మించాలి. దక్షిణకాశీగా త్రవ్వి, అల్లూరు, రాపూరు, వెంకటగిరి తాలూకాలలోని కరువుప్రాంతాలకు పెన్న నదినీరును ఉపయోగించు

(మిగతా 8 వ పేజీలో)

భూస్వామ్య వ్యవస్థను చిరస్థాయి చేసే లక్కరాజు కమిటీ నివేదిక

ప్రభుత్వం తిరస్కరించాలని శాసనసభలో కాంగ్రెస్ సభ్యుల హెచ్చరిక

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 10

లక్కరాజు సుబ్బారావుకమిటీ నివేదిక కరుడు కట్టిన భూస్వామ్య వ్యవస్థను చిరస్థాయి చేసేందుకే ఉద్దేశించబడిందని, దాన్ని తిరస్కరించాలని నేడు శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై చర్చసందర్భంలో పలువురు కాంగ్రెస్ సభ్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ముందుగా శ్రీ ఆకులపు లక్ష్మణదాసు(కాం) శీతాకాలం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ త్వరలో ఏర్పడుతున్నందుకు హర్షం వెలిబుచ్చారు.

ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడటంతో పాటు ఒరిస్సా సరిహద్దులోని పల్లా కిమిడి, ఇతర ఆంధ్ర ప్రాంతాలను ఆంధ్రలో చేర్చడానికి పూనుకోవాలన్నారు.

సమాజ వికాస కేంద్రాలు, జాతీయ విస్తరణ కేంద్రాలు నడుపుతున్న ఉద్యోగులు కేవలం వ్యక్తితో మాత్రం కొన్నవారు కాకపోవడంకలవ ఎంతో దుబారా జరుగుతుందనీ, మంద కొడిగా పనులు జరుగుతున్నాయనీ శ్రీ లక్ష్మణదాసుగారు విమర్శించారు. కేవలధర్మకులకు ఈ బాధ్యత అప్పగించి వారిని ఆ పనులకు నియోగించాలన్నారు.

కంకణధార ప్రాజెక్టు సాధించినందుకు అభినందిస్తూ ప్రాజెక్టు నిర్మించే గొట్టబడ్డ 80 వేల ఎకరాలు మునిగిపోతాయనీ, ఈ రైతాంగానికి పరిహారం యిచ్చే ఏర్పాటు చేయాలని అన్నారు.

విద్యా కార్యక్రమాలు కొనసాగుతున్నప్పటికి సాధించవలసిన సంతగా సాధించ లేదన్నారు.

శ్రీ జాలిలాల్ గోపాలకృష్ణయ్యగారు బొంబాయిని ద్విభాషా రాష్ట్రంగా చేయాలన్న నిర్ణయం గురించి ప్రసావించి అటువంటి దురదృష్టం ఇక్కడ పట్టకుండా ఉండాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు.

ధరలు పెరిగిపోయి పేద ప్రజలు ఇప్పటి కష్టపడే చాలా అవస్థల పాలవుతున్నారనీ, నిరుద్యోగ సమస్యకూడా తీవ్రంగా ఉందనీ ఈ సమస్యను గమనించడం ప్రస్తావించకపోవడం శోచనీయమనీ అన్నారు.

జాగార్లమీద సూపర్ ప్రాజెక్టు నిర్మాణం గురించి మాట్లాడుతూ ప్రాజెక్టును కాంక్రీటు, మట్టం కట్టడి ఈ రెంటిలో దేనితో నిర్మించాలని నిర్ణయం చేశారు? అని శ్రీ జాలిలాల్ ప్రశ్నించారు. కాంక్రీటుతో నిర్మించ మానుకుంటే వేలాదికి పనులు దొరకకుండా పోతాయనీ, పైగా ఉత్తరభాగ ఇంజనీర్లను ఇక్కడకు తెచ్చే పక్షం కూడా ఇందులో అంతర్గతంగా ఉందని, దీనిని రాష్ట్రప్రభుత్వం గమనించాలనీ అన్నారు. ప్రాజెక్టు కంట్రాక్టర్లు, కూలీలకు రెండు మూడు నెలలవరకు కూలీ యివ్వకుండా మోసగిస్తున్నారని, యిటువంటి అక్రమాలు జరుగకుండా చూడాలని అన్నారు.

విద్యా ప్రమాణం తగ్గిన విషయం ముఖ్యమంత్రి స్వయంగా ఒప్పుకుంటున్నారనీ ఇందుకు ప్రధాన కారణం ఉపాధ్యాయుల తగినంత సంఖ్యలో లేకపోవడమేనని అన్నారు. ఒక ఉపాధ్యాయుడు అయిదారు రకాల పాఠాలు చెప్పడం జిల్లాబోర్డు స్కూళ్ళలో కాను చూశామన్నారు. కేంద్రఫైనాన్స్ కమిషన్ మరాష్ట్రంలో పాంతీయ విద్యకు ఎక్కువ గ్రాంటు యిచ్చేటట్లు చూడాలన్నారు. యింకా ఇలా అన్నారు.

ప్రస్తుతం ఆదాయపు పన్నులో యివ్వడం రాష్ట్రాలకు 55% యిస్తున్నారు. దీనిని 70%కు హెచ్చించాలి. జనాభా ప్రాతిపదికపైనే మొత్తం అంతా పంచాలి.

ఎక్సైజు సుంకంలో ఇప్పుడు రాష్ట్రాలకు 40% యిస్తున్నారు. దీనిని 80% పెంచాలి.

పొగాకుపై కస్టమ్సు చేస్తున్న సుంకాన్ని యితర రాష్ట్రాలకు పంచకుండా ఆంధ్రప్రాంతానికే యివ్వాలి. జనపనారపై విధించుతున్న సుంకాలను అటి తంజే బెంగాల్, బీహారు ప్రాంతాలకు పంచుతున్న విధంగానే పాగాకుకు ముఖ్యంగా పండించే ఆంధ్రకు దానిపై వసే సుంకాన్ని యిచ్చివేయాలి.

శ్రీ బస్వాలింగప్ప శంకరయ్యగారు

నేపాల్ ప్రధాని చైనా పర్యటన

కాఠ్మండు, ఆగస్టు 10

నేపాల్ ప్రధానమంత్రి త్రిభువన్ ప్రసాద్ ఆచార్య సెప్టెంబరు 26 వ తేదీన పెకింగ్ నగరం చేరుకొంటారని నేడిక్కడ ప్రకటించబడింది.

"శాంతికి దోహదకరం"

నెహ్రూ ప్రకటనపై చైనా పత్రికల ప్రశంస

లండన్, ఆగస్టు 10

సూయెజ్ సమస్యపై లోక్‌సభలో ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటన ప్రపంచ శాంతికి దోహదకరమైనదని పెకింగ్ "పీపుల్స్ డెయిలీ" పత్రిక సంపాదకీయం వ్యాసంలో పేర్కొన్నది.

ఈజిప్టు దేశంయొక్క సర్వం సమాధికారాన్ని, గౌరవాన్ని పూర్తిగా మన్నిస్తున్న ప్రధాని నెహ్రూ ప్రకటన పూర్తిగా సమర్థనీయమైనదని ఆ వ్యాసంలో ఉదాహరించారు.

"ఈజిప్టుయొక్క సర్వం సమాధికార హక్కులకు సంబంధించిన అంశాలను లండన్ సమావేశంలో చర్చకు చేశారని బ్రిటను, ఫ్రాన్సు, అమెరికాలు తలపెట్టాయి. ఆమూడు దేశాల ప్రకటన ఈజిప్టు జాతీయ గౌరవానికి భంగకరమైనది కనుక లండన్ సమావేశంలో పాల్గొనటానికి ఈ దేశపు నిరాకరించటం అన్నివిధాల సమంజసమైనదే కాగలదు" అని 'పీపుల్స్

(మిగతా 8 వ పేజీలో)

మన రాజకీయాలు

కుయుక్తులు తెచ్చే చెడు ఫలితాలు

పార్లమెంటులో ప్రధాని నెహ్రూ అనవసర ఆవేశం

"బహుభాషా రాష్ట్రాల కోసం కృత్రిమ ఎత్తుగడలను చేపట్టడం పని కాదు" అంటూ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ మద్రాసు పత్రికా విలేకరులతో ముచ్చటించుతూ అన్నారు నిజానికి అలాంటి కృత్రిమ ఎత్తుగడలతో, బొంబాయిని ద్విభాషా రాష్ట్రంగా చేయడంలో కేంద్ర ప్రభుత్వం - కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఆఖరి నిమిషంలో అనుసరించింది

ఉదాహరణకు గత అక్టోబరులోనే మహారాష్ట్ర కాంగ్రెసు కమిటీ బొంబాయిని అన్ని మరాఠీ - అన్ని గుజరాతీ ప్రాంతాలతో కూడిన ద్విభాషా రాష్ట్రంగా చేయమని తీర్మానించింది

విదర్భను వేరు రాష్ట్రంగా చేయాలనీ, తక్కిన మరాఠీ - గుజరాతీ ప్రాంతాలతో బొంబాయిని ద్విభాషా రాష్ట్రం చేయాలనీ ఫజలీ కమిషన్ సూచించింది మహారాష్ట్ర ప్రజలను చీల్చేందుకు చేసిన ఎత్తుగడకు ప్రతిగా మహారాష్ట్ర కాంగ్రెసు కమిటీ పైతీర్మానాన్ని చేసింది అలాంటి రాష్ట్రంలో శాంతిభద్రతలు గా ఉండగలవని మరాఠీ కాంగ్రెసువాదులు ధీమా! అందుకే వారా ప్రతి ఎత్తుగడ వేశారు

యుక్తి ప్రయుక్తులు

కాని గుజరాత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మెంటాకే త్రోసివేసింది బొంబాయి నగరాన్ని ప్రత్యేక రాష్ట్రంగా చేయాలని పట్టుబట్టారు కాంగ్రెసు అధిష్ఠానవర్గం, కేంద్రప్రభుత్వం అపుడు మహారాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఎత్తుగడను నిరాకరించింది తమ శాస్త్రీయ మరాఠీ వేళాయ్ మాటేమిటని, సంయుక్త మహారాష్ట్రనుండి బొంబాయి నగరాన్ని వేరు చేయడానికి అంగీకరించింది కొన్ని రోజులు బొంబాయినగరాన్ని ప్రత్యేకరాష్ట్రంగా చేస్తామంటి, కొంతకాలం కేంద్ర పాలితప్రాంతంగా వుంచుతామని చెబుతూ వచ్చింది ఈ యుక్తి ప్రయుక్తుల ద్వారా ఉభయ రాష్ట్ర కాంగ్రెసు కమిటీలను తమ అదుపులో వుంచుకోవాలనే దృష్టితోనే కేంద్ర ప్రభుత్వం ఇలా చేసింది

ఏడు సంవత్సరాలుగా స్వాతంత్ర్యోద్యమం వాగ్దానం చేస్తూవచ్చిన భాషారాష్ట్ర సూత్రానికి కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం పూర్తిగా విరుద్ధం అందుచే ప్రజలకు నచ్చలేదు చివరకు కాంగ్రెసువాదులకూడ ఆగీకరించ లేదు మరాఠీ ప్రజల అసమ్మతిగా ప్రబళ్ళండమైన ఉద్యమాన్ని నడిపారు మూగ్గీ పోలీసులను పురికొల్పింది, 80 మందు ప్రాణాలను బలిగొన్నా ఉద్యమం ఆగలేదు ఢిల్లీలోకూడ పదిహేనుగల మరాఠీ సత్యాగ్రహులు ఆరుసమ్యాగ్రహ మహారాష్ట్ర కాంగ్రెసు చీలిపోయింది రాబోయే ఎన్నికల్లో మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ పతనం తప్పదనే భయం అధిష్ఠాన వర్గానికి కలిగింది ఎత్తు మార్చారు అన్ని మరాఠీ, గుజరాతీ ప్రాంతాలతో బొంబాయిని ద్విభాషా రాష్ట్రంగా చేయాలని ఆఖరు నిమిషంలో నిర్ణయించారు

ఈ సూచన సరిగా తత్తరపాటుగా గత అక్టోబరులోనే మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సూచించింది అపుడు తృణీకరించిన కేంద్రప్రభుత్వం యుక్తి ప్రయుక్తుల సుడిగుండంలో ఒకటి బడకపోతే, చివరకిదేగతి అని అంగీకరించింది పార్లమెంటులోని గుజరాతీ సభ్యులు, ఢేబర్, మొరార్జీలుకూడ తమ తమ్ముడు ఆర్థికస్తోమతువల్ల పెత్తనం తమ చేతనా అని బుసిపోతూ అంగీకరించారు

గుజరాతీ ప్రజాందోళన

ఈ ఎత్తుపై యెత్తులు, యుక్తి ప్రయుక్తుల గొడవలో కాంగ్రెసు కార్యకర్తల్ముమ్మల్లు ప్రజల గోడును మరచిపోయినట్లుంది. గాంధీజీ, స్వాతంత్ర్యోద్యమం 50 యేళ్ళుగా శాస్త్రీయం చేసిన భాషారాష్ట్రాలకు తామ తక్షణం వదలిపి, ప్రజల మరవరానే ఇంగితం వీరికి తోచలేదు తమ చెప్పుచేతల్లో ఉంటారనుకున్న గుజరాత్ ప్రజలు ద్విభాషా రాష్ట్రానికి వ్యతిరేకంగా వ్యవస్థిత్తుగా లేచారంటేనూ, కాంగ్రెసు అధిష్ఠానవర్గం తెల్లమొహం వేస్తూంది

కాంగ్రెసు అధ్యక్షుడు "కృత్రిమ ఎత్తుగడల ద్వారా బహుభాషా రాష్ట్రాల నిర్మాణం" సాధ్యంకాదంటున్నారంటే, ఢేబర్ తన కాళ్లే క్రింద నేల జారిపోతుంటే పురవాలో చించకతప్పలేదన్నమాట కాని విచిత్రమేమంటే ప్రధాని నెహ్రూకు ఆ మాత్రం ఓర్పులేకుండా పోయింది రాష్ట్రాల బిల్లు మూడవ పఠనంలో పండితులు చిందులు వేశారు

ప్రధాని నెహ్రూ చిందులు

అహమ్మదాబాద్ వగైరా కోట్ల ద్విభాషా రాష్ట్రానికి వ్యతిరేకంగా గుజరాత్ ప్రజలు చేస్తున్న ఆందోళన "పార్లమెంటు అధికారానికి సవాలు" అనీ, ప్రతిపక్షసభ్యులే ప్రోత్సహించారనీ ప్రధాని ఆరోపించారు

"కల్లోలాలను రెచ్చగొట్టడమే వీరి పని వీరే ఈ అల్లరులను ప్రేరేపించి, ప్రోత్సహించారు"

అనికూడ నెహ్రూజీ ప్రతిపక్ష సభ్యులను నిందించారు తమ ఎత్తుగడలు పారనందున "శేషం కోపేన పూరయేత్" అన్నట్లుగా ప్రతిపక్ష సభ్యులకు తెలివిలేదని కూడ అన్నారు ఐతే శాస్త్రచల్లబడిన తర్వాత శాసన్న మాటలకు క్షమాపణ చెప్పుకున్నారు పండితులు

తొందరపడి మాటలన్నందుకు విచారం తెలిపినా, ప్రధాని నెహ్రూ తాము భాషారాష్ట్రాలవడుల అవలంబించిన వైఖరిలోనే తప్పుందని యిప్పటికీ గ్రహించలేదు భాషారాష్ట్రాల ప్రమాదకరమైనవనీ, చిన్న రాష్ట్రాలు పనికిరానీ, "హింసాపూరిత ఆందోళనను మానకొని, పార్లమెంటు నిర్ణయాలను శిరసావహించాలనీ" ఏమేమో హితోపదేశాలు చేశారు

న్యాయమైన కోర్కె

గాంధీజీ జాతీయత్వాన్ని గుజరాత్ ప్రజలు స్వాతంత్ర్యోద్యమానికి ఎంతో బలం చేకూర్చారు.

స్వతంత్ర భారతంలో గుజరాతీ భాషను, సంస్కృతిని పెంపొందించుకోవడానికి వీలుగా మహాగుజరాత్ రాష్ట్రం ఏర్పడుతుందని వారు ఆశించారు వారి ఆశయాలు నెరవేరుతాయనీ, కొలది నెలలో గుజరాత్ రాష్ట్రం ఏర్పడుతుందని ఎదురు చూస్తున్న సమయంలో ఆకస్మిక నిమిషాన, కేంద్రప్రభుత్వం చేసిన 'కృత్రిమ ఎత్తుగడల ఫలితంగా గుజరాత్ ప్రజల ఆశలు భగ్నమయాయి

అందుచేతనే గుజరాత్ ప్రజలు తమ తిరుగుబాటు చేశారు. అహమ్మదాబాద్‌లో సాయుధ పోలీసులు జరిపిన కాల్పుల తుపాకులు పేల్చినా, 15 మంది నిండు ప్రాణాలను బలిగొన్నా జంకకుండా ప్రజలు వీరోచితంగా పోరాడుతున్నారు ఉద్యమం బలోపేతమవుతున్నారు. సూరత్‌లు, తదితరం గుజరాత్ ప్రాంతాలన్నిటికీ వ్యాపించింది బొంబాయిలోని గుజరాత్ ప్రజలుకూడ పోలీసు కాల్పులకు అసమ్మతిగా హర్తాల్ జరిపారు

విద్యార్థులలో ప్రారంభమైనవుద్యమం, లాయర్లు వగైరా మధ్యతరగతుల శోడ్వాటును పొందింది వర్తక సంఘాలు, పారిశ్రామికులు బలపరుస్తున్నారు కార్మికవర్గం, దీనప్రజలు విశేషంగా పాల్గొంటున్నారు.

సయుక్త మహారాష్ట్ర పరిరక్షణ కూడ అహమ్మదాబాద్ కాల్పులను నిరసించుతూ, గుజరాత్ సోదరులకు సానుభూతి తెలుపుతూ ప్రకటన చేసింది ద్విభాషారాష్ట్రాన్ని వ్యతిరేకించుతూ సభలు జరుపమని పిలుపు నిచ్చింది అంటే నాయకమ్మన్యుల కుయుక్తులకు మరాఠీ ప్రజలుకూడ మోసపోరనీ, గుజరాతీ సోదరులతో కలసి భాషారాష్ట్ర నిర్మాణానికి ఆందోళన చేస్తారనీ దోకతవుతుంది

కాస్తకమిలావుండగా నెహ్రూలా పండితులు, తమతోపాటే పార్లమెంటులో కూర్చున్న ప్రతిపక్ష సభ్యులను నిందించడం సబబుకాదు భాషారాష్ట్ర సూత్రాన్ని తామ వ్యతిరేకించడం వల్లనూ, కృత్రిమ యెత్తుగడలను అవలంబించడం వల్లనే గుజరాత్‌లో ప్రజాందోళనవ్యాప్తుగా లేచింది

గుజరాత్ ప్రజలు ఇదివరకు కాంగ్రెసుపార్టీకి అండదండలుగా వున్నమాట నిజమే అయినా, తమకు ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆందోళన చేసేందుకు వారికి హక్కుంది గాంధీజీ జాతీయత్వాన్ని గుజరాత్ ప్రజలు నేర్చుకున్న పాఠమిది! కాంగ్రెసు జాతీయత్వం తప్పు చేసినా, తమ కర్తవ్యాన్ని చేసుకోవడమూ నుకొని పడివుండటానికి గుజరాత్ ప్రజలు కాని పనులు కారు తప్పుడు నిర్ణయాన్ని మార్చించడానికి పోరాడుతారు గుజరాత్ రాష్ట్రాన్ని సంపాదించుకొని, గాంధీజీ గౌరవాన్ని, తమ జాతిగౌరవాన్ని కాపాడుకోగలరు

కాంగ్రెసు అధిష్ఠానవర్గం కేంద్ర ప్రభుత్వం తాము చేసిన 'చరిత్రాత్మక' పొరపాటును ఎంత త్వరగా సరిదిద్దితే అంతమంచిది ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లినపుడైనా గుజరాత్ రాష్ట్రాన్ని వాగ్దానం చేయకతప్పదు గుజరాత్ ప్రజాభీష్టాన్ని మన్నించడం గౌరవించడం తప్ప ప్రజాస్వామ్యవాదులకు మరోగత్యంతరం వుండబాటు లేనిదో అనుభవించిన తర్వాత నైనా గుణపాఠం నేర్చుకోగలరని ఆశ చేయడమే

గాంధీజీ జాతీయత్వాన్ని గుజరాత్ ప్రజలు నేర్చుకున్న పాఠమిది! కాంగ్రెసు జాతీయత్వం తప్పు చేసినా, తమ కర్తవ్యాన్ని చేసుకోవడమూ నుకొని పడివుండటానికి గుజరాత్ ప్రజలు కాని పనులు కారు తప్పుడు నిర్ణయాన్ని మార్చించడానికి పోరాడుతారు గుజరాత్ రాష్ట్రాన్ని సంపాదించుకొని, గాంధీజీ గౌరవాన్ని, తమ జాతిగౌరవాన్ని కాపాడుకోగలరు

కాంగ్రెసు అధిష్ఠానవర్గం కేంద్ర ప్రభుత్వం తాము చేసిన 'చరిత్రాత్మక' పొరపాటును ఎంత త్వరగా సరిదిద్దితే అంతమంచిది ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లినపుడైనా గుజరాత్ రాష్ట్రాన్ని వాగ్దానం చేయకతప్పదు గుజరాత్ ప్రజాభీష్టాన్ని మన్నించడం గౌరవించడం తప్ప ప్రజాస్వామ్యవాదులకు మరోగత్యంతరం వుండబాటు లేనిదో అనుభవించిన తర్వాతనైనా గుణపాఠం నేర్చుకోగలరని

రాజమండ్రిలో గోదావరి గట్టునవున్న పూరిగుడిసెలు నీటిలో మునిగిపోయిన దృశ్యం

ఆంధ్ర - తెలంగాణా ఒప్పందం వివరాలు

అధికార పూర్వకంగా ఆంధ్ర శాసనసభకు సమర్పణ

కర్నూలు, ఆగస్టు 10

కొత్తగా ఏర్పడుతున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణా ప్రాంతానికి కల్పించదగు రక్షణలపై ఇండియా ప్రభుత్వం పంపిన నోటు నేడు ఆంధ్ర అసెంబ్లీ సభ్యులకు అందజేయబడింది. దాని పాఠం ఈ క్రింద పొందుపరచబడుతున్నది

(ఎ) ప్రాంతీయ సంఘం

1 మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికంతటికీ కలిపి ఒక్క శాసనసభ మాత్రమేవుంటుంది ఈరాష్ట్రానికి ఒక గవర్నరు వుంటాడు రాష్ట్ర పరిపాలనలో ఆయనకు తోడ్పడుతూ తగు సలహాలు నివ్వడానికి, రాష్ట్ర అసెంబ్లీకి బాధ్యతవహించి పనిచేసే మంత్రివర్గం ఒకటి వుంటుంది

2 కొన్ని నిర్దిష్టమైన విషయాలకు సంబంధించి ప్రభుత్వపరిపాలనా వ్యవహారాలు సుగమం కావడానికి తెలంగాణా ఒక ప్రత్యేక ప్రాంతంగా పరిగణించబడుతుంది

3 ముఖ్యమంత్రి మినహా తెలంగాణా శాసనసభ్యులతో, ఆ ప్రాంతానికి చెందిన మంత్రులతో తెలంగాణా ప్రాంత రక్షణకై ఒక ప్రాంతీయ సంఘం పుట్టుకొస్తుంది -

4 నిర్దిష్ట విషయాలకు సంబంధించిన శాసనాలనిర్మాణంపైముందుగా ఈ సంఘంతో సంప్రతింపులు జరుగుతాయి ఈ నిర్దిష్ట విషయాలకు సంబంధించి ప్రాంతీయసంఘం శాసన నిర్మాణానికై రాష్ట్ర ప్రభుత్వానికి తగు సూచనలు చేయవచ్చు సూచనలు గా జరిగే వ్యయానికి కాకపోతనంగా డబ్బు ఖర్చుకు సంబంధించిన విషయాలలో, రాష్ట్ర ప్రభుత్వ విభాగానికి సంబంధించిన సమస్యలపైకూడా ఈ సంఘం ప్రభుత్వానికి తగు సూచనలు చేయవచ్చు

5. ప్రాంతీయ సంఘం ఇచ్చే సలహాలను ప్రభుత్వం, రాష్ట్ర అసెంబ్లీ కూడా సర్వ సాధారణంగా ఆమోదిస్తాయి ఒకవేళ ఏ విషయంలోనైనా అభిప్రాయభేదం ఏర్పడితే అది గవర్నరు ముందు వుంచబడుతుంది దానిపై గవర్నరుచేసే తుది నిర్ణయానికి తన చేసేందుకు వారికి హక్కుంది

గాంధీజీ జాతీయత్వాన్ని గుజరాత్ ప్రజలు నేర్చుకున్న పాఠమిది! కాంగ్రెసు జాతీయత్వం తప్పు చేసినా, తమ కర్తవ్యాన్ని చేసుకోవడమూ నుకొని పడివుండటానికి గుజరాత్ ప్రజలు కాని పనులు కారు తప్పుడు నిర్ణయాన్ని మార్చించడానికి పోరాడుతారు గుజరాత్ రాష్ట్రాన్ని సంపాదించుకొని, గాంధీజీ గౌరవాన్ని, తమ జాతిగౌరవాన్ని కాపాడుకోగలరు

కాంగ్రెసు అధిష్ఠానవర్గం కేంద్ర ప్రభుత్వం తాము చేసిన 'చరిత్రాత్మక' పొరపాటును ఎంత త్వరగా సరిదిద్దితే అంతమంచిది ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లినపుడైనా గుజరాత్ రాష్ట్రాన్ని వాగ్దానం చేయకతప్పదు గుజరాత్ ప్రజాభీష్టాన్ని మన్నించడం గౌరవించడం తప్ప ప్రజాస్వామ్యవాదులకు మరోగత్యంతరం వుండబాటు లేనిదో అనుభవించిన తర్వాతనైనా గుణపాఠం నేర్చుకోగలరని

(బి) ఉర్దూ ప్రతిపత్తి

పరిపాలనకు, న్యాయనిర్వహణకు సంబంధించి ఉర్దూకు ప్రస్తుతం తెలంగాణాలోగల ప్రతిపత్తి మరి అయిదేళ్లవరకు యథాతథంగా వుండడానికి అనువుగా తగు చర్యలను తీసుకోవలసిందిగా ఇండియా ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి సలహా నిస్తుంది.

ఉద్యోగుల తగ్గింపు జరగకూడదని ఇండియా ప్రభుత్వం భావించడంలేదు సాధ్యమైనంతవరకు హైద్రాబాద్ రాష్ట్రంలోని ప్రభుత్వోద్యోగులందరునుకూడా ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడడంతోనే ప్రత్యేకమైన పరీక్షలు గాని, విధి నిషేధాలుగాని లేకుండా రాష్ట్రప్రభుత్వపు ఉద్యోగులుగా పరిగణించబడతారు

ఒకవేళ ఉద్యోగుల తగ్గింపు అవసరం కాగలపక్షంలో విస్తృతం చేయబడిన మొత్తం రాష్ట్రంలోని ఉద్యోగులందరు కూడా ఎట్టి విచక్షణలేకుండా సమానంగా పరిగణించబడతారు

సూయజ్ సమస్యను చర్చించే నిమిత్తం లండన్‌లో జరుగుతున్న సభలో పాల్గొనేనిమిత్తం ఆస్ట్రేలియా ప్రధాని మెంజీస్ న్యూయార్క్ నుంచి బయలుదేరి లండన్ వెళ్ళారు

ఈజిప్టుకు అన్యాయం చేసే అమెరికా ఎధికం

లండన్ సభలో చర్చకై ప్రతిపాదన

వాషింగ్టన్, ఆగస్టు 10

సూయజ్ కాలువ నిర్వహణపైన, ఆర్థికవిషయాలపైన అంతర్జాతీయ అధిపత్యం నెలకొల్పేందుకు అమెరికా ప్రభుత్వం ఒక పథకం తయారుచేసింది ఆ పథకం ప్రతులను లండన్ సమావేశానికి ఆహ్వానించబడిన దేశాలన్నింటికీ అమెరికా ప్రభుత్వం అందజేసింది

మెమొరాండం రూపంలో పంపబడిన ఆ పత్రంలో ఈ క్రింది అంశాలున్నాయి.

1. 1888 సూయజ్ ఒప్పందం ప్రకారమే సూయజ్ కాలువ ఇక ముందుకూడా నిర్వహించబడుతుంది కాబట్టి స్వేచ్ఛకు హామీకల్పించబడతాయి

2 అంతర్జాతీయ ఆధిపత్యంలో ఆ కాలువ నిర్వహించబడుతుంది కాలువకు సంబంధించిన పనులు విషయాలపైన ఆ అంతర్జాతీయ ఆధిపత్యానికి సంపూర్ణాధికారాలు వుంటాయి

సూయజ్ కాలువ రాబడినుంచి న్యాయమైన వాటా ఈజిప్టుకు యివ్వబడుతుంది దానివల్ల ఈజిప్టుకు యించుమించు పాలీసా కోటిడాలర్లు మిగులవు

4 సూయజ్ కాలువ పాలకమండలికి న్యాయమైన నష్టపరిహారం యివ్వబడుతుంది అంటే సూయజ్ కాలువ కంపెనీ ఆస్తిపాస్తులను జాతీయం చేసే హక్కు ఈజిప్టుకు కలదన్న సుస్థిరపు యింపులో వుంది

5 నష్టపరిహారం విషయంలో ఏమైనా తేడాలు వస్తే, అంతర్జాతీయ న్యాయస్థానంలో వాటిని పరిష్కరించుకోవాలి

ఇలాంటి పథకాన్నే బ్రిటను, ఫ్రాన్సులుకూడా లండన్ మహాసభకు ఆహ్వానించబడిన దేశాలకు అందజేశాయని ఇక్కడ అధికార వర్గాలవారు చెప్పుకున్నారు

అమెరికా తరపున లండను సమావేశంలో విదేశాంగమంత్రి డల్లెస్ పాల్గొంటారు ఆయన మంగళవారం నాడు ఇక్కడనుంచి లండన్‌కు బయలుదేరి వెళ్ళారు

సమావేశంలో పాల్గొనటానికి ఇండోనేషియా నిర్ణయం

జకార్తా, ఆగస్టు 9

ఇండోనేషియా ప్రతినిధులను లండన్ సమావేశానికి పంపాలని ఇండోనేషియా మంత్రివర్గం నేడు నిర్ణయించింది

సమావేశ కర్తలు ప్రతిపాదించే చర్చనీయాంశాన్ని మాత్రమేకాక, ఇతర చర్చనీయాంశాలనుకూడా ప్రతిపాదించే అవకాశం సమావేశంలో పాల్గొనే వారందరికీ కలదంటూ బ్రిటను హామీ యిచ్చినందుటనే తాము ఈ నిర్ణయం చేశామని సమాచార శాఖా మంత్రి సుదీజోతో పత్రికా విలేకరులకు వివరించారు.

ఇండోనేషియా తరపున విదేశాంగ మంత్రి రుస్లాన్ అబ్దుల్‌గనీ లండన్ సమావేశంలో పాల్గొంటారు.

ఈజిప్టులో జాతీయ విమోచన సైన్య నిర్మాణం

కైరో, ఆగస్టు 9

జాతీయ విమోచనసైన్యం చేయలో "ప్రాంతీయ సైన్యాన్ని" నిర్మించాలని ఆశిస్తూ ఈజిప్ట్ అధ్యక్షుడు కర్నల్ నాజర్ నేడో ఉత్తరువును జారీచేశారు

ఈ సైన్యంలో యువజనపటాలాలు, 18-50 సంవత్సరాల వయస్సు మధ్యగల పౌరులంటీర్లు, జాతీయ రక్షణ దళాలు మున్నగువారంతా వుంటారు

ఈ సైన్యంలో చేరటానికి తమ సంసిద్ధతను తెలుపుతూ యింతవరకు పది లక్షలమంది తమ పేరు నమోదు చేయించుకున్నారు

"ఈజిప్టుచర్య సక్రమమైనదే"

ఇరాన్ విదేశాంగమంత్రి స్పష్టీకరణ

టెహరాన్, ఆగస్టు 9

సూయజ్ కాలువను జాతీయంచేసి హక్కు సర్వంగదాధికారంగల ఈజిప్టు కలదని ఇరాన్ విదేశాంగ మంత్రి డాక్టర్ అలీఖాలీఅద్దాక్ నేడిక్కడ ప్రకటించారు

ఆయన జారీచేసిన పత్రికా ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు "మాకు కాలవలనిండల్లా సూయజ్ కాలువలో నౌకాయాన స్వేచ్ఛకు హామీలు మాత్రమే దానికి హామీయిస్తే ఈజిప్ట్ చర్యకు మేము గౌరవిస్తాం"

బాగ్దాద్ కూటమిలో ఇరాక్ చేరానికి సభ్యత్వం కలదన్న విషయం పాఠకులకు విదితమే బాగ్దాద్ కూటమిలో సభ్యత్వంగల ఇరాక్ కూడా ఈజిప్ట్ చర్యను సమర్థించిన సంగతి పాఠకులకు తెలిసింది

సూయజ్ సమావేశానికి భారత ప్రతినిధులు

శ్రీ కృష్ణమీనన్ ప్రభృతులు

న్యూఢిల్లీ, ఆగస్టు 10

లండన్‌లో జరిగే సూయజ్ కాలువ సమావేశానికి వెళ్ళే భారత ప్రతినిధి వర్గంలో ఈ దిగువ సభ్యులుంటారు

పోస్టు హోల్డరుగాలేని కేంద్రమంత్రి శ్రీ వి కృష్ణ మీనన్ (కాయకుడు) విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ ఆర్ పళ్ళే, విదేశాంగ శాఖ పశ్చిమఆసియా డివిజన్ బాధ్యత చూస్తున్న శ్రీ కె ఎస్. రూపా, రాష్ట్రపతి భారత ప్రతినిధి శ్రీ ఆర్థర్‌లాల్, విదేశాంగశాఖ డిప్యూటీ కార్యదర్శి వీరంతా ఉన్నారు ఈ ప్రతినిధివర్గం ఆగస్టు 11 న నేడిక్కడ లండన్ బయలుదేరి వెడతారు

నెహ్రూ వివరణ

భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించిన తర్వాత ఎదుర్కొన్న అతి క్లిష్టమైన సమస్యల్లో సూయజ్ సమస్య అతి క్లిష్టమైన సమస్య అని నేడు ప్రధాని నెహ్రూ పార్లమెంటు సభ్యుల విదేశాంగ వ్యవహారాల సంప్రతింపుల కమిటీ సమావేశంలో చెప్పారు

"అంతర్జాతీయ రాజకీయాలను సంపదలను జాతీయం చేసుకోవాలని సర్వంగదాధికారం హక్కు కలిగియుందని" అని ఆయన పత్రికా విలేకరులకు చెప్పారు

అమెరికా తరపున లండను సమావేశంలో విదేశాంగమంత్రి డల్లెస్ పాల్గొంటారు ఆయన మంగళవారం నాడు ఇక్కడనుంచి లండన్‌కు బయలుదేరి వెళ్ళారు

సమావేశంలో పాల్గొనటానికి ఇండోనేషియా నిర్ణయం

జకార్తా, ఆగస్టు 9

ఇండోనేషియా ప్రతినిధులను లండన్ సమావేశానికి పంపాలని ఇండోనేషియా మంత్రివర్గం నేడు నిర్ణయించింది

సమావేశ కర్తలు ప్రతిపాదించే చర్చనీయాంశాన్ని మాత్రమేకాక, ఇతర చర్చనీయాంశాలనుకూడా ప్రతిపాదించే అవకాశం సమావేశంలో పాల్గొనే వారందరికీ కలదంటూ బ్రిటను హామీ యిచ్చినందుటనే తాము ఈ నిర్ణయం చేశామని సమాచార శాఖా మంత్రి సుదీజోతో పత్రికా విలేకరులకు వివరించారు.

ఇండోనేషియా తరపున విదేశాంగ మంత్రి రుస్లాన్ అబ్దుల్‌గనీ లండన్ సమావేశంలో పాల్గొంటారు.

ఈజిప్టులో జాతీయ విమోచన సైన్య నిర్మాణం

కైరో, ఆగస్టు 9

జాతీయ విమోచనసైన్యం చేయలో "ప్రాంతీయ సైన్యాన్ని" నిర్మించాలని ఆశిస్తూ ఈజిప్ట్ అధ్యక్షుడు కర్నల్ నాజర్ నేడో ఉత్తరువును జారీచేశారు

ఈ సైన్యంలో యువజనపటాలాలు, 18-50 సంవత్సరాల వయస్సు మధ్యగల పౌరులంటీర్లు, జాతీయ రక్షణ దళాలు మున్నగువారంతా వుంటారు

ఈ సైన్యంలో చేరటానికి తమ సంసిద్ధతను తెలుపుతూ యింతవరకు పది లక్షలమంది తమ పేరు నమోదు చేయించుకున్నారు

"ఈజిప్టుచర్య సక్రమమైనదే"

ఇరాన్ విదేశాంగమంత్రి స్పష్టీకరణ

టెహరాన్, ఆగస్టు 9

సూయజ్ కాలువను జాతీయంచేసి హక్కు సర్వంగదాధికారంగల ఈజిప్టు కలదని ఇరాన్ విదేశాంగ మంత్రి డాక్టర్ అలీఖాలీఅద్దాక్ నేడిక్కడ ప్రకటించారు

ఆయన జారీచేసిన పత్రికా ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు "మాకు కాలవలనిండల్లా సూయజ్ కాలువలో నౌకాయాన స్వేచ్ఛకు హామీలిస్తే మాత్రమే దానికి హామీయిస్తే ఈజిప్ట్ చర్యకు మేము గౌరవిస్తాం"

బాగ్దాద్ కూటమిలో ఇరాక్ చేరానికి సభ్యత్వం కలదన్న విషయం పాఠకులకు విదితమే బాగ్దాద్ కూటమిలో సభ్యత్వంగల ఇరాక్ కూడా ఈజిప్ట్ చర్యను సమర్థించిన సంగతి పాఠకులకు తెలిసింది

ఈజిప్టుపై చేయి చేసుకొంటే

పశ్చిమ రాజ్యాలకు బ్రహ్మన్ కార్మికసంఘం హెచ్చరిక

కైరో, ఆగస్టు 10

ఈజిప్టుపై పశ్చిమ రాజ్యాలు సైనిక దురాక్రమణకు పూనుకొంటే సూయజ్ కుద్ధికర్మాగారాలను, సూయజ్ గొట్టాలను పూర్తిగా ధ్వంసం చేయటానికి బ్రహ్మన్ కార్మికసంఘం నిర్ణయించినట్లు డమాస్కస్ నుంచి వస్తున్న వార్తలు తెలుపుతున్నాయి

బ్రహ్మన్ బ్రిటిషు రక్షిత ప్రాంతాలు పుట్టున్నదన్న విషయం పాఠకులకు విదితమే.

బ్రహ్మన్ పెట్రోలియం కంపెనీ కెనడాలో రిజిస్టరు చేయబడింది కాలిఫోర్నియాకు చెందిన స్టాండర్డ్ ఆయిల్ కంపెనీ, టాక్సాస్ కంపెనీల రెండింటి యాజమాన్యాన బ్రహ్మన్ పెట్రోలియం కంపెనీ నిర్వహించబడుతోంది.

'వివేకంతో మెలగండి'

పశ్చిమ రాజ్యాలకు మాంచెస్టర్ గార్డియన్ హితవు

మాంచెస్టర్, ఆగస్టు 10

ఇవాళ్టికాపోతే రేపైనా అరబ్ దేశాలన్నీకూడా తమ తమ సూయిజ్ గనులను, సూయిజ్ గొట్టాలను జాతీయం చేయటం యెటు తిరిగి భాయమేనని 'మాంచెస్టర్ గార్డియన్' పత్రిక నేడు హెచ్చరించింది

అలాంటి పరిస్థితికి బాధ్యత పరివర్తన చెందేందుకు వీలైన పథకాన్ని పశ్చిమరాజ్యాల విదేశంలో దూరదృష్టితో రూపొందించుకోవటం మంచిదని ఆ పత్రిక సలహాయిచ్చింది

"ప్రతిదేశం కూడా తన భూభాగాలోపలగల పాత్ర కామిక సంపదలను, సహజ సంపదలను జాతీయం చేసుకొనే సర్వంగదాధికారం హక్కు కలిగియుందని" అని ఆ పత్రిక పేర్కొనింది

ఈజిప్టు చర్యకు ఐయిర్లాండ్ ప్రధాని సమర్థన

కొలంబో, ఆగస్టు 10

సూయజ్ కాలువను తన ఈజిప్టు ప్రభుత్వం జాతీయం చేయటం న్యాయ విరుద్ధమైన విషయమేమీకాదని ఐయిర్లాండ్ ప్రధాని డిలాన్ సంగ్రామ్ నేడిక్కడ జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు

సూయజ్ కాలువను జాతీయం చేసే సర్వం సర్వాధికారం ఈజిప్టుకు గలదన్న విషయం తన ప్రభుత్వం గుర్తిస్తున్నదని ఆయన ప్రకటించారు

అయితే సూయజ్ కాలువ మీద దాన్లపై ఈజిప్ట్ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించవలసి వుంటుందనీ, న్యాయాన స్వేచ్ఛకు హామీకల్పించవలసి వుంటుందనీ ఆయన అన్నారు

ఆగ్నేయాసియా రక్షణ కూటమిలో భాగంగా ఐర్లాండ్‌కు సభ్యత్వం కలదన్న సంగతి పాఠకులకు తెలిసిందే

హిట్లర్ ధోరణి

ఈడెన్ ప్రసంగంపై ఈజిప్టు పత్రికల విమర్శ

కైరో, ఆగస్టు 10

ఇటీవల టెలివిజన్ కార్యక్రమంలో బ్రిటిష్ ప్రధాని ఈడెన్ చేసిన ప్రసంగం హిట్లర్ ధోరణిలో నడిచిందని ఈజిప్టు పత్రిక 'అల్ అఖ్బార్' నేడు నిశితంగా విమర్శించింది

"జర్మనీకి జీవన్మరణ సమస్య ఏర్పడిపోయినట్లే హిట్లర్ పెడబొబ్బలు పెడుతూవుండేవాడు అలాగే సూయజ్ సమస్యపై ఈడెన్ గోలు ప్రారంభించారు

'ముఖ్యమైన ప్రాంతం' పైకబళం చేసుకోటానికి బలప్రయోగం చేస్తానని హిట్లర్ ప్రకటించినట్లే సర్ ఆంథోనీ ఈడెన్ ప్రేలుతున్నారు

"జాన్లోను పూర్తిగతం చేసుకోవాలని హిట్లర్ ఎలా ఆరాటపడ్డాడో, సరిగా అలాగే సూయజ్‌ను ఆక్రమించుకోవాలని ఈడెన్ వాంఛిస్తున్నారు మానవతాభిమానులు మహోన్నతమైన ప్రపంచ యుద్ధాన్ని ఈడెన్ తెచ్చిపెట్టేటట్లున్నారు" అని ఆ పత్రిక బ్రిటిషు ప్రధానిని తీవ్రంగా దుయ్యబట్టింది

కర్నల్ నాజర్ రష్యా పర్యటన వాయిదా

కైరోలో అధికార ప్రకటన

కైరో, ఆగస్టు 10

ఈజిప్టు అధ్యక్షుడు కర్నల్ నాజర్ సోవియట్ పర్యటన వాయిదా పడినట్లు నేడిక్కడ అధికార రీత్యా ప్రకటించారు.

సూయజ్ సమస్యను గురించి చర్చించేందుకు లండన్‌లో ఏర్పాటు చేసిన సమావేశం జరగటానికి రెండు రోజులముందు - అంటే ఆగస్టు 14వ తేదీన అనగా కర్నల్ నాజర్ మాస్కోకు చేరుకోవలసివుంది

ఈజిప్టుకు చెందిన "ఇజ్రాయిస్" అనే డిస్ట్రిబ్యూటర్ వారకు మాట్లాడుతూ తక్షణం అలెగ్జాండ్రియాకు తరలించుకు రమ్మనా ఈజిప్ట్ ప్రభుత్వం ఆదేశించింది

'జపాన్ వాదనలను అంగీకరించబోము'

బుల్గానిన్, కృశ్చేవ్‌ల స్పష్టీకరణ

మాస్కో, ఆగస్టు 10

సోవియట్ యూన

సీరియల్

సుంచోంగ్ డైరీ

రచన: రోమన్ కిమ్

అనువాదం: శ్రీ కొడవటిగంటి

7

ద్విరంగతులైన చక్రవర్తుల ఆత్మల సంప్రీతికోసం 1949 మార్చి 21 న పూజ జరిగింది. ఆరోజే ఇయి నన్ను యోకహామాలో సుబరు థియేటర్ పక్క ఉండే సుబరు హోటల్‌లో జరిగిన ఒక సమావేశానికి వెంటబెట్టుకు పోయాడు

సమావేశం జరిగే గదిలోకి అడుగు పెట్టిన క్షణంలో నాకు, ఒక దీర్ఘమైన భయంకరమైన పీడకలనుంచి మేలుకున్నట్టు భావన కలిగింది. మంచూరియాలో ఓటమీ, లాంగుబాటూ, అమెరికనుల దిగటం, మా సేనల ఉపసంహరణా- ఇవన్నీ పీడకలతప్ప మరేం కాదు నేను మళ్ళీ మేలుకున్నాను, ఇచిగయిదైలో ఎప్పుడూ జరిగే సమావేశాలలాటి సమావేశంలో నా పూర్వ మిత్రులమధ్య ఉన్నాను. వారంతా ఒక పొడుగుపాటి బల్లముందు కూచుని ఉన్నారు ఎదురుగా గోడ మీద మెయిజీ చక్రవర్తి బొమ్మ, ఫ్రేమ్ కట్టిన దుస్తులలో ప్రస్తుత చక్రవర్తి బొమ్మ వేళ్ళాడుతున్నాయి ఈ బొమ్మకింద పెద్దపటం ఉన్నది అందులో మేము యుద్ధానంతరం ఏర్పరచ దలచిన ప్రాచ్య సామ్రాజ్యం ఉన్నది.

బొమ్మల కింద వరుసగా మా జనరల్స్ అందరూ కూచుని కూచుని ఉన్నారు లావాటి పెదవులూ, బుగ్గలూ వేసుకుని కనబడే ఉన్నాడు లావుగా, కళ్ళజోడు పెట్టుకుని, పొట్టిగా కత్తరించిన మీసాలతో నెపోలియన్ లాగా ఉన్నాడు బట్టతలా, మిట్ట గుడ్లూ వేసుకుని కిసహరా ఉన్నాడు ఆయన పక్కనే పెద్ద చెవులతో సుమిదా ఉన్నాడు. తోయినచాంగ్ కైషేక్ ఉత్తరువుపై అప్పుడే వైశాలినుంచి విమానంమీద వచ్చాడు. బల్ల అతలికి చివర గుండ్రని ముఖంవేసుకుని, కొమ్ము చట్రంకళ్ళజోడు పెట్టుకున్న యమటో నన్నుచూసి నవ్వాడు ఆయన వెయిటరా "మలేరియా" కర్నల్ కన్పుడి ఉన్నాడు. అందరూ ఎప్పటి లాగేఉన్నారు. ఏమీ జరిగినట్టేలేదు

అంతే మటుకు జరిగినదంతా కల ఎందుకవుతుందీ? ఇది ఇచిగయిదై ఎన్నటికీ కాదు వీళ్ళలో ఒక్కరికీ అధికార లాంఛనాలు లేవు అందరూ పాదాదుస్తులు ధరించి వున్నారు అదీగాక ఈ సమావేశంలో ఇతరులుకూడా వున్నారు నల్ల అద్దాలు పెట్టుకుని, అచ్చు ఉరాంగుటాంగ్ లాగా వున్న మనిషి ను ప్రసిద్ధుడైన కహారా, జపానులోని పెద్ద బాంకులలో ఒకదానికి అధిపతి ఇది ఇచిగయిదై ఎంతమాత్రం కాదు ఈ సమావేశం నగరం నట్టనడుమ, అమెరికన్ సర్వీసేజాని ఇంటిపక్కనే జరుగుతున్నప్పటికీ, "జడ్ ఎఫ్" అనుచెందిన ఒక మేజర్ ఈసమావేశంలో పాల్గొంటున్నప్పటికీ, ఇది రహస్య సమావేశం.

కొందరు వైశాలి నుంచి తోయినాన్‌కు వెంటనే బయలు దేరటానికి సిద్ధంగా ఉన్నట్టు లెఫ్టినెంట్ జనరల్ సెమోతో తెలియజేశారు వారందరూ బి-26, ఎఫ్ 82, ఎఫ్ 86 అమెరికన్ విమానాలలో వైమానిక శిక్షణపొందిన వారే ఎక్కువ మంది విద్యార్థులు మరొకదళం- టాంకులు నడిపేవారిది- పెష్కింగ్ పాటన్ టాంకులలో పూర్వ శిక్షణ పొందుతోంది.

వాలంటీరు దళాలను సమీకరించే పని నిర్వహించటానికిగానుఅవసరమైన కార్యాలయాధికారుల జాబితా ఒకటి తయారు చేయబడింది వారిలో జనరల్ కీకమురా (వైశాలోని మా బలాలకు సర్వసేనానిగా పనిచేసినవాడు), లెఫ్టినెంట్ జనరల్ డోయ్ (హార్బిన్‌లో స్పెషల్ సర్వీసు నిర్వహించినవాడు), సుమిదా (వైశాలో మొదటి సేనకు నాయకుడు), లెఫ్టినెంట్ జనరల్ కెమోతో (ఉత్తర వైశాలో పనిచేసిన సేనలకు నాయకుడు), మేజర్ జనరల్ యమషీతా (మాన్చీలోని సైనికకార్యాలయ ప్రధానాధికారి), కర్నల్ తుసుజీ (సులయాలోని మా సైనిక కార్యాలయంలో ఉన్నతాధికారిగా పనిచేసినవాడు) ఉన్నారు.

ఈ జాబితా అమెరికావాళ్ళ ప్రతినిధికి అందజేయబడింది. 17 జపాని నగరాలలో వాలంటీర్లను చేర్చుకునే ఆఫీసులు తెరవబడినట్లు లెఫ్టినెంట్ జనరల్ సకురై సుమావేశంలో తెలిపాడు తోక్యోలోని ప్రధాన కార్యాలయానికి తూర్పు ఆసియా ఉత్పత్తి కంపెనీ అని పేరుండబోతుంది

చివరకు లెఫ్టినెంట్ కర్నల్ యమటకి ఒక విషయం తెలిపాడు వైశాలో పనిచెయ్యటానికిగాను తన ఆఫీసు అనేకభుంది ఆఫీసర్లకు అవసరమైన ఏర్పాట్లు చేసిందట పీరంతా యుద్ధశాలకుపోతారు వైశాలో పురాడి పనిచేసినవారే ఈ మెరికనులో, కొమింటాంగ్ వారూ కలిసి ఏర్పాటు చేసిన గూఢచారి శాఖ, ఎస్ ఏ పి ఓ శాఖలకు ఉపశాఖలు నిర్వహిస్తున్న ప్రత్యేక బోధనా సంస్థలలో మీరు అధ్యాపకులుగా పని చేస్తారు, వైహోకు, హాంగ్‌కాంగ్, మనిలాలలో కొమింటాంగ్ యొక్క రహస్య గూఢచారులకు శిక్షణఇస్తారు

నేను ఇంటికి తిరిగి వస్తూనే జంటాక్, మసోలినీ మొదలైనవారి పటాలముందు మైనంవత్తులు వెలిగించి, వంగి ప్రమాణంచేసి,"బతికి ఉన్నందుకు నే నిప్పుడు వచ్చాత్తాప పడడంలేదు మీరు నన్ను క్షమించగలందులకు నా యథాశక్తి కృషిచేస్తున్నాను" అన్నాను

పరిగా ఆ పటయానికి లోపలికి వచ్చిన ఇయి, "నీవు జాగ్రత్త క్షమాపణ చెప్పుకోవటం మేమిటి? జాగ్రత్త దూరదృష్టి లేకనే ఆత్మహత్య చేసుకున్నారు జాగ్రత్త తప్పక నిన్ను చూసి ఇప్పుడు అసూయపడతారు" అన్నాడు

వీరాగ్రేసరులైన మా మిత్రులను గురించి అతను అంత అగౌరవంగా మాట్లాడటం నాకు ఏ మాత్రమూ నచ్చలేదు నేను తల అడ్డంగా తిప్పి, విషయం- మారుస్తూ, "అటుపుతిరి రహస్య సమావేశాలకు మనుషుల వ్యక్తులనెందుకు రానివ్వటం? జాగరూకత అన్నది బొత్తిగా లేకుండా పోయింది" అన్నాను

"జపాని ఉత్పత్తిదార్ల సంఘానికి ప్రతినిధి కహారా ఆ సంఘంలో కొప్ప కొప్ప ధనికులూ, ఉత్పత్తిదార్లూ వున్నారు. మన ఖర్చులన్నీ వాళ్ళే భరిస్తారని మన కార్యకలాపాలన్నీ వాళ్ళకి చెబుతుంటాం" అన్నాడు ఇయి ఎంతో గౌరవ భావంతో

8

వాలంటీరు దళాలను ఏర్పాటు చేయటానికిగాను పనిచేసేవారి జాబితాను అమెరికనులు ఆమోదించారు పని ప్రారంభమయింది వాలంటీర్లను తీసుకోవటమూ, దళాలలో ఏర్పరచటమూ, వారిని తాయివాన్ పంపటమూ మొదలైన చర్యలకు "ఆపరేషన్ వాళ్ళు" అని పేరు పెట్టారు.

ఈపేరు అందరికీనచ్చింది ఏమంటే ఆసియాఖండాల క్రితమూ పూర్వీకులు తూర్పు ఆసియా సముద్రాలన్నీ చుట్టి వెట్టినప్పుడు, మొట్టమొదటగా తాయివాన్‌పై దాడిచేసిన బందిపోటుముఠా పేరు వాళ్ళే తిరిగి మరొకధుజ తమ యిష్ట దైవమైన యుమియా పాలి మనోజ్ఞ దక్షిణాలు పెట్టుకుని దక్షిణ సముద్రానికి వెళుతున్నారు

నీ ఇహలోకజబ్బుగావుంది కనబె, దోయ్ మొదలైనవారివెంట ఇయి యమగకాకు ఆయనను చూడబెళ్లాడు ఆయనను సైనిక మిత్రులేగాక అమెరికనులుకూడా తయచు చూడబోతూ వుంటారనీ, ఆహారమూ, మందులూ తీసుకుపోతూంటారనీ ఇయి నా తో అన్నాడు

"రష్యాపై యుద్ధం సాగించేటందుకు కార్బరోసా పథకం తయారు చేసిన జనరల్ హాల్డర్ జర్మనీలోని అమెరికనులకింద పని చేస్తున్నాడు హాల్డర్ జర్మనీకి ఇటీవలా, అన్నాడు ఇయి నవ్వుతూ

వైశాలి కమ్యూనిస్టులు యాంగ్‌త్సీ నది దాటి నాన్కింగ్ పట్టుకున్నారు కొమింటాంగ్ ముఖ్య పట్టణం పతనమైన చాలా రోజులకు నేను ఉయెనో పాయ్కులోని కాలేయ్ శేవాలయం వద్ద జరిగే మీటింగుకు వెళ్ళాను సందర్భమేమంటే తాయివాన్ కు మొదటి వాలంటీరు దళం బయలుదేరుతున్నది

గేట్లవద్ద అనేకమందిఇన్ పూయెంకా గంతులు ముఖాలకు కట్టుకుని వాలంటీర్లను చేర్చుకొనే ఆఫీసుల చిరునామాలుగల కరపత్రాలు పంచుతున్నారు ఆలయం చుట్టూరా ఉన్న చెర్రీ చెట్లు బాగా పూసి ఉన్నాయి నేలమీద ఒత్తుగా వాటి రెక్కలు రాలి ఉన్నాయి మీటింగుకు హాజరైన వళ్ళు ఎక్కువగా యువకులే విద్యార్థి దుస్తులు ధరించి ఉన్నారు యుద్ధ కాలంలో "కమికేజే" వైమానికుల్లాగా వారిలో చాలమంది తలకూ మెడకూ తెల్లని రుమాళ్ళు చుట్టుకుని ఉన్నారు

జనరల్ సుమిదా కింది అధికారి ఫీడ్కోలు సందేశాలిచ్చాడు వారంతకి లభించిన ఘనగౌరవాన్ని ఆయన అభినందించాడు సామ్రాజ్యం కోసం తాను చెర్రీపూల రెక్కల్లాగా రాలిపోవటానికి సంసిద్ధులు కావాలి. తిరిగి ప్రాణం పోసుకుంటున్న సామ్రాజ్య బలాలకు వారు పురోగాములు మహా జపాను తన పూర్వ విరోధులతో పోరుజరిపి అసలు క్రమపు వైశాలి కమ్యూనిస్టులను అణచివేయాలి గలదు

వెనకనుంచి ఎవరో హ్యుయుయా సీలు అరిచాడు "ముందు కమ్యూనిస్టుల సంగతి చూసి, తరవాత పూర్వ విరోధుల అంతు తేలుస్తాం!"

పూర్వధ్వాజాలు చెలరేగాయి తరవాత "ఉమియుకాకా" పాడారు. యుద్ధకాలంలో ఈ పాటను నిజమైన జపానీయులందరూ పాడారు.

"అలలమైన కవాలు,
పొదలలో కవాలు,
చక్రవర్తికై మరణిస్తాం,
మృత్యువు కౌగిలింగనం చేస్తాం!"

9

అర్జంటుగా రమ్మని పిలుపు వచ్చి నేను తక్షణవా వెళ్ళి "హామ్-హామ్"ను కలుసుకున్నాను నేను స్వంతాన ఒక ఆఫీసు నెలకొల్పదామనుకుంటున్నాను, లాగడ వైశాలో పని చేసిన వారిని కూడగట్టి, మంగై, పుసీ, హామ్‌కాన్, జాస్కరసులలోని మా పాత పీఆర్వీలలో తిరిగి సంబంధాలు నెలకొల్పి తాయివాను విషయంలో కృషిచేయాలని ఉన్నదనీ అతనితో అన్నాను

నే నింకా మాటూ పూర్తిచెయ్యకముందే అతను తల అడ్డంగా తిప్పి "నువు మళ్ళీ వైశాలో పని చెయ్యకలవని వుంది" అన్నాడు "ఏవైశాలో?" అని అడిగాను అతను ముఖం చిట్లించాడు ఆరోజు అతను చాలచిరాకుగా కనిపించాడు. "నీకు తెలీదే తెలీదా? జనరల్ స్టాఫ్‌లో అధికారిని, చాలా ఆనవంగల గూఢచారి ఉన్నారు నీకు ప్రతిదీ రోటీకందినట్టా చేయటి" అన్నాడు

నేను ఎంతో కష్టంమీద కోపం నిగ్రహించుకున్న, ఎంతో వినయంగా, "నేను ఒకవేళ అర్థం చేసుకోలేకపోతే మీరు దయచేసి వివరించి చెప్పకపోతే కూడా" అన్నాను

"మేము మొదటినుంచీ పని ప్రారంభించాలి మీరు బయలుదేరిన చోటనే మేమూ బయలుదేరాలి అర్థమయిందా?"

"ఇప్పిపోరా పథకం మొదటినుంచీ ప్రారంభించాలనా మీ ఉద్దేశం?"

"ఆ దిక్కుమాలిన పథకం నీకే మాత్రమూ పరిచయమైనట్టుంది అది నిన్ను పిరికివాణ్ణి చెయ్యటమేగాక, ఉన్న బుద్ధికూడా పోగొట్టింది"

నేను చిరాకున లేచి, ఆమ్రేటీ తీశాను

"నువే పిరికిబాడిది నన్ను మానిం చాకో - జాగర్త" అని అరిచాను.

అతను కూడా నిలబడ్డాడు టేబులో చెయ్యి పెట్టుకుని, బిగబట్టిన పళ్ళమధ్యగా, "కదిలేవురా, పచ్చ కోతీ! ప్రాణం పోయేదు పిరికి వెధవా! జపాను నేనూ!" అన్నాడు

"నువే పిరికి, అమెరికా పందీ!"

బల్లకు అటూ ఇటూ ఒకరు కొకరు ఎదురై నిలబడ్డారు అతని కళ్ళు జాకెట్లలో వున్న ఆమ్రేటీ మీదే వున్నాయి, నా కళ్ళు అతని టేబులో పెట్టిన చేతిమీదే వున్నాయి మా చూపు కలిసిన్నంటే ఏదో జరిగేదే ఎంత నిశ్శబ్దంగా ఉందంటే అతని రిస్టువాచీ అడుగు శబ్దం వినబడింది ఒక నిమిషం గడిచింది తరవాత అతను నవ్వి, టేబులోనుంచి చెయ్యి తీసేసి కూచున్నాడు. నేనూ కూడా కూచుని ఆమ్రేటీ బల్లమీదపెట్టేశాను అతను సైడ్ తీసి వెలిగించాడు నేను సిగరెట్ వెలిగించాను.

అతను తనలో తను నవ్వుకుంటూ, "మరం తూలి ప్రయోజనం లేదు కాలయాపన కూడా అనవసరం మనకు ఒక శత్రువున్నాడు, ఒక కర్తవ్యమూ ఉంది" అన్నాడు

"వివరంగా చెప్పండి"

"వివరించే వేముంది? అంతా తేట తెల్లమే మీరు లాంగిపోయాక వెంటనే ఆసియాలో మీ స్థానాన్ని మేమాక్రమించుకుంటాం మనుకున్నాం కాని చాంగ్-కై-షేక్ మమ్మల్ని ముంచాడు దానికంతా నేనే?

నేను నిమ్మళాయ నోట్లోపెట్టుకుని ముఖం చిట్లిస్తూ, "సరిగా ఆ పూర్వాపరాలు హిదెయోషీ మూడున్నర శతాబ్దక్రితం కొరియా మీద దండయాత్ర చేసినప్పుడు అయా బలాలు ఫ్యోంగాంగ్ ఉత్తరప్రాంతం దాకా వేరాయి ఇక అక్కడినుంచీ అడ్డమైన ఇక్కట్లూ కలగకూడాయి చిట్టచివర కాయనే కొరియా తదితి వచ్చేయ్యకలనీ వచ్చింది" అన్నాను

"మీ హిదెయోషీకి యుద్ధ మేం తెలుసు? మీ చరిత్రకారులు అతన్ని జపానీ నెపోలియన్ అన్నారేగాని, అత నెందుకూ పనికిరాడు. అందుకే అతని కొరియా దండయాత్ర విఫలమయింది కాని రూ "హామ్-హామ్ కళ్ళు తూర్పీభావంతో చికిలించి, మాటి కొసలు కిందికిదించి, నాను ఎటైపైకే కసరిస్తున్నాడో అ వ్యక్తి యొక్క పోలికను అద్భుతంగా తెప్పించాడు మా అయిదు నక్షత్రాలవాడు మాకు అశాతంగం కలిగించాడు వైశాగా మీ హిదెయోషీకి లేనిది అయనకు చాలా "ఉన్నాయి — బజారాలూ, పాటన్ టాంకులూ, జెట్ విమానాలూ, బాంబులు - ఇంకా ఒకటి రెండు అదనపు అయుధాలూ అమెరికా యొక్క ఉత్తమ ప్యూహాన్ని తోడ తాగుదాం!"

సుప్రీం కమాండర్ కేరా, మా ప్రయత్న సాఫల్యం కేరా తాగాం ఆటాటినుంచీ నేను కొరియా ద్వీపకల్పం విమర్శకుడై పనిచేయ సాగాను

"ఏ బీ సీ"

1

హామ్-హామ్ నన్ను తకినవా నుంచి యోకహామాచేర్చి అక్కడ జాన్కింగ్ వీధిలోఉండే మస్కీనో అనే చిన్న చైనా హోటలుకు తీసుకుపోయాడు మేము దొడ్డివాకిట గుండా లోపలికి వెళ్ళాం. ఆ వాకిలికి ఇద్దరు ఆజానుబాహువులైన భారతీయులు కాపలా కాస్తున్నారు వారి నెత్తిన కులపాగా లున్నాయి, చేతిలో దుడ్డుకర్రలున్నాయి ఘనమైన చిక్కుడూ నూనె వాసనా, నల్లమందు వాసనా కొట్టే చీకటి నడవదాటి ఒక చిన్న గది ప్రవేశించాం గది మధ్య పెద్ద గుండ్రనిబల్ల, చంద్రకాంతిలో తేనె మెరుగుపెట్టినది ఉన్నది కుంచి దుస్తులు ధరించి అతి సౌమ్యదయాన ఒక వృద్ధుడు మాకు ఎదురువచ్చాడు అతను జపానీ అమెరికనై ఉంటూడను మన్నాను, కాని అమెరికన్ కొరియనని తెలిపింది

తను పేరు డాక్టర్ రాబర్ట్ జెఫర్సన్ హామ్ అనీ, తనకు జపానీ భాష అంతగా రాదుగాని, కొరియా అర్థమవుతుందనీ భద్రీకాని జపానీ భాషలో తెలియజేశాడు.

నా పేరు ఇవోజిమా అని చెప్పాను "రాబర్ట్ కెంట్ కర్నల్‌గారు మీకు మేరు హీరోహామ్," అని హామ్ - హామ్ అయనతో అన్నాడు "నాకూ కైనపేరు పన్ను జాట్కర్ అని పిలిస్తే చాలు" అన్నాడు వృద్ధుడు

టీపాట్, కప్పులూ వచ్చాయి టీపాట్‌లో టీ బదులుగా కాఫీ రంగుగల ఏదో కషాయం ఉంది. అది తుందుకాసన కొట్టింది అది "హాషీ నియాలో" అనే ప్రసిద్ధమైన చైనా మూలిక అనీ, ధారుపుష్టికి కలిగిస్తుందని చెబుతారనీ రాబర్ట్‌హామ్ అన్నాడు

ఇంతలో ఇంకో పెద్దమనిషి వచ్చాడు రాబర్ట్‌హామ్ చివాలునలేచి, కాలాళ్ళమీద వేరు లానించి అయన ముందు వంగి, ముందుకువెళ్ళి అయన కోటు అందుకున్నాడు ఈ కొత్త మనిషి ముఖం నా కొక్కడో చూసి పట్టనిపించింది. హామ్ - హామ్ లేవకుండానే, "జనరల్ కికుచికా వాన్, మనకు జపానీ వైస్యంలో కర్నల్ కీయయూ సెకిగుచి అనే మేమతో పనిచేశాడు" అని కొత్త వ్యక్తిని నాకు పరిచయం చేశాడు.

నేను సైనిక పద్ధతిలో ఆయనకు తలవంచి, నన్ను నేను పరిచయం చేసుకున్నాను ఆయన ఎవరో నాకిప్పుడు జ్ఞాపకం వచ్చింది లాంగుబాటుదినం నాడు కార్యాలయంలో తిరుగుబాటు నిర్లక్ష్యంచేసినప్పుడు తకూకో చెవిలో తీయిన ఏదో రహస్యంగా మాట్లాడుతుండగా చూశాను తరవాత ఇయి ఆవరణలో ఆఫీసర్లు పెట్టెలు పోతేసే సమయంలో అక్కడ కూడా చూచాను ఆయన మీసాలు తీసేశాడు.

"మీరు చారిత్రక పరిశోధనల సంఘంలో ఉన్నారా?" అని ఆయన నన్నడిగాడు నాకు బదులుగా సమాధానం చెబుతూ హామ్ - హామ్ "లేదు, స్పెషల్ సర్వీస్ విషయాలలో తకూకో నా సలహాదారు చరిత్ర పరిశోధనల విషయంకూడా తెలుసుకుంటాడు" అన్నాడు

"మీ మిత్రులు మిమ్మల్ని గురించి చాలాగా చెప్పారు మీ పరిచయం కోసం చాలాకాలమై ఎదురు చూస్తున్నాను ఇక మీ సహాయంతో పని మరుక్షణగా సాగుతుంది"

వైశాలో నేను చేసినపని గురించి నన్నాయన చాలా ప్రశ్నించాడు నేను జనరల్ మత్సుయామా హెడ్ క్వార్టర్స్‌లో స్పెషల్ సర్వీస్‌లో పనిచేశానీ, లియాంగ్ హుంగ్ - చీ కింద కేంద్ర వైశా ప్రభుత్వం ఏర్పరచటానికి తోడ్పడ్డానని విని అయన సంతోషంగా తల ఆడించాడు

పరిచయం ముగిసినట్టు హామ్‌హామ్ కాకు సంజ్ఞచేశాడు మేము తిరిగి కబ్బేటప్పుడు హామ్ హామ్ నాతో, నేను చురుకుగా పనిచేయవలసి ఉంటుందనీ, ఏ బీసీ పథకం కాలూకూడదనీ నేనూ, రాబర్ట్‌హామ్ కలిసి నిర్ణయించవలసి ఉంటుందనీ అన్నాడు డాక్టరుతో కలిసి పని చెయ్యటం పరదాగా ఉంటుందిట యుద్ధకాలంలో ఆయన అమెరికన్ - కొమింటాంగ్ ఎస్ ఏ పీ ఓ యొక్క చుంకింగ్ శాఖలో పనిచేసి కమ్యూనిస్టు ఆక్రమణలో ఉన్న ప్రాంతాలకు గూఢచారులను పంపాడట

యోర్కువా స్టేషన్‌కు ఎదురుగా ఉండే పుకుదయా హోటల్‌లో నేనూ, రాబర్ట్‌హామ్ కలుసుకున్నాం నా కొక దుబాసి నిచ్చాడు వాడు మెయిజీ యూనివర్సిటీ మాజీవిద్యార్థి పేరు పాక్ చాంగ్ యోంగ్ పట్టిపోచిలోలు రాయడం అతనికాళం దొంకగానే కా సెగిన జపానీ అఫీసర్ల పేర్లన్నీ ఏకరువు పెట్టాడు వాళ్ళలో చాలా మంది సాయుధ పోలీసు శాఖకు చెందినవాళ్ళు

మరి ఇద్దరు ప్రముఖ వ్యక్తులతో కూడా మాకు పరిచయమయింది ఒకడు దక్షిణ కొరియా రక్షణశాఖా మంత్రి కిమ్ సూంగ్ ఫ్యా, రెండోవాడు సైనిక కార్యాలయం ఉప ప్రధాని మేజర్ జనరల్ సుంగ్ ఇల్ గ్వోన్ వీరిద్దరూ ఏమంత నచ్చలేదు ఎత్తయినదవడ ఎముకలూ, ఏహ్యభావంతో కూడిన చూపూ, డొప్పచెవులూ కలిగి కిమ్ సుంగ్ మెరుపులా పట్టి వ్యాపారిలాగున్నాడు ఇక జనరల్‌ని చూడబోతే చిన్న సైజు మనిషి, గడ్డంరాని యువకుడి ముఖం, కళ్ళజోడు పెట్టుకొని కొత్తగా సైన్యంలోచేరిన అధికారిలా ఉన్నాడు అతనికి మన్నై ధాటి నట్లు కనిపించదు

రెండేళ్ల ప్రపంచ యుద్ధకాలంలో తాకాక బ్రిటిష్ సమకులు నాకు కాప్టెన్‌గా ఉన్నట్టు కిమ్ సుంగ్ మా గర్వంగా చెప్పుకున్నాడు ఆహార పదార్థాలు చేరవేసినందుకు బ్రిటిషు వారు అతనికి సైనిక పతకం బహూకరించారుట. ఆపాటినుంచీ అతను తానుకూడా ఒక సైనికి నిపుణుడి మనుకుంటున్నట్టు కనిపించింది

యుద్ధకాలమప్పుడు తాను మంచుకువో సేనలో ఆఫీసరుగా పని చేశానని, మంచూరియా లోని సైనిక కార్యాలయాలలో కలిసి పని చేసిన కొరియన్ పార్టీజాన్లపై ధాడులు చేశానని జనరల్ సుంగ్ ఇల్ గ్వోన్ చెప్పుకున్నాడు ఈ చర్యలకుగాను హెన్రీపు చక్రవర్తి అయనకు పతకం బహూకరించారట.

నాపని శీఘ్రంగా కొనసాగించవలసిందని, అందు నమిత్తి ఆకయనూ దానిపై ఆధారపడి ఉందనీ తాయివాన్ కా యమకు విద్దరూ నాతో అన్నారు

చుంగ్ ఇల్ గ్వోన్ నాకు కొత్త సహాయకుణ్ణి ఇచ్చాడు. అతని పేరు లీమ్ జూన్ (శేక్ హెన్రీలీమ్) దక్షిణ కొరియా సైనిక కార్యాలయం రహస్య శాఖలో ఆఫీసరు జపాను లాంగుపూర్వం కొరియాలో జపానీ పోలీసుశాఖలో అధికారిగా ఉండేవాడు

మా బృందంలో కర్నల్ హీదకా, కర్నల్ సుజాకీ కెంజీ అనే యిద్దరు జపానీయులుకూడా చేర్చబడ్డారు ఇంకెవరికైనా తీ ఫాన్సు చేస్తారా అని హామ్-హామ్ నన్ను అడిగే సరికి వచ్చిపోయిన జాతిమిత్రులపేర్లు చెబుదామని నోటిదాకావచ్చింది నిజంగా నేను నమ్మగల వాళ్ళు వాళ్ళే వాళ్ళిప్పుడుంటే ఎంత బాగుండేది! జంటాక్ ఉత్తర వైశాలో తెరోచీ కెంట స్పెషల్ సర్వీస్ ఆఫీసరుగా ఉండి, రహస్య రాజకీయ చర్యలు నడిపినవాడు, మనోలినీ కొరియాలో సాయుధపోలీసు "హెడ్ క్వార్టర్స్‌లో పనిచేసినవాడు

వాళ్ళ ఫోటోలకేసి చూడటానికి నా కిష్టమేమీ నా మాటా లేదు సామ్రాజ్యంయొక్క ఘనతా గౌరవాలు అస్తమించాయనే అపోహతో వారు చనిపోయారు. ఇప్పుడు వాళ్ళు వాళ్ళేసి, వెనకటిలాగా అసహ్యంతో గాక, అనూయతో చూస్తున్నారు వారిన్న నాకే ఎక్కువ దూరదృష్టి ఉన్నట్టు తుజూకయింది

పచ్చ పగిలినమాట నిజమేగాని, వానికాలాకు పెంకులన్నీ అక్కడే ఉన్నాయి వాటిని పట్టీకట్టి అతికించాలి

బాంబు ప్రేలింది

మూలకథ: శ్రీ కిషన్‌చందర్

అనువాదం: శ్రీ టి యల్ నరసింహారావు, శ్రీ పి యస్ స్వామి

[త్రైర యెత్తైనకి స్టేజిమధ్యగా భూగోళాన్ని తలాంచేసే పెద్దవైజ్లోబు వెడ్డుదిగా అక్షంమీద తిరుగుతూ వుంటుంది. గ్లోబుమందరి భాగం మాత్రమే కనబడుతూ వుంటుంది. చుట్టూ చీకటి పట్టంగా వుంటుంది సన్నత్రాలు మెరుస్తుంటవి.

స్టేజికుడిప్రక్కగా భగం వెల్వెట్ భగం చీకటిలో ఒక మనిషి నీడలా

ధ్వని: మానవుడు, మహోన్నత మానవుడు
ఒకప్పు దీనులకు
అతిశాంతి దరకు
పుష్పాలతనికి
సుగంధాన్ని చ్చాయి
మధుపం కమ్మని
తేనెల ప్రసాదించింది
ప్రకృతిమాత సూర్యచంద్రాదుల్ని
ఆతని ఒడిలోనికి విడిసింది
ఆత డు వెన్నుతుగా పెరిగిపోయాడు,
మహాసోన్నతుడు దేయ్యాడు
ప్రకృతి అతని పాదాలుంటే
పచ్చని పసుపులూ పట్టుకొంది
ప్రేమతో పాదపాలు
ఫలాలు పండించాయి
ఋతువరం తన పాపలకోసం
ఫలితవరదుకొన్న
ప్రకృతాన్ని చిట్టి ఆదరంతనదలల్లి
కీటకాలు, అతనుమేస్తూ
కొంచెపే పట్టు నమిళాయి-అతనకొరకే
గాలి వూపిరిని
పెల్లుడు శక్తిని ప్రసాదించాయతనికి
అత డనంతంగా పెరిగిపోయాడు,
ఆంబరాన్ని అందుకున్నాడు,
నక్షత్రాలపై నడుస్తూ
గంతులూ పాలపుంతనుగెంతి
ఇంద్రుని ధనువుకే లాగాడు,
సాగరిలా నేలను పాతేశాడు
సదా ప్రసవం
భూమాత యెడనుండి
మరిగింజ పెంపకత్తింది
ఉన్నట్లుండి - ఒక్కప్రాణ్ణు
అతడు అణుగర్భంలోకి మూసాడు
అగ్ని రోచుతోనే అణుబాంబుని
వెలికి తీశాడు
(అనుకుంటే అమూల్య రత్నకాకుల్నే కొనికాగలిగే వాడే)

అంతా తారుమారు,
అంబర కదనంలోని ఆనందం
అంతరించింది
దివీ, భువీకూడా రోదించాయి

నిలబడివుంటాడు. అతని వెనుకాల గ్లోబుపైపు తిరిగివుంటుంది ఈ సీను పూర్తిఅయ్యేవరకూ అవ్యక్తి కదలక మెదలక అలాగే వుంటాడు

తెరయెత్తిన కొద్దినిముషాలవరకూ శాంతమైన నిశ్శబ్దం తరువాత గంభీరంగా ఒక ధ్వని వినిపిస్తూ వాతావరణంలో ప్రతిధ్వనించ వారంభిస్తుంది]

గోడాకన్న విడ్డలేసి
కడుదీనంగా చూసింది
పుష్పం తనసౌరభంతోసంనిలపిలించింది.
కూలితం - తనకోయిలకోసం
ధనిష్యత్తు - దినియని మెంగకోసం
పరితపించిరది
చిట్టిపాప చిన్నారి చేతులతో
అతణ్ణి వారించాలనుకుంది
కాని వృథా
ఉన్మాది ఒక్కసారిగా బాంబును
ఆకాశంలోకి విసిరేశాడు
తక్షణం,
అల్లికడుపు
దిగిలి తీలను క్రమ్ముకొంది,
నలుదిశలా మట్టి చెదురుతూ
పెను తుఫాను ముంచుకొచ్చింది
మంటలు బుసలాడుతూ
బాల్కులు చాచినట్టే
పశువులూ, పక్షులూ
పిల్లలూ, తల్లులూ
ఆర్తనాదాలూ - హాహాకారాలు
చేస్తూ చెదిరిపోయారు,
ఒరిగిపోయారు
నిలయం , మహాప్రళయం

[అట్టోండడమైన ప్రేలుడు శబ్దం వినిపిస్తుంది స్టేజిపై చీకటి బొంతంది అక్కడ, పెదబొబ్బలు హృదయ విదారంగా వినిపిస్తవి. తిరిగి ఒక్క క్షణంలో అంతా నిశ్శబ్దం. తెర జారుతుంది.]

(మొదటి దృశ్యం)

[తెర లేస్తుంది ఎడమవైపు సమీపాన ఒక బుకింగ్ ఆఫీసు దాని ముందర పెద్ద అక్షరాలతో ఒక బోర్డు.

"మానవ్య ప్రపర్యటనాలు"
"ప్రపంచ దర్శనం జాలకజాలకా"
అని వ్రాసి వుంటుంది

పెద్దపాటి కొండచుచ్చు ఒకటి ఒయ్యారంగా తోకాడించుకుంటూ యెత్తైన బల్లమీద కూర్చుని టిక్కెట్లు అమ్ముతూ వుంటుంది కౌంటర్ మొత్తంగా అనేక జంతువుల తోక, తోక, కండెలు, పెద్ద పులి, గాడిద మొ॥ క్యూలో వరుసగా నిలిచివుంటవి అవన్నీ కుతూహలమైన దుస్తులుకట్టుకొని యెంతో జాగరూకతగా కిస్తున్నంటవి కొన్ని జంతువులు, పెండ్లాం పిల్లలతోనూ ప్రదర్శన చూడటానికి వచ్చివుంటాయి

టిక్కెట్లు అమ్మే ప్రక్రియాన్ని అనుకూలే ప్రదర్శనశాల యెనుపగేటు, గేటుమీద నిలబడి ఒక పెద్ద కోతి గంట వాయిస్తూ చెబుతూవుంది]

"రండి, చూడండి
చూచి ఆనందించండి

(మిగతా రేపటిలో)



కంగర్ ప్రొడక్షన్స్‌వారి "సదారమ" లో ముఖ్యపాత్రలు, జానకి

కన్నీటి వరద

శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి

వఱద వఱదో వఱద
వఱదా - గుండె
నఱద కఱదో వఱద
వఱదా॥

శబరి పొంగింది, కి
న్నెరసాని పొంగింది -
ఎఱ్ఱకాలువ, గట్టు
తేకమై పారింది.

పులివాగు, జల్లేరు
పొంగె బిన్నేరు -
కొండవాగుల వఱద
కొండముంచింది.

ఉప్పటేరూ పొంగి
తెప్పున్న తేలింది
పొంగింది బుడమేరు
పొంగె కోల్లేరు

వంశధారను కూడ
వఱద తట్టింది -
నాగావళీదేవి
నాట్యమాడింది.

కృష్ణమ్మ మిట్టెక్కి
గిరగిరలు తిరిగింది -
గౌతమీనది కసలె
కరుణ తప్పింది.

నసితప్పె రైతన్న
పసరాలు గోడెత్తె
మిన్నేటి పొంగురా
కన్నీటి వఱద.

వఱద వఱదో వఱద
వఱద గుండె
వఱద వఱదో పెద్ద
నఱద

రెండవ ప్రణాళికపట్ల నిర్మాణాత్మక దృష్టి అవసరం

కార్మికవర్గ హక్కులను రక్షించుట కదే సరియైన మార్గం

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు జనరల్ కౌన్సిలుకు శ్రీ డాంగే లేఖ

జూలై 28-30 ల మధ్య కలకత్తాలో అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిల్ సమావేశం జరిగింది ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ ఏ డాంగే సమావేశానికి పంపించిన 'రిపోర్టులోని ముఖ్యభాగాల్ని దిగువ నిస్తున్నాం.

ఈ సమావేశానికి వచ్చే అవకాశాలు లేనందుకు విచారిస్తున్నాను మన జనరల్ కౌన్సిలు గత సెప్టెంబరు 22 న తేదీన సమావేశం అయింది ఈ పదినెలలో ఎన్నో విషయాలు జరిగాయి వాటిని ఈసమావేశం పరిశీలించి భవిష్యత్తుకు మార్గం చేసుకోవాలి.

జనవరినుంచి నేనే పని చెయ్యకుండా అయ్యాను మీ వర్షులకు బాగా తోడ్పడేటట్లు సమర్థమైన నిర్ణయం తీసుకోనని మీ ముందు పెట్టలేకపోతున్నాను, అయినా కొన్ని సమస్యల్ని మీముందు పెట్టబోతున్నాను వానిలో కొన్ని మీ యెదుటవున్న ఎజెండాలోనే వున్నాయి.

రెండో పంచవర్ష ప్రణాళిక

క్రిందటిమాట మనం ఇందూర్‌లో సమావేశం అయినప్పటికి ఇంకా రెండో పంచవర్ష ప్రణాళిక మనం అయిదేళ్లకాలపు ఆదర్శనిర్మాణాన్ని ఎక్కడ పనిచేస్తేనేం అనిపిస్తుంది పని, జీతాలు, ఇచ్చే మర్యాద, గౌరవం, హక్కులు చూస్తే ఈనాటి వరకు వానిలో ఏమీ లేదాలేదు

అయితే వెనకటికీ ఇప్పటికీ ఒక లేదా మాత్రంవుంది ఆర్థిక విధానం స్వరూపంలోనే ఒక పెద్ద మార్పు వస్తుంది ప్రణాళిక విజయం పొందిందా, దేశం యొక్క ఆర్థిక వ్యవస్థ ఒక అడుగుముందుకు పడుతుంది అది మనం అందరం భావించే సోషలిజం కాకపోవచ్చు అది ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానమే కావచ్చు దానిపేరు ఏదయినా నిజానికి పారిశ్రామికాభివృద్ధి, మధ్యలో, అదొక ముందడుగే పారిశ్రామికవర్గం తన జీవన పరిస్థితులను అభివృద్ధి పరచుకోగలిగటం దుకై కాలసిన పూర్వరంగం దానితో ఏర్పడుతుంది. అయితే ఆ అభివృద్ధి రావాలంటే పారిశ్రామిక ప్రజలందరూ ఏకీభవించి సాంఘికంగానూ, రాజకీయంగానూ మార్పుల్ని తీసుకురావాలి

అందుచేత ఈ ప్రణాళికను జాగ్రత్తగా పరిశీలించవలసిందని ఈ సమావేశాన్ని కోరుతున్నాను ఈ వేళ వున్న పరిస్థితులలో ప్రస్తుతం నిర్మించబడుతున్నది దోపిడి సాధనాలుగా మాత్రమే వుంటాయి ప్రభుత్వమూ, పెట్టుబడిదార్లూ లాభాలు పోగుచేసుకోగలిగటంకు పనిముట్లు మాత్రమే అవుతాయి. కాని, సూతనంగా సాధించిన రాజకీయ స్వాతంత్ర్యం దృష్ట్యా, మనం వెనకబడి వుండడంవల్ల పారిశ్రామికవర్గమూ, కార్మికోద్యమమూ ప్రత్యేక శ్రద్ధతో పనిచేసి ప్రణాళికలో తలపెట్టిన నిర్మాణాల్ని సఫలం చెయ్యాలి

అయితే ఇప్పుడే చెయ్యాలి? అధిక జీతాలకోసం సమ్మెలు చెయ్యడం, మౌలిక పౌరహక్కుల అభివృద్ధికోసం పోరాటాలు నడపడం మానెయ్యాలా? ప్రభుత్వం అనుసరిస్తున్న గ్రామీణ విధానాన్ని ప్రణాళికలో ఒకభాగంగా స్వీకరించాలా?

అదేమీ అవసరంలేదు

ప్రభుత్వ ప్రణాళికాకాలంలో ప్రభుత్వం అనుసరించిన కార్మిక విధానంయొక్క గమ్యమూ, కార్య విధానమూకూడా అభివృద్ధి నిరోధకమూ పెట్టుబడిదారుల కనుకూలమైనదేను ఆ విధానాన్ని సాగకుండా చెయ్యడంలో అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రముఖపాత్ర నిర్వహించింది హింద్ మజ్దూర్ సభ, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులకు చెందిన యూనియన్లు చాలవోట్లు కార్మికుల స్థాయిడి మూలంగా సహాయం ఇచ్చాయి.

ఇప్పుడు ప్రణాళికలోనూ, కార్మిక విధానంలోనూ కూడా గమ్యం పెట్టుబడిదారీ విధానాన్ని నిర్మూలించి, సోషలిజం స్థాపనయేనని ప్రకటిస్తున్నారు

దీనివలన మన దృక్పథంలో రాబోయే మార్పేటి? ఇప్పుడు ప్రతికార్మికునికీ శాస్త్రీయ సోషలిజం అంటే ఏమిటో తెలియచెప్పడం ముఖ్యం సోషలిజాన్ని ప్రభుత్వమూ, పాలక వర్గాలూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రోజుల్లో ఇదివరకు మనం సోషలిజం గురించి ప్రచారం చేశాం ఈవేళ బూర్జువా వర్గం నడుపుతున్న ప్రభుత్వమే సోషలిజం తన గమ్యం అంటూంది కాని వారు సోషలిస్టు పదజాలం వుపయోగిస్తూనే సోషలిస్టు భావాల్ని సంకరంచేసి, కార్మికులు బూర్జువా ఆర్థికవిధానాన్ని, బూర్జువా సమాజాన్ని అనుసరించేలాగ ప్రయత్నిస్తారు

ఏమయినా, ప్రజానీకం సోషలిజం గురించే ప్రధానంగా ఆలోచించే స్థితి వచ్చింది గ్రామికులు తమ స్వంత అనుభవాల సహాయంతో సోషలిస్టు అభిప్రాయాల్ని సక్రమస్థితిలో వుంచడం సులభమూ, అవసరం కూడా

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు 1928 నాటి సోషలిజం తన గమ్యం అని ప్రకటించింది ఆ రోజులలో కార్మికవర్గమే సోషలిజాన్ని గురించి ఆలోచించేది ప్రసంగించేది నేడక్కడ శేణ్యాస్థ సమయింది అందుచేత ప్రభుత్వ కార్మిక విధానమూ ప్రణాళికా గమ్యాలకు సంబంధించి వంతవరకు ఒక అడుగు ముందుకు వేయడమే సజాలి

ఈ నాడున్న ప్రభుత్వం గ్రామికప్రభుత్వం కాదు దీనికి కార్మికులు లోబడివుండిచ్చునో, కాని, ప్రభుత్వంలో వున్నది గ్రామీణవర్గ ప్రతినిధులు కాదు దానికి ఫలితంగా ప్రభుత్వం అనుసరించే కార్మిక విధానము, నిజానికి లాభాలలో సంపదనికి తగ్గట్టుగా అనుసరణే అవుతూన, అదూనుమ విధానమేం తప్ప మరొకటి కాదు

కాకపోతే, మన ప్రభుత్వాన్ని ఉన్నతాశయాలు గల ఈ మనోదాతులు నడిపిస్తున్నప్పుడుకూడా అభివృద్ధిపొందుతున్న దేశసంపదలో కార్మికుని భాగం తిగ్గడానికీ, పెట్టుబడిదారుల వాటా హెచ్చడానికీ కారణం ఏమిటి? కార్మికులు తమ కోరికలను ట్రిబ్యూనల్ ముందు పెట్టినా ఆ తగాదాలు ఏళ్ళు గడిచినా పరిష్కారం కావు రైల్వేలలోనూ, ఇతరత్రానూ జరిగినట్లు సమ్మెలు వస్తేతప్ప ప్రభుత్వము కదలదు మానవత్వం గురించి ధర్మాలన్నాలు బోలెడు చెప్తారు దయాదాక్షిణ్యాలు లేకుండా కాల్చి పారేస్తారు విచారణ లేకుండా ఏళ్ళతరబడి జైళ్లలో పెట్టేస్తారు పరిశ్రమలలో ప్రజాతంత్ర విధానం గురించి ఎన్నికబుర్లు చెప్పినా యూనియన్లని గుర్తించరు ప్రభుత్వరంగంలో సైనికాధికారి సంఘటితులతోసం ప్రభుత్వం ఏ విధమైన ఏర్పాట్లూ చేయడంలేదు మనదేశంలోని సోషలిస్టు మంత్రుల రక్షణ పరిశ్రమలలోని పనివారి కాయకులు యెడా, బ్యాంకు వుద్యోగులయెడా, రైల్వే సమాఖ్యయెడా ప్రదర్శించిన వైఖరిని బ్రిటన్, అమెరికాలలోని గుత్త వ్యాపారులు కూడా అక్కడి కార్మిక సంఘాలయెడ చూపించరు.

అందుచేత ఆదర్శాలకు సంబంధించి సంతవరకు ప్రభుత్వ కార్మిక విధానాన్ని, ప్రణాళికనూ కార్మిక వర్గం మనస్ఫూర్తిగా బలపరచి, దాని విజయానికి తోడ్పడాలి కాని, కల్పిత లాభాల్ని ఎత్తిచూపి లాభపరాయణులు కేబులో చేసుకోకుండా, అది ప్రజలందరికీ పోయేటట్లు చేయడానికి పోరాటాలు సాగించాలి

అధిక జీతాలను, అధిక సౌకర్యాలను, ప్రజాతంత్ర హక్కులను అడగడానికై కార్మికులకున్న అధికారాన్ని మనం కనులిలిగుండి రక్షించడానికి పూనుకోవాలి సమ్మె చేయడానికి వున్న హక్కును బయలుదేరిపోయే కార్మికులలో అత్యధికభాగం చాలీచాలని జీతాలతో బ్రతుకుతున్నారు కనక జీతాలు తగ్గించుకోవాలంటే వొప్పుకోము

అందుచేతనే జీతాలలో సూటికి పాతికలను హెచ్చించాలని ఇదూర్ సభలో కోరడం తప్పుకాదు జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు నాయకులు కొందరు ఈ వివాదాన్ని అందుకొన్నారు కూడా అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు నడిపిన పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం జీతాలను స్థిరీకరించాలనే ప్రయత్నాలను మానుకొంది కేవలమై కేవలమే వొప్పుకొని, ఉత్పత్తి ఎక్కువ చేస్తేనే జీతాలను పెంచుతామనే ధోరణిని పదిలింది ప్రస్తుతం వుత్పత్తిమీదనే జీతాలు కొంత పెరగాలిసుందని అంగీకరిస్తూంది

జీతాలు హెచ్చించాలని కోరి, సమ్మెలకు పూనుకొని అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రణాళికను భగ్నంచేస్తూందని ఎవరన్నా అంటే అది పొరపాటు కార్మిక ప్రభుత్వంగాని, ప్రభుత్వంలో కార్మికులకు స్థానంగాని లేని ఈనాటి పరిస్థితులలో కార్మికులు ఇటుప్రణాళికను విజయం పొందించడానికీ, అటు పెరుగుతున్న సంపదలు సమానంగా పంపకం అయ్యేందుకూ కూడా పోరాడాలి ఈ రెండింటినీ సమన్వయం పరచడం ఎల్లాగ అనేది ఏ యూనియన్ కాయానియన్ తన పరిశ్రమ పరిస్థితులను పాక్షికంగా పరిశీలించి, కార్మికులతో చర్చించి నిర్ణయించుకోవాలి కార్మికసంఘాల బాధ్యతలు ఈ రెండు విషయాలమీద ఆధారపడి వున్నాయి ఏదో వొక దృక్పథంతోనే పనిచేస్తే కార్మికులూ, దేశమూయాబత్తూ సంద్రగోళంలో పడక తీరదు

ఇది రూపొందే పద్ధతిని ఒకటి రెండు రంగాలలో విపులీకరించి ఉదాహరణ చూపిస్తా. మంచి పనివారమూగా కార్మిక సంఘాలకు చెందినవారమూగా రైల్వేలలో అక్కడ డొంకతనం జరగకుండా జాడడం మన విధి కొన్ని చోట్ల పెద్దపెద్ద వుద్యోగస్తులూకూడా పనివారిద్వారా ఈ డొంకతనాలు చేయిస్తూంటారని మనం ఎరుగుదుం రహదారి సమస్యలలో ఇంజన్లూ, యంత్రాలూ సక్రమస్థితిలో వుంచడం, పని త్వరగా జరపడం, ప్రయాణీకులతో సముచితంగా ప్రవర్తించడం కార్మికసంఘ సభ్యుల బాధ్యతగా గుర్తించాలి మంచి పని జాడుబాగా పనిచేయడానికి ఉత్సాహపడతాడు ప్రతివాళ్ళూ మనస్ఫూర్తిగా అటువంటి శిక్షణవలవరచుకోవాలి సమస్త కార్యాచరణ, పరస్పర సహకారం ద్వారా జాతీయరాష్ట్రాన్ని మంచిపని వాతావరణాన్ని మంచిపని వాతావరణాన్ని వృద్ధిపరచాలి అంతేకాని ఇన్నిగంటలకు ఇంత పనిచెయ్యకపోతే ఉద్యోగంనుంచి తీసిపారేస్తామనే బెదరింపులు ఉపయోగించకూడదు సాంకేతిక నిపుణత మనమూ కావాలంటాము కాని రేమిలైజేషన్‌ను ప్రవేశపెట్టి పనివారిని పీల్చేసి, బయటకు త్రోసివేసే పద్ధతిని మనం అంగీకరించం ప్రైవేట్ రంగంలో ఇచ్చుకోలేరనే వాదమూ, ప్రభుత్వ రంగంలో ఇతరత్రా పెట్టుబడులకు ధనం కూర్చుకోవాలనే వాదమూ తెచ్చి కార్మికులకు జీతాలను పెంచకుండా ఎగ్గొట్టడానికి అంగీకరించకూడదు

పారిశ్రామిక సంబంధాలను బాగు పరచడం పేరుతో, పనివారికీ యజమానులకూ మధ్యనున్న సంబంధాలకు సోషలిజం రంగు ఇవ్వడానికై ప్రభుత్వం మేనేజ్‌మెంట్-కాన్సిల్స్‌ను నిర్మిస్తానంటుంది ప్రైవేట్ పరిశ్రమలు డైరక్టర్లబోర్డులో పనివారికి స్థానం ఇస్తామంటూ ఇదివరలో ఒకమారు ప్రతిపాదించడమూ, మనం నిరాకరించడమూజరిగింది దానికీ దీనికీ తేడావుంది

ప్రభుత్వం తెచ్చిన ప్రతిపాదనను ముఖ్యంగా ప్రభుత్వరంగంలో కార్యరూపంలో పెట్టడానికి మనం గట్టిగా పూనుకోవాలి కాని, ఈ మేనేజ్‌మెంట్ కాన్సిల్సు కూడా, సర్దుగా పనిచేయడానికి ఒక అభ్యంతరం వుంది కార్మిక ప్రతినిధుల్ని ప్రభుత్వం నియమిస్తుంటే తప్ప, కార్మికులు ఎన్నుకొను ఆ కాన్సిల్లలో పనివారి మాటకు విలువలేదు

ప్రభుత్వ సోషలిస్టు విధానంలో మేనేజ్‌మెంట్ కాన్సిల్సు అలంకార ప్రాయంగా తయారు గాకుండా వుండాలన్నా, కాస్త తెలివిగల పనివాళ్ళని వంచకులుగా మార్చకుండా చేయాలన్నా కాన్సిల్సులో కార్మిక ప్రతినిధులకు ఎన్నికా, కార్మికుల వాదాలకు విలువా ఇవ్వడం అవసరం

దీనికి కనక యజమానులంగీకరించకపోతేమధ్యవర్తిరాజీ బేరాలనుంచి సమ్మెపోరాటాల వరకూ వుపయోగించవలసే వుంటుంది ఈనూతనసమస్యాన్ని సాధించేటందుకు కార్మికుడు అభిమానమూ, పోరాట బలమూ కూడ ప్రదర్శించవలసిందే.

మన విధానాలు

పోరాటం అనేసరికి పోరాటపద్ధతు లేమిటనే ప్రశ్న వస్తుంది ఈమధ్య అహింసా-దౌర్జన్యం, సత్యాగ్రహం-దుడ్డుకర్ర ప్రయోగం మధ్య ఏది సముచితం అని ప్రభుత్వ మంత్రులు, నాయకులు, కొంతమంది కార్మిక సంఘాలవారు పెద్దగొడవ లేవదీశారు శాంతియుత ముల యిన పార్లమెంటరీ పద్ధతుల గురించీ, భారతీయుల ప్రత్యేకత గురించీ, దోపిడివర్గాల మన స్తత్వాలలో మార్పు తెచ్చి సోషలిజం నిర్మాణంలో నూతన భారతీయపంథా సృష్టించడం గురించీ ఎంతో హడావిడిచేశారు

ఈ సమస్యలన్నింటినీ ఈ సమావేశంలో చర్చించడం సాధ్యంకాదు పోరాట పద్ధతుల్ని గురించి ముఖ్యంగా సమ్మె పోరాటాల సమస్యమీద మన రలీ కౌన్సిల్ ఒక చిన్న ప్రకటన చేస్తే మంచిది సమ్మెలు శాంతంగా సాగాలని మనం అందరం కోరుతాం సమ్మెలలో దౌర్జన్యచర్యలు అంగీకరించం

అయితే రెండుపక్షాలవారూ ఈ విషయంలో బాధ్యతతీసుకోవడం అవసరం, శాంతియుతంగా అసమ్మతి తెలుపడానికీ, ప్రదర్శనలు చేయడానికీ, ఆందోళన చేయడానికీ ప్రజలకు హక్కుందని ప్రభుత్వం చెప్తూంది అయితే ఈ శాంతియుత కార్యక్రమాలలో ప్రజలకు రాడీ ముఠాలనుంచీ, పోలీసు అధికారులనుంచీ, వారి తాబేదారులను చీ రక్షణ ఇవ్వకలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? ప్రభుత్వాధికారులూ, బలంవున్న రాజకీయవాదులూ చేసే దాడులు నుంచి ప్రశాంత ప్రజానీకాన్ని, పనివారిని, వారి హక్కుల్ని రక్షించేదెవరు? రాద్దాంతం చేయకుండా ఆపండి మంచికే

కాని పోలీసులీలను పోలీసులు కెంటవుండి తీసుకెళ్ళకుండానూ, శాంతంగా పికెటింగ్ చేస్తున్నవారిని కొట్టకుండానూకూడామాడదవద్దా? విజయవాడలో జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు సంబంధించిన రైల్వే కార్మికసదస్సు జరిగినప్పుడు సోషలిస్టు పార్టీకి సంబంధించిన ఒక కార్మిక నాయకుణ్ణి చంపేశారు ఉత్తర ప్రదేశ్‌లోని బారాబంకీలో రైతు నాయకుల్ని చంపేసేరు బెంగాల్‌లో కార్మికనాయకుడు నిమాయ్‌ని చంపేశారు తిరువాంకూర్ - కొచిన్‌లో కొందరిని చంపేశారు వీరంతా రాళ్లుతినేవారూ, దౌర్జన్యాలు చేసినవారూనా? ఇంతవరకు ఈ హత్యలగురించి విచారణలు జరగనేలేదు పైగా పేరుపడ్డ రౌడీ నాయకులు శాంతిసేన పేరుతో బొంబాయిలో ప్రత్యేక పైశాచాలను నిర్మించడానికి ప్రభుత్వం అనుమతించింది

పోలీ కూలీలమీద కోపంతో చేస్తేనేం, ఖరగ్‌పూర్ సమ్మెదారులు చేసినట్లు చెలివితిక్కు పని కాని కాన్సిల్లో, డార్జిలింగ్ లేయాకు తోటల్లో ఆ కాల్పులు ఎందుకు జరిగాయి? రేమన లైజేషన్‌కు వ్యతిరేకంగా శాంతియుత పోరాటంజరుగుతున్న నాగపూర్‌లోని ఒక మిల్లులో పనిచేస్తున్న రెండువేల మంది పనివారినీ, ఆడవాళ్లతోసహా జైలులో ఎందుకు పెట్టారు?

సమ్మెలను శాంతంగా జరుపుకొనడంతోపాటు, రౌడీలు, పోలీసులు మొదలయినవారి చేతులనుంచి తమ నాయకుల్ని శాంతియుతంగా కాపాడుకొనే ప్రయత్నాలనూ సమ్మిళితం చేసే విషయమై జనరల్ కౌన్సిల్ ఒక చిన్న ప్రకటన చేయాలి

కార్మిక సంఘాల ఐక్యత

కార్మిక సంఘాల ఐక్యతా సమస్యలూ శాంతి ఆశయంగా మాట్లాడడం ప్రారంభించాం కానవచ్చేటటి జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు నాయకులు ఆలోచిస్తామనీ, పరీక్షిస్తామనీ పెద్ద కబుర్లు చెప్పున్నా ఐక్యత విషయం ఆలోచించక తప్పడం లేదు హింద్ మజ్దూర్ సభవారు ఆ మాటలూ ఆడంలేదు అలా అంటున్నందుకు జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసును విమర్శిస్తున్నారుకూడా కాని కార్యాచరణలోకి వచ్చేసరికి ఈ మిత్రుల సంబంధాలు పెట్టుకోడమూ లేదు సహకారం చేయడమూలేదు

పార్టీసమస్యలు అలా వుంచండి ఐక్యత విషయంలో మన అందరి నిజాయితీ ఏమిటో పరీక్షించుకోడానికి ఒక చిన్న సూత్రంచెప్తాను రోజువారీ కార్యక్రమాలలోనూ, కార్యవర్గాల ఎన్నికలలోనూ తమ సంఘాలలోని సభ్యులకు ఇష్టంఅయితే అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు కార్యకర్తల్ని ఎన్నుకొనే అవకాశం కలిగించమని హింద్ మజ్దూర్ సభ, జాతీయ ట్రేడుయూనియన్ కాంగ్రెస్, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌వారిని కోరుతున్నాను అటువంటి అవకాశం ఆసంఘాలవారికి అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కలిగిస్తుంది

సంఘాలలో కాంగ్రెసువారికి మెజారిటీ లేప్పుడు వారిని చీల్చి పోటీసంఘాలు పెడతారని అందరూ ఎరుగుదురు సీ సెంట్ ఫెడరేషన్‌లో జరుగుతున్నది దీనికి రక్షణపరిశ్రమల పని వారి సంఘాలలోనూ, బ్యాంకు ఉద్యోగుల సంఘాలలోనూ వారు ఆ పనిచేయాలని ప్రయత్నిస్తున్నారు ఎందుకీవిచ్ఛిన్నత? ఈ ఐక్యసంఘాలు ఏరాజకీయాలను అనుసరించవు అక్కడ అన్ని రాజకీయ ధోరణులవారూపరస్పరాంగీకారములయిన పద్ధతులలో పని చేస్తారు అభిప్రాయభేదాలు వచ్చినప్పుడు కార్యకర్తలలోనూ, సర్వసభ్య సమావేశాలలోనూ చర్చించి అధిక సంఖ్యాకుల ఇష్టాలకు కట్టుబడి వుంటాం దీనికి జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు కలిగిస్తుంది

మన తక్షణ కర్తవ్యాలు

బూర్జువా ఆర్థిక, రాజకీయ విషయాల సిద్ధాంతాలవగాహన మీదనే పరిస్థితులను సక్రమంగా అంచనా వేయడంలో పొరపాట్లు జరుగుతుంటాయి. శాస్త్రీయవగాహన అనే పేరుతో కొందరు ఈ విధంగా వాదిస్తున్నారు

ప్రపంచంలో పెట్టుబడిదారీవిధానం దుర్దశలోపడింది వాస్తవికి రోజురోజుకీ దిగజారుతూ నేవుంటుంది అందుచేత శిథిలావస్థలో వున్న పెట్టుబడిదారీ విధానంక్రింద కార్మిక వర్గంలో ఎవ్వరిపరిస్థితీ బాగుపడడం వుండదు జీతాలు కోతల్న్నా, బస్తరపుళ్ళన్నా నిత్యమూ ఎదుర్కోవలసి వుంటుంది ఎవ్వడేనా జీతాలు పెరగడం అంటూ వున్నా, అదో యాదృచ్ఛిక ఘటనో, కర్చు కప్పేటందుకు ఒక ఉపాయమో మాత్రమే అయి వుంటుంది అందుచేత సమస్త దేశం అనేదాని కక్కడ అవకాశం వుండదు ఏమంటే ఆ పరిస్థితులలో ఒప్పందం అంటే పనివారిని మోసగించడానికీ, వారిమీద దెబ్బ తీయడానికీ అంగీకరించడం అన్నమాట వర్గపాలకవ్యవస్థ సిద్ధాంతంమీద ఆధారపడి వుండే బూర్జువా కార్మిక సంఘాలు పెట్టుబడిదారీవిధానాన్ని కాపాడ్డంకోసమే పనిచేస్తాయి అందుచేత అవి సులువుగా ఒడంబడికలుచేసేసుకొంటాయి కాని విప్లవకర కార్మిక సంఘాలు అల్లా చేయవు జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులాగే బూర్జువా కార్మికసంస్థలు ఎప్పుడూ పోరాటం చేయలేవు నిజమైన లాభాల్ని కలిగించవు అందుచేత వారితో ఐక్యత కార్యాచరణకోసం దూరవారి గుట్టు బట్టబయలు చెయ్యడం కోసమే ఈమాదిరి వాదనల ఫలితమే మన కార్మిక సంఘాల నాయకులు కొందరు అనుసరిస్తున్న ఒంటెత్తు ధోరణులకు కారణం అయితే అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసులో హెచ్చుతుంది అభిప్రాయం మాత్రం ఇదివాదు

అయినా విజయాలూ సాధించాము ఉత్పత్తిని హెచ్చుచేయడం ద్వారా నైతేనేం యుద్ధకాలనాటి జీతాల కోతను తొలగించాము బొంబాయిలో ఏ జౌళికార్మికుణ్ణయినా అడగండి, పోరాడి, విజయాలు పొందామంటాడు లేయాకు కార్మికుణ్ణి అడిగినా అంతే

అందుచేత మన కార్మిక సంఘ కార్యకర్తలకి పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థగురించీ, శిథిలం అయిపోతున్న పెట్టుబడిదారీ విధానంలోనే ఏమిటో దేశపరిస్థితులకు దానిని అనుకర్తించ చేయడం ఎల్లాగో బోధించాలి

రెండో పంచవర్ష ప్రణాళిక భారతదేశంలో పెట్టుబడిదారీ విధానాన్ని ఎల్లా నిర్మించుకు వస్తూందో, ఆ ప్రణాళిక విజయం పొందిస్తే పెట్టుబడిదారీ విధానమేగాక, ప్రజ కూడా ఎల్లా లాభపడతారో ప్రజలకు తెలియచెప్పాలి

కార్మిక సంఘాల కార్యక్రమాలలోనూ, సమిష్టి రాయబారాలలోనూ ఇతరులను నిరాకరించేధోరణిని వదలి, ఏ పరిక్రమ కా పరిక్రమగా పరిస్థితులను పరిగ్గా అంచనా వేసుకోవాలి

రాజకీయ భావైక్యత వుంటేనేతప్ప కార్మిక సంఘాల ఐక్యత సాధ్యం కాదు కార్మికుల ఐక్యతకు సమ్మతించడంలేదు వారికి పూర్తిపెత్తనం వారి కార్మిక సంఘాలలో కాంగ్రెసు అధికారవర్గం వారి నాయకత్వం అవిచ్ఛిన్నంగా వుండాలంటారు రైల్వే కార్మిక సంఘాల ఐక్యతసందర్భంలో వారు చూపుతున్న ధోరణి దీనికి నిదర్శనం

సర్వసభ్య సమావేశంలో వారి సభ్యులే వారి మాటలు వినవప్పుడు వారు పోటీసంఘాల్ని పెట్టడమూ, పోలీసుల నుపయోగించి కార్మిక ప్రజానీకాన్ని వారి సంఘాలను తమ చేతిలోనే వుంచుకోగలుగుతుంటారు ప్రయత్నిస్తున్నారు బరస్ పూర్ యూనియన్ ఘటనలూ, రైల్వేబోర్డు వారి సహకారంతో రైల్వేలలో వారు వేస్తున్న ఎత్తులూ, మిధియాపూర్‌లో టాటా కెమికల్స్ సంస్థలో వారు చెనకచేసిన పనులూ దీనికి ప్రత్యక్ష నిదర్శనాలు ఎవరు తమ నిజాయితీని నిరూపించాలో దీనివలనే తెలుస్తూంది

ప్రజాతంత్రమీద మమకారం గల విద్యావంతుల్నీ, పార్టీ నియంత్రణనుంచి స్వాతంత్ర్యాన్ని పరీక్షించేవారు వీరు!

మన తక్షణ కర్తవ్యాలు

బూర్జువా ఆర్థిక, రాజకీయ విషయాల సిద్ధాంతావగాహన మీదనే పరిస్థితులను సక్రమంగా అంచనా వేయడంలో పొరపాట్లు జరుగుతుంటాయి. శాస్త్రీయవగాహన అనే పేరుతో కొందరు ఈ విధంగా వాదిస్తున్నారు

ప్రపంచంలో పెట్టుబడిదారీవిధానం దుర్దశలోపడింది వాస్తవికి రోజురోజుకీ దిగజారుతూ నేవుంటుంది అందుచేత శిథిలావస్థలో వున్న పెట్టుబడిదారీ విధానంక్రింద కార్మిక వర్గంలో ఎవ్వరిపరిస్థితీ బాగుపడడం వుండదు జీతాలు కోతల్న్నా, బస్తరపుళ్ళన్నా నిత్యమూ ఎదుర్కోవలసి వుంటుంది ఎవ్వడేనా జీతాలు పెరగడం అంటూ వున్నా, అదో యాదృచ్ఛిక ఘటనో, కర్చు కప్పేటందుకు ఒక ఉపాయమో మాత్రమే అయి వుంటుంది అందుచేత సమస్త దేశం అనేదాని కక్కడ అవకాశం వుండదు ఏమంటే ఆ పరిస్థితులలో ఒప్పందం అంటే పనివారిని మోసగించడానికీ, వారిమీద దెబ్బ తీయడానికీ అంగీకరించడం అన్నమాట వర్గపాలకవ్యవస్థ సిద్ధాంతంమీద ఆధారపడి వుండే బూర్జువా కార్మిక సంఘాలు పెట్టుబడిదారీవిధానాన్ని కాపాడ్డంకోసమే పనిచేస్తాయి అందుచేత అవి సులువుగా ఒడంబడికలుచేసేసుకొంటాయి కాని విప్లవకర కార్మిక సంఘాలు అల్లా చేయవు జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులాగే బూర్జువా కార్మికసంస్థలు ఎప్పుడూ పోరాటం చేయలేవు నిజమైన లాభాల్ని కలిగించవు అందుచేత వారితో ఐక్యత కార్యాచరణకోసం దూరవారి గుట్టు బట్టబయలు చెయ్యడం కోసమే ఈమాదిరి వాదనల ఫలితమే మన కార్మిక సంఘాల నాయకులు కొందరు అనుసరిస్తున్న ఒంటెత్తు ధోరణులకు కారణం అయితే అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసులో హెచ్చుతుంది అభిప్రాయం మాత్రం ఇదివాదు

అయినా విజయాలూ సాధించాము ఉత్పత్తిని హెచ్చుచేయడం ద్వారా నైతేనేం యుద్ధకాలనాటి జీతాల కోతను తొలగించాము బొంబాయిలో ఏ జౌళికార్మికుణ్ణయినా అడగండి, పోరాడి, విజయాలు పొందామంటాడు లేయాకు కార్మికుణ్ణి అడిగినా అంతే

అందుచేత మన కార్మిక సంఘ కార్యకర్తలకి పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థగురించీ, శిథిలం అయిపోతున్న పెట్టుబడిదారీ విధానంలోనే ఏమిటో దేశపరిస్థితులకు దానిని అనుకర్తించ చేయడం ఎల్లాగో బోధించాలి

రెండో పంచవర్ష ప్రణాళిక భారతదేశంలో పెట్టుబడిదారీ విధానాన్ని ఎల్లా నిర్మించుకు వస్తూందో, ఆ ప్రణాళిక విజయం పొందిస్తే పెట్టుబడిదారీ విధానమేగాక, ప్రజ కూడా ఎల్లా లాభపడతారో ప్రజలకు తెలియచెప్పాలి

కార్మిక సంఘాల కార్యక్రమాలలోనూ, సమిష్టి రాయబారాలలోనూ ఇతరులను నిరాకరించేధోరణిని వదలి, ఏ పరిక్రమ కా పరిక్రమగా పరిస్థితులను పరిగ్గా అంచనా వేసుకోవాలి

రాజకీయ భావైక్యత వుంటేనేతప్ప కార్మిక సంఘాల ఐక్యత సాధ్యం కాదు కార్మికుల ఐక్యతకు సమ్మతించడంలేదు వారికి పూర్తిపెత్తనం వారి కార్మిక సంఘాలలో కాంగ్రెసు అధికారవర్గం వారి నాయకత్వం అవిచ్ఛిన్నంగా వుండాలంటారు రైల్వే కార్మిక సంఘాల ఐక్యతసందర్భంలో వారు చూపుతున్న ధోరణి దీనికి నిదర్శనం

సర్వసభ్య సమావేశంలో వారి సభ్యులే వారి మాటలు వినవప్పుడు వారు పోటీసంఘాల్ని పెట్టడమూ, పోలీసుల నుపయోగించి కార్మిక ప్రజానీకాన్ని వారి సంఘాలను తమ చేతిలోనే వుంచుకోగలుగుతుంటారు ప్రయత్నిస్తున్నారు బరస్ పూర్ యూనియన్ ఘటనలూ, రైల్వేబోర్డు వారి సహకారంతో రైల్వేలలో వారు వేస్తున్న ఎత్తులూ, మిధియాపూర్‌లో టాటా కెమికల్స్ సంస్థలో వారు చెనకచేసిన పనులూ దీనికి ప్రత్యక్ష నిదర్శనాలు ఎవరు తమ నిజాయితీని నిరూపించాలో దీనివలనే తెలుస్తూంది

ప్రజాతంత్రమీద మమకారం గల విద్యావంతుల్నీ, పార్టీ నియంత్రణనుంచి స్వాతంత్ర్యాన్ని పరీక్షించేవారు వీరు!

సినిమా

అడవులలో షూటింగు

ప్రభుత్వపు రిజర్వు అడవులలో చిత్రాలను షూట్ చేయదలచుకొంటే రోజుకి వంద రూపాయలు చొప్పున నిర్మాతలు ప్రభుత్వానికి చెల్లించవలసి యుంటుందట

భారతదేశంలో సినిమా పరికరాల ఉత్పత్తికి ఏర్పాట్లు

బొంబాయి ప్రభుత్వం ద్వితీయ పంచవర్ష ప్రణాళికక్రింద ప్రొజెక్టర్లు, కెమారాలు, ఇతర సినిమా పరికరాలను తయారు చేయటానికి ఒక పథకాన్ని తయారు చేయమని పారిశ్రామిక డైరక్టర్‌ను ఆదేశించింది

ఇండోనేషియాలో భారతీయ చలన చిత్రోత్సవం

ఇండోనేషియా ముఖ్యపట్టణం జకార్తా ద్వితీయ శతవార్షిక జన్మదినోత్సవ సందర్భంలో భారతీయ చలన చిత్రోత్సవం ఏర్పాటు చేయవలసిందిగా ఇండోనేషియా ప్రభుత్వం భారతీయ ఫిలిమ్ పారిశ్రామికులను కోరింది

సినిమా పనివారల జీవిత పరిస్థితులను గురించి విచారణ

బొంబాయి ప్రభుత్వం ఫిలిం పనివారల జీవిత పరిస్థితులను గురించి విచారణ చేయవలసిందిగా నిర్ణయించింది కార్మికశాఖ మంత్రి కార్యాలయం వారు

బాంబు ప్రేలింది

(3 వ పేజీ తరువాయి)

వినోదం, విజ్ఞానం
పొందండి
ఈ లోకంలో తుది
మనుష్య ప్రదర్శనాలు,
మరి కొంత కాలానికి
మనుష్యజాతి
మచ్చుకైనా కనుపించక పోవచ్చు

♦ ♦ ♦

స్వతంత్ర దినం
ప్రత్యేక కన్సెషన్
కాగ్లదాల టికెట్
రెండణాలకే
స్త్రీలకు పిల్లలకు
అందులో సగం మాత్రమే
(రండి చూడండి అంటూ కంట
బిగ్గరగా ప్రోగిస్తూ వుంటుంది)

పెద్ద గాడిద, తన నలుగురు పిల్లల తోనూ స్టేజిమధ్యకు వస్తుంది. జాబితా చెనుక క్యూ యింకా దీర్ఘంగానే వుంటుంది

గాడిదపిల్ల (తండ్రితో) స్వతంత్ర దినమేమిటిండీ నాన్నగారూ ?

పె గా పరిగా పదిసంవత్సరాల క్రితం మన జంతుకోటికి స్వతంత్రం వచ్చిందీవాడే మనపీ ప్రపంచాన్నంతా మనుషులు పాలించేవాళ్ళు ఆరోజుల్లో భూమి అంతా వచ్చి వచ్చగా యెలో బావుండేది వాళ్ళు రోజుల్లో యెంతో గొప్పగా బ్రతికారు ఈ భూమి కాలగుణాలన్ వాళ్లదే రాజ్యం

చి. గా (తొండరపడుతూ) మరి వాళ్లంతా యేమైపోయినట్లు ?

పె గా వాళ్లు తమలో తామే యుద్ధాలు చేసుకున్నారు చంపుకోవడంలో ఒకళ్ళను మించి పోవాలని మరొకళ్ళు పూనుకున్నారు భయంకరమైన ఆయుధాలు తయారు చేసుకున్నారు వాటిని విచ్చల విడిగా వాడుకున్నారు చివరకు హైడ్రోజన్ బాంబంటూ ఒకటి కనిపెట్టారు దానితో మానవలోకం కాస్తా మాడి మసిఅయి పూరుకుంది వాళ్ళతో పాటే మన జంతుకోటి కూడా ఇంచుమించు నాశనమైపోయింది

చి గా మరి మనమో?

పె గా - అదేసరిగా మనం పూహించలేకుండావున్నాం కచ్చితంగా ఇలాగే అయి వుంటుందని మన శాస్త్రవేత్తలంతా నిర్ధారణగా చెప్పలేకపోతున్నారు హిమాలయాల్లాంటి పెద్ద పెద్ద పర్వతాలున్నాయి గదూ ? వాటిలో యెక్కడో ఒక మూలన, ఆ మారణహోమానికి అందకుండా మన జాతిలో తండ్రులో కొద్దిమంది మిగిలిపోయి వుంటారు వాళ్ళసంతతి మనం—యీ మాటీమనుష్యులోకానికి బారసాలం నేడు మనమే యీ ప్రపంచాన్ని పాలిస్తున్నాం

చి * మనుషులంతా మాడి పోయారన్నారుకదండీ! మరి యీ ప్రదర్శనంలో వున్నవాళ్ళే మరి ?

పె గా యుద్ధంలో వాళ్లు విసిరిన ఆ పెద్దబాంబుల ప్రభావం, ఆ విష వాయువులు, ఆకాశమెత్తుగా లేచిన ఆ మంటలూ కొంత కాలానికి చల్లారాయి మానవుడు అమాంతంగా బ్రతికి పైకి వచ్చి విడిచిన పురోగతుల బతాళాన్ని ముందుకు తీసుకుపోయే బాధ్యత మన జంతుకోటిపై పడింది మన శాస్త్రవేత్తలు, పరిశోధకులు ప్రపంచమే తారాలించి యెక్కడో కొండ చరియల్లోనో, మరెక్కడో మిగిలిపోయిన మానవులనే ఈ అపురూపవస్తువులను కొన్నింటిని పట్టి తెచ్చారు. మీలాంటి చదువుకునే విద్యార్థులకు వినోదం, విజ్ఞానం కల్పించేటందుకు యీ ప్రదర్శనం యేర్పాటు చేశారు కేవలం వినోదం, విజ్ఞానమూ మాత్రమేకాదు వీళ్లు తమ కాలంలో అందుకున్న మహోన్నత జాగరితా శిఖరాన్నుండి ఒక్కసారి యెలా పతనమయ్యారో చూచి గుణపాఠాలు నేర్చుకునేందుకుకూడా

[బుకింగ్ ఆఫీసు ముందరికి చేరుకుంటూనువాళ్ళు పెద్దగాడిద టికెట్లు ఖరీదుచేస్తుంది కొంటుంటే కాస్తున్న కొండిముచ్చు మొత్తం రిటికెట్లు పెద్ద గాడిదకు అందిస్తూ ఒకే అటూ యిచ్చివస్తుంది ఓ య్యారంగా తోసి గాడిస్తుంది]

"బ్యాంకర్"

[ఆ పరివారం ప్రదర్శనశాలలోనికి ప్రవేశిస్తుంది ఎదురుగా యినుప కడ్డీలు చెనుక బ్యాకిపట్టిన మనిషి ఒకడు వెకిలిగా ప్రేక్షకులవంక చూస్తూ నిల్చొని వుంటాడు అతని శరీరం మీద మాసి చినిగిపోయిన ఒక బనీను ఖాకీ నిక్కర్ మాత్రం వుంటుని పొడుగాటి తన ముక్కుమీద జారిపోతున్న కండ్లద్దాలను ప్రతిసారీ సవరించుకుంటూ, మధ్యమధ్య బట్టతలను తూరికి జేబు రుమాలుతో తుడుచుకుంటూ, ఆ స్టాల్ ముందుకు వచ్చేవారికైపు చేయిజాపుతూ వుంటాడు అతని చెనుక ఒక పెద్దరటి పాలూ (కాలను) వుంది దాని లోతిట్టు రంగు రంగుల యెలక్ట్రిక్ దీపాలు అర్పుతుంటాయి

గాడిద తన పిల్లలతో ఆ స్టాల్ ముందుకేవచ్చి నిల్చుంటుంది]

బ్యాంకర్ ? త్వరగా, త్వరగా తీసుండి డబ్బు టైమ్ అయిపోతూ వుంది బోర్డు మీటింగ్‌కి టైమ్ మించి పోతూవుంది (తన ఎడమచేతి మణికట్టు చూచుకుంటాడు - అక్కడ తన చేతికింకా గడియారం వున్నదన్నట్టు)

చి గాడిద పిడికో బోర్డు మీటింగ్ అంటాడేమిటండి ?

పె గాడిద ఇతని కాలంలో పెద్ద వ్యాపారం వుండేది ఖండ ఖండాంతరాల్లో వ్యాపారం చేసేవాడు కోట్లకొలది డబ్బు పోగు చేశాడు ఆ డబ్బే అతన్ని దగా చెచ్చింది ఇప్పటికీ డబ్బంటే పడి చస్తాడు వీడే ఈలోకానికి కేటు తెచ్చాడు. తనదేశంలో వ్యాపారం యితగాడికి చాలిందికాదు ఇతర దేశాలమీదకు యెగబడ్డాడు వాళ్లేమో ప్రతిఘటించారు మీ పని పట్టా వుండండంటూ హైడ్రోజన్ బాంబులు తయారు చేయించడం మొదలెట్టాడు వాటికోసం తను సంపాదించినదంతా పెట్టుబడిపెట్టేడు తన లాంటి దురాశాపాతకుల్నే కొందర్ని వెంటచేసుకుని ఆ బాంబులు చేయడం కోసం ఒక కంపెనీ పెట్టాడు దానికో డైరెక్టర్ల బోర్డంటూ పెట్టి, తాను దాని కధ్యక్షుడయ్యాడు తనకూ, తన బోర్డు మెంబర్లకూడా కాకుండా కొండల్లో ఒక్కాకారం యేర్పాటు చేసుకొని, ఈ మారణహోమమంతా జరిపించాడు మొన్న మొన్నటి వరకూ పిడక్కుదే వుంటే, మన ఖడ్గమృగం వాళ్లస్కాట్ దళం వెళ్లి లాక్కొచ్చి యిక్కడ అప్పజెప్పింది

గా పిల్లలు (చెవులు తమ తమ లాడిస్తూ చప్పట్లు చరుస్తు) భలే పని చేశారు మనవాళ్లు శెభవని

బ్యాంకర్ (విసుక్కుంటాడు కోపంగా) ఏయ్ గాడిదా! చెప్పేది నీకు కాదూ? బైమ్ మించిపోతూవుందన్నాను కదా ? (చెయ్యిజాపుతాడు పెద్దగాడిద ఒక బంగారం కణికతీసి బ్యాంకర్ తలపైగా పరాశాలలోనికి విసురుతుంది అతను ఆదరాబాదరా కండ్లకోడు తీసి గట్టిగా పెట్టి, నిశ్చలోకి చూడాడు బంగారపు కణిక పట్టుకొని గంతులేసుకుంటూ మనుపటిస్థానంలోనే వచ్చి నిల్చుంటాడు)

బ్యాంకర్ బంగారం, బంగారం (కణికను ముద్దుపెట్టుకుంటాడు) భలే కాలుంది (గంతులేస్తుంటాడు సంతోషం పట్టలేక)

చి గాడిద ఎందుకిచ్చాడు ?

పె గాడిద అతగాడికి కాకలసినంత డబ్బుబంగారం దానికోసం అతనేపని గా ఆ నిశ్చ పాపుశాలలో ముణుగుతూ తేలుతూ వుంటాడు ప్రొద్దస్తమానం మూసి పాయంత్రాలాల్లా యేళ్ళై, అరవైకిలోలు సంపాదిస్తాడాదివిధంగా ఇరవై రాత్రి అతనా నిద్రపుండడు వాటిని ముందు పెట్టుకుని లెక్కపేసుకుంటూ, కూడుకూ, తీసివేస్తూ కడిపేస్తాడు. ప్రొద్దుటే ప్రదర్శనశాల యజమానివచ్చి ఆ డబ్బుకాస్తా లాగేస్తాడు

చి గాడిద వీడు యేడవడమూ మరి !

పె గాడిద అందుకని వాళ్లో చిన్న ఇట్కా కనిపెట్టారుకదే యేడవకుండా డబ్బంతా పోగుచేసి "నీ అక్కౌంట్‌లోకి జమ కట్టిస్తాను భద్రపడబోతుంటూ" ఓదారుస్తాడు రకిదుకుంటూ వ్రాసిఇస్తుంటాడు ఆ కాగితాలన్నీ ఓపాలున భద్రంగా పెట్టుకుని సంతోషపడుకుంటూ డీ బుద్ధిమంతుడు

చి. గా ఎప్పటికేనా, యితగాడి కేమిటి వాటివుపయోగం ?

పె గా ఈ మానవుడి జీవిత సర్వస్వం ఆ కాగితపు ముక్కలేమరి మిగిలిన వీళ్లజాతిశాస్త్ర అంతరించిన అనంతరం అదే వీళ్ల చరిత్ర ఆధారం మానవుడీ కాగితపు కుంపుల కోసమే జీవించాడు వాటిని సంపాదించాడు వాటికోసమే చివరంటా యుద్ధాలు చేసి, కాపురూపాల్లేకుండా పోయాడని మనమందు తరాలవాళ్లు చరిత్రలో వ్రాస్తారు.

"కవి"

[ఆ ప్రక్కనేవున్న మరో ఆవరణ ఎత్తుగా, యేపుగా పెరిగిన ఓ పండ్ల చెట్టుక్రింద కవి. చేతిలో "ప్రియురాలు" అనే ఓ గ్రంథం కవి చేత పట్టుకున్నవాడే సుందరపు మొహం, పెద్ద పెద్ద నల్లనికండ్లూ, పెరిగినజుట్టూ అతనిది గొంతెత్తి కవితాగానం ధోరణిలో గ్రంథం తెరచి చదువుకూ వుంటాడు]

పె గా పొడుగు పట్టిపొగరుబోతులు రకం అంతా సర్వనాశనమైపోతే, యేమీ మారలేదంటూ పాటలుపాడుకున్నాడు.

చి గా ఈ బుద్ధిమంతుడు దెకరు కాస్తూ.

పె. గా కవి తన ప్రియురాలి గురించి పాడుకుంటున్నాడు

చి. గా ఎక్కడున్నదట ఆమె?

పె గా ఇంకెక్కడ వుంటుంది? హైడ్రోజన్ బాంబు కాసుకైపోయాం దానాదే

చి గా ఆమెను కాపాడటానికి తగేమి చేసినట్టు ?

పె గా మొదట అణుబాంబు వచ్చింది అటు చెనుక హైడ్రోజన్ బాంబు అవతరించింది. ఆరోజుల్లోనూ వాళ్ళజాతిలో కొందరు బుద్ధిమంతులేకపోలేదు వాళ్ళంతా కూడబలుక్కొని యీ బాంబులు మన కొద్దు బాబూ, కట్టగట్టి యెక్కడ నన్నా పారేసి పద్దాంపదండంటూ ఒక మహా జన ప్రాణుకొచ్చా రీయన పద్దతు వీరూ సంకల్పం పెట్టబయ్యా అన్నారీయనతో అదే పాటితో కాకేమిటి పని? ప్రియురాలి గురించి పాటలు ప్రాస్తాను, అమృతం త్రాగుతాను, సరాసరంలో తేలిపోతాను అంటూ వాళ్లని తిరగ్గొట్టాడీయన

(కవి "పాసరాల పంచాంగ" అంటూ దీర్ఘాలు తీస్తుంటాడు)

చి. గా ఏదో పొగడాల అంటూ చేమిటింకా ? అది మాత్రం తగలడి పోలేదూ?

పె గా పొగడాల కాలి, మాలి కాలగర్భంలో యేనాడో కలిసి పోయింది. పొగడాలతోపాటే పాలి పోయింది పొగ పాత్ర పోయింది ఈ స్వార్థంతోనైనా వాటిని కాపాడే టందుకాయన చేసింది కించిత్తేలేదు

చి గా మరి ప్రేమ ప్రేమ అంటూ యేదో కంట తడిపెడ్తా డెందుకో ?

పె గా ఆ ప్రేమ యేమిటో మన జంతులోకాని కింతవరకూ అర్థం కాకుండా వుంది ఇరవై చాలా గొప్పకవి భావుకుడు అద్భుతంగా వ్రాశాడు కూడాను తీరచు కుంటే మానవజాతికి కలకనున్న మహా ప్రమాదం గురించి హెచ్చరించి కలిగే జాడే తన కావ్యాన్ని చాలాగా, తన కలాన్ని కత్తిగా మార్చి తన ప్రియురాలికోసం, కాత్రకోసం, పొగడకోసం తన జాతికోసమే పోరాడగలిగేవాడే కాని రుద్రమూర్చిన్నాడు జీవితం ఆగం దిస్తూనే పుండిపోయింది అందుకు పట్టించుకోకుండా మృత్యు దేవత వారాధిస్తూ కూర్చున్నాడు

రెం గా పేత్త (మొదటివాని చెవులో యేదో చెబుతాడు)

మొ గా పేత్త అద్భుతం, అపూర్వం ఏదీ నీ చెయ్యి (చెయ్యి జాపుతాడు ఇద్దరూ గట్టిగా కరచాలనం చేస్తారు)

మొ గా పేత్త ఒక్క చిన్న ప్లాంట్ మాత్రం చాలు. అదీ కాదు ఆసియా, ఆఫ్రికా, అమెరికా, అంటార్టికాఖండఖండాంతరాలు ఒక్క నిమిషంలో మటుమాయం చేయొచ్చు

రెం గా పేత్త (ఉత్సాహంతో లేచి నిల్చుని పుపయ్యాన ధోరణిలో) ఒక చిన్న ప్లాంట్ పదికంటల స్వల్ప వ్యవధిలో ఒక ఖండాన్నంతటినీ ఆవరించిన ప్రాణవాయువును, బొగ్గు పులుసుగాలిగా మార్చేస్తుంది అంటే 5×10=50 కంటల్లో మొత్తం అయిదు ఖండాలు బొగ్గుపులుసు గాలితోనిండి పోతాయి ప్రాణవాయువు లేకుండా మనిషి బ్రతకడమంటూ వుండదు ఒక్క మనిషేకాదు, యేజంతువూ బ్రతుకదు

మొదటి శాస్త్రవేత్త మొత్తం నిర్మాణానికి అయ్యే ఖర్చు పదిలక్షలు మాత్రమే

రెం గా పేత్త (ఒకేసారి నీరు కారిపోయి) అబ్బే, యిది మరీ కాదు చౌక అయిపోయింది. వాళ్లు నూటికి 15 మించి రాయల్టీ యిచ్చి చాదు గదా మనకేం గిట్టుబాటు కాదిది

హైడ్రోజన్ బాంబేయం

(ఇద్దరూ తలలు పట్టుకుని ఆలోచనలో పడతారు).

రాజకీయ వేత్తలు

[ఇనుప సలాకులచెనుక ఒక పెద్ద సుందరనిబల్ల చుట్టూ కుర్చీలు వేసుకొని ఏ బి సీ డి ఇ మొత్తం ఓ ఇరవై మంది రాజకీయవేత్తలు సమాలోచిస్తూ వుంటారు

వీళ్లకు కొద్ది ఎడంగా టెలిఫోను సంత్రంముందు ఒక వుద్యోగి ప్రతిసారి ఫోన్ యెత్తుతూ, దించుతూ కూడావుడిగా వుంటాడు]

ఏ దేశప్రతినిధి మాదగ్గిర ఆటం బాంబువుంది

బి ప్ర మేమూ హైడ్రోజన్ బాంబు కనిపెట్టాము

సి ప్ర దానికి మించిన సైట్రోజన్ బాంబు మాకూ వుంది

అధ్యక్షులు ఆర్డర్! ఆర్డర్!! (అంటూ గంటకొట్టి మోగిస్తాడు) ప్రపంచ యుద్ధంఅప్పుడే ప్రారంభమైయిందనే విషయం కాకుండకి తి రి గి ఒకసారి గుర్తుచేస్తున్నా ప్రపంచం పలు మూలా యుద్ధజ్వాలలప్పుడే వ్యాపించాయి వాటి నార్పడం యెలా, యిక మనముందున్న తక్షణ సమస్య

ఎ ప్రతినిధి అధ్యక్షా! ముందు సలీ యుద్ధాన్ని ప్రారంభించిన దెవరో తేల్చనికి

బి ప్రతినిధి అవినయం మెప్పుడో తేలిపోయింది మీరే దుర్మార్గపు ప్రారంభించినది

ఎ ప్రతినిధి మేమా? మీరే యుద్ధానికి కారకులు

బి ప్రతినిధి మానవజాతికి ద్రోహం తలపెట్టారు రాక్షసులు. శాంతికులు

ఎ ప్రతినిధి ప్రజాస్వామ్యాన్ని భూనేపేని (పిడికిలిబిగించి మాట పెకలక బి. ప్రతినిధిమీదికి యెగబడతాడు ఇతర దేశాల ప్రతినిధులు వాళ్లను విడిపించడానికి ప్రయత్నిస్తుంటారు)

(ప్రేక్షకుల స్థానంలో)

చిన్న గాడిద యుద్ధమేకాడో ముగిసిందికదా? వీళ్లింకా యేమిటి చర్చిస్తున్నారు ?

పె గాడిద కాకర్ణ నగరం కమీపంలోని భూగర్భగృహంనుంచి మనవళ్ళు పట్టితెచ్చారు వీళ్లను ప్రపంచమంతా ధర్మీపటలమయిందా వీళ్లింకా సభ చేస్తూనే వున్నారు

[అతి కష్టమీద మిగతా దేశాల ప్రతినిధులు ఏ బి దేశాల ప్రతి ధుర్మి విడిపించారు సభ తిరిగి ప్రారంభమైంది]

సి దేశ ప్రతినిధి అధ్యక్షా! మా దేశానికి యుద్ధాన్ని అపుపయడానికి ముందు అసలు యుద్ధం ప్రారంభమవడానికి కారకు లెవరని తేల్చేటందుకు ఒక రాయల్ కమిషన్ నియమించాలని నా సూచన

డి దేశ ప్రతినిధి అందుకు మేము గట్టిగా అభ్యంతరం తెల్పుతాం తటస్థ రాజ్యాలు జి సి కా హెచ్ యు ఓ లలో ఒక్క పుపకమిటి నియమిస్తే సరిపోతుందని మా అభిప్రాయం

(టెలిఫోన్ నుందు కూర్చున్న వ్యక్తి గాభరాగా లేచి సుంద్ర బల్లను సమీపిస్తాడు

వ్యక్తి భ పట్టణం బుగ్గయి పోయింది

సి దేశ ప్రతినిధి కానీయండి!

వ్యక్తి అ మె రి కా ఖండంలో 50 సకరాలు, యూరోప్‌లో 80, ఆసియాలో యించుమించు అన్ని పట్టణాలు దగ్ధమైపోయాయని వార్త లొస్తున్నాయి. మీరంతా త్వరగా ఓ నిర్ణయానికి వచ్చి . .

సి దేశ ప్రతినిధి (విసుగ్గా) ఏమిటోయ్ సుధ్యవసి గోల నోరు మూసుకొని నీపని చూచుకోక.

ఇ దేశ ప్రతినిధి డి రాజ్యం ప్రతినిధి ప్రతిపాదనను ఆమోదించడం అసంభవం ఆ రాజ్యాలు ఆకు చాలా చిన్నవి వెనకబడినవి, ఆకేళాల్లో చదువుకున్న వాళ్ల సంఖ్య నూటికి రెండువంకలేశాం లేదు.

వ్యక్తి (తిరిగి దోర్యం కర్గించుకొని) నూటికి తొంబైమంది చదువుకున్న వాళ్లున్న దేశాలే నాశనమవుతూ వున్నాయి ఏ ఒక్కటీ మిగలడం లేదు త్వరపడండి ఆఫ్రికా అడవులకు అగ్నిజ్వాలలు వ్యాపించాయి శాంతి మహాసముద్రం నీరు సగం అప్పుడే యింకి ఆవిరిగా మారి పోయింది

బి. దేశ ప్రతినిధి అధ్యక్షా! వీళ్లకి అదుపులో పెట్టించండి సభా కార్యక్రమం జరగకుండా అల్లరి పెడ్తున్నాడు

ఎ. దేశ ప్రతినిధి (వ్యక్తితో) నీకే రాజ్యానికి ప్రతినిధివోయ ?

వ్యక్తి నేను మానవులందరి తరపునా మాట్లాడుతున్నాను తొలిగానికి శాంతిభిక్ష పెట్టండని మిమ్ముల వందరినీ వేడుకొంటున్నాను

సి దేశ ప్రతినిధి ట్రూమన్ వత్తిపెత్తినాగుడు నీ కవిత్వం కట్టిపెట్టి ముందు బైటకుపడు .

ఇ ప్రతినిధి (పక్కకొని నిల్చుంటాడు)

అధ్యక్షా! ప్రతినిధులారా! నేడు మనముందున్న సమస్య చాలా గంభీరమైనట్టిది యుద్ధమా, శాంతియా మన ముందా శాంతికే కోరుకుంటాం అందుకు కారణం, మనకుంతా బాధ్యత గల్గిన రాజ్యాలకు బాధ్యత గల్గిన ప్రతినిధులం కావడమే అయితే మన పరిస్థితి మాత్రం అచ్చంగా షేక్స్పియర్ మహాకవి చెప్పినట్లు టు బి,ఆర్ నాట్ టుబి (To be or not to be) చాలా చిక్కున పడిందని చెప్పక తప్పదు

వ్యక్తి ఇంకెక్కడి షేక్స్పియర్? ఉత్తరధృవం మంచుపర్వతాలు అవిరై పోతున్నాయని వార్త లొస్తుంటే

ఇ ప్రతినిధి టుబిఆర్ నాట్ టు బి మన సమస్య అచ్చం అలాగే వుందంటాను ఆ చిక్కువిడిపోతే ప్రపంచంలో శాంతి దానంతటదే యేర్పడుతుందని నా గట్టి విశ్వాసం

ఎ బి దేశాల ప్రతినిధులు టుబి ఆర్ నాట్ టుబి అంటూ నోట్లో వ్రేళ్లేసుకుని దీర్ఘంగా ఆలోచిస్తూ వుంటారు)

వ్యక్తి మీ రక్కడ కోట్లాట ప్రదర్శిస్తున్నారు అక్కడ ఆంతా పూర్తి కాకపోవచ్చునట్లుంది ప్రపంచమంతా ఒక్కసారి మాటుమణిగినట్లుంది (టెలిఫోన్ క్రింద పెట్టేస్తాడు తిలు చేతులుమధ్య పట్టుకుని గిలగిలలాడుకొంటాడు)

డి. ప్రతినిధి (గట్టిగా) టు బి ఆర్ నాట్ టు బి అదే తెగ డా వుంది

(పెద్ద గాడిద చిగరటిండి వద్దకు మెందకెట్టింది ఆ కోలాహలంలో కింపిపోయింది. [దీర్ఘంగా నిట్టూర్పు తుంది]

(విషాదంగా తెర జారుతుంది)

ముగింపు

తెరలేస్తుంది, భూమి అక్షంమీద తిరుగుతూ వుంది నక్షత్రాలు చీకట్లో మెరుస్తున్నాయి మానవుని మొదటి నీడలు తెరమీద ప్రేక్షకులకైపు వస్తుంది నిశ్చలంగా నిలుచుండి వున్నాడు

కొన్ని నిముషాలు నిశ్శబ్దం తరువాత ఆకాశవాణి విన్పిస్తుంది

కాసీ,
మానవుడు మరణించలేదు,
మరణించడు సూదా
ఈ లోకపు జాడుడతడు
అమరుడతడు.

ఇదే మిన్న
ఇదే మన్న
అదే ప్రపంచం
అదే పోరాటం
పట్టు పరువులూ
పట్టు పుట్టాలు అదే

♦ ♦ ♦

తోయలక్ష్మి కంఠమెత్తి
గానంచేస్తూనే వున్నది.

♦ ♦ ♦

అమాయక ముగ్ధ
కళుకు ముఖంలో భావి
స్వర్గాన్ని దర్శిస్తూ వుంది
మాతృమూర్తి

కాలం - కన్నతల్లి
చరిత్ర - డోలిక
కళలు - సుందరస్వప్నం
స్వర్గం - అస్వప్నం
ప్రక్కనే పరకంపూచా...
నూటిగా ప్రశ్నిస్తున్నా
నీకేకల మానవుడా ?

నా పోరదుడా !

ఏ స్వప్నం నీది, నీకే
స్వప్నం !
నీకే నిర్వాణం
కుటి నిర్వాణం

(ఆకాశవాణి చివరి కాకాలు విన్పించే సమయానికి అంతవరకు స్థాణువులా వున్న మానవాకారంలో కదలిక వస్తుంది. ప్రేక్షకులకైపు తిరిగి నెమ్మదిగా స్టేజిమధ్యకు కదుల్తుంది అతని మొహం, శరీరం అంతా నీలి రంగు మసుగు పేరుకుంది ఆ మసుగు పైన పెద్ద ప్రశ్నార్థక చిహ్నం (?) అతను స్టేజిమధ్యకు వచ్చి రెండు చేతులు ప్రేక్షకులకైపు జారుతాడు ఒక చేతిలో భయంకరమైన హైడ్రోజన్ బాంబు, మరో చేతిలో శాంతి కపోతం)

[శే.]

పదిహేను గాస్త్రి ప్రభుత్వాలు కొత్తగా మనకా అను పేరుపెట్టుకున్నట్లు ప్రకటించాయి వీటి మొత్తం 64 కోట్లుంటుంది

ప్రచురణ కర్తలకూ .
గ్రంథ విక్రేతలకూ ...
డిస్ట్రిబ్యూటర్లకూ .

మీ వ్యాపారాభివృద్ధికి అపూర్వమైన అవకాశం

దక్షిణ భారత గ్రంథ పరిశ్రమ సమితిలో సభ్యులుగా చేరండి మీ వ్యాపారం అపారంగా వృద్ధి చెందడానికి ఆ సభ్యత్వం మీకు తోడ్పడుతుంది సభ్యత్వం రుసుం చాలా స్వల్పం గ్రంథ పరిశ్రమకు చెందిన 300 మంది యిప్పటికే సభ్యత్వం కోసం దరఖాస్తు పెట్టుకొన్నారు. వివరాల కోసం నేడే వ్రాయండి

దక్షిణభారత గ్రంథపరిశ్రమ సమితి, తాత్కాలిక కమిటీ
3 పీచ్‌క్రాస్ రోడ్, : : మద్రాసు - 31.

రేడియోలలో...
పత్రికలలో.. ...
పదిమంది చేరినచోట .....

ఒక పేమాట

"సూయజ్‌కాల్వ, ఈజిప్టు"

బ్రిటిష్ యుద్ధనౌకలు మధ్యధరాప్రాంతానికి బయలుదేరాయన్నారు యుద్ధమేఘాలు అలుముకున్నాయా అని అనుమానించారు అంతా

సూయజ్ కాల్వ జాతీయం చేయడమేమిటి ? అసలిదారి దేవరి పులేమిటి ? ఈ విషయాలన్నీ తెలుసుకోవాలంటే చదవండి

ఈ జెట్ట

రచన కంభంపాటి సత్యనారాయణ

విశాలాంధ్ర ప్రచురణాలయం
బుక్కింగ్ పాలసీలు పోస్టు విజయవాడ 2



కృష్ణరోడ్ రెగ్యులేటరు నిర్మాణదృశ్యం — ఇంతవరకు నూటికి 60 వంతులు పని ముగిసింది.

చిన్నారిలోకం

చిన్నకథ

"చప్రాసీ!"

శ్రీ పురాణం

(గత సంచికతరువాయి)

వాడికి ఎంతో కోపం, కచ్చిందీ ఈ అక్కసుమ్మం తా ఎల్లా ఎవరి మీద వెళ్లుచ్చుకోవాలో, వాడికి సుష్టంగా తెలియటంలేదు. వాడి ఖాతీకేసి చూసుకుంటేనేగా వాడి ఆదర్శం తండ్రినుంచి సంప్రాప్తించిన సుగుణాల మాటను చంకనుబెట్టుకున్నాడు. తల్లి మనిలోకాల్లింది - వాడు రైలుకట్టపై పుచ్చుకుని పశ్చిమంగా ఎడ్డలో మిట మిటలాడేవో పెద్దపెద్ద తుంగల్ని చేసుకుంటూ 'వాడి స్నేహితుడ్ని' తలుచుకుంటూ నోట్లో పొగాకు పోతున్నాడు 'మున్నా' ఇంటి నిండా పొగల్ని వదిలి వాడు తల్లితో జగడ మాడాడు ఇంట్లోనిది కావాలంటే తనుఎంతో కాలంచేతుల్ని విదుచుకోలేనని తల్లి చెప్పుకుంది 'మున్నా' స్పష్టంగా చెప్పాడు ఇట్టం లేకపోతే నవుఖరీ అడిగినట్టు తల్లిదగ్గర డబ్బు చేసింది. నవుఖరీ అడగ్గానికి కడుపుమండి నడుచుకోలేదు బొట్టనని 'తల్లి నచ్చచెప్పింది' ఇప్పటికి ఎన్నో రోజులయినుండి కలో తండ్రిగారి తన సొదతెప్పు తుంగోమనుకు కరిగి పిల్లవాడ్ని దగ్గర అట్టేపెట్టుకుని తరిడి పెట్టి బట్టలుకొని - రుయంటేకి పనిచేసి పుచ్చుకుంటే ఇ పనిచేసుకుని పుచ్చుకుంటే 'మున్నా' అనుకున్నాడు చప్రాసీ రాబుదీను కొడుకుకు కూడా తేడాలేకుండా ఇంకా ఇంకా ఇంక

వ్యవసాయ సంస్కరణల చట్టం అమలు జరుపుటలో అవకతవకలు

హైద్రాబాద్ ప్రభుత్వం అరికట్టాలని ఖమ్మం జిల్లా కౌల్దార్ల మహాసభ విజ్ఞప్తి

ఖమ్మం, ఆగస్టు 10

వ్యవసాయ సంస్కరణల చట్టం అమలు జరుపుటలో జరుగుతూన్న అవకతవకలను హైద్రాబాద్ ప్రభుత్వం అరికట్టాలని కోరుతూ ఖమ్మం జిల్లా కౌల్దార్ల మహాసభ తీర్మానించింది

ఈ నెల 4 వ తేదీన ఇచ్చట జరిగిన మహాసభలో హైద్రాబాద్ కౌలుదారీ చట్టాన్ని గురించి ఈ క్రింది తీర్మానం ఆమోదించబడ్డది

తీర్మానం వివరాలు

హైద్రాబాదు ప్రభుత్వం వ్యవసాయ సంస్కరణల చట్టాన్ని రూపొందించి, ప్రయోగాత్మకంగా మొదట ఖమ్మం జిల్లాలో ప్రవేశపెట్టినందుకు మహాసభ తన హర్షాభినందనాలను ప్రకటిస్తున్నది

1955 నవంబరు 1 వ తేదీ నాటికి ప్రకటించబడినప్పటికీ ధృవ పత్రాలు యివ్వబడి భూమి ఖిజ్జాలోనికి కౌలుదార్లు 2 వేలమంది వరకు ఉన్నారు వారందరికీ భూమిపై ఖిజ్జాయిప్పించే బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది అందువల్ల దరఖాస్తుల ప్రమేయంలేకుండానే ప్రభుత్వం కౌల్దార్లకు ఖిజ్జా హక్కులు కల్పించాలి.

ప్రస్తుతం డిప్యూటీ కలెక్టరు వద్ద ఖిజ్జాకొరకు దరఖాస్తు పెట్టుకొని నెలలతరబడి తిరిగినా విచారణే దిక్కులేదు కాని భూస్వామి తహశీలుదారుల నుండి గత సంవత్సరం కాలే సేద్యం చేసినట్లుగా దాఖలా చూపించగానే వారికి సత్వరం పోలీసుసహాయం లభిస్తుంది కొత్తగా ప్రకటించబడ్డ భూభాగములకు గెంటివేస్తున్నారు. వెంటనే పోలీసుల జోక్యాన్ని ఆపి, రైతులకు ఖిజ్జా హక్కులు కలిపించాలి

సాధారణ కౌలుదార్లకు రక్షణ కల్పించే 37 (ఎ) సెక్షన్ విచారణ సక్రమంగా జరగలేదని, యీ విచారణ కేవలం ప్రభుత్వ ఆఫీసులలో మూసివేసి, భూస్వాముల ప్రభావంతోను, కొన్నిచోట్ల భూస్వాములే పటేలు, పట్వారీలుగా ఉన్న యీ ప్రభుత్వం పటేల్, పట్వారీల తరఫునచేసిన రికార్డులపైన ఆధారపడి విచారణజరపటంకౌల్దార్లకుతీరని అన్యాయము జరుగుతుందని భావిస్తున్నది అందువల్ల రైతాంగం ఎదుట విచారణ జరిపి వారి హక్కులను ధృవపరచాలి

ఈ వ్యవసాయ సంస్కరణలు సక్రమంగా అమలు చేయుటకు అవసరమైన సూచనలు, చట్టంలో కేవలమే మార్పులను గురించి జిల్లా రైతు సంఘం, కమ్యూనిస్టుపార్టీ పక్షాన ల్యాండ్ కమిషన్ సభ్యులు ఖమ్మం వచ్చినప్పుడు, రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీగులాం హైదరీ వచ్చిన సందర్భంలో, ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు వచ్చిన సమయము మెమొరాండంలు సమర్పించబడ్డాయి వానిపై ప్రజాసంఘాలు చేసిన ఏకీభవనూచనలనుకూడా యీ రోజువరకు అమలు చేయక భూస్వాములకే మేలు చేకూర్చే విధంగా ప్రవర్తిస్తున్న ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నది.

అంతేగాక ధృవపత్రాలు దొరికిన వారికి ఖిజ్జా యిప్పించే విషయంలో విచారణ ఆపుచేయటాన్ని మహాసభ తన తీవ్ర అసమ్మతిని తెలియపరుస్తూ, చట్టంలో అవసరమైన మార్పులు తీసుకొని వచ్చుటకు ప్రభుత్వం ముందుకు రావాలని, ఆచరణలో చట్టం అమలు జరుపుటలో జరుగుతున్న అవక తవకలను అరికట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది

మనజిల్లాలో ఇంత పెద్దఎత్తున వ్యవసాయ సంస్కరణలు అమలు జరుగుతున్న సందర్భంలో అధికారులు, భూస్వాముల అనుకూల ధోరణిని ప్రభుత్వ భూస్వామ్య పక్షపాత వైఖరిని మార్చి, కౌల్దారుకు అత్యధికంగా మేలు చేకూర్చేందుకు అన్ని రాజకీయపార్టీలు తమ రాజకీయ భేదాభిప్రాయాలను అవలపెట్టి ఐక్యంగాఉండి పనిచేయుటకు ముందుకు రావలసిందిగా కమ్యూనిస్టు, కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీలకు విజ్ఞప్తి చేస్తోంది

ఖమ్మంజిల్లా కౌల్దార్ల మహాసభ సందర్భంలో జరిగిన ఊరేగింపు

న్యాయం చేకూర్చేందుకు ప్రభుత్వం యీ క్రింది సూచనలను తక్షణం అమలు జరిగేట్లు చూడాలని కోరుతున్నది

38 (ఇ) సెక్షన్ ప్రకారం 24 వేలమంది కౌల్దార్లు ఒక లక్షా యిరవై వేల యకరాల భూమిపై ఖమ్మం జిల్లాలో పట్టాదార్లుగా ప్రకటించబడాల్సింది కాని 72 వేల యకరాల భూమిపై ఉన్న కేవలం పన్నెండు వేలమంది రక్షిత కౌలుదార్లను మాత్రమే ప్రభుత్వం పట్టాదార్లుగా ప్రకటించింది ఈ 12 వేలమందిలో 2 వేలమందికి సైగా భూమిపై ఖిజ్జా లేనివారు ఉన్నట్లు ప్రభుత్వ రికార్డులవల్ల బోధపడుతున్నది

వీటిలోకూడా అత్యధిక సంఖ్యాకులైన కౌల్దార్ల హక్కులను సవాలు చేస్తూ భూస్వాముల మురాఫాలు (అప్పీళ్ళు) చేసినవి ఉన్నాయి. ముఖ్యంగా భూస్వాములు మురాఫాలు వ్యవసాయ సంస్కరణలను నీరుగార్చేందుకే ఉద్దేశించి కాగితాలపై గ్రామములన్న విభాగాల నాధారం చేసుకొనే అప్పీళ్ళు వస్తున్నవి.

కౌలుదారీ చట్టం 1950 జూన్ 10వ తేదీనుండి అమలులోకి వచ్చింది చట్టం అమలులోకి వచ్చిన తర్వాత జరిగిన విభాగాలు చెల్లవని చట్టానికి శాసనం చేయబడినది స్పష్టంగా ప్రకటించాలి హిందూ న్యాయశాస్త్ర రీత్యా జరుగు విభాగాలను గురించి మేము యే వర్గ తీసుకోలేమనే పాలకమ ప్రభుత్వం చూపటం కౌల్దారులకు ఒకటేగా హక్కులు నిస్తూ, రెండో చేస్తూ లాక్కోవడమే అవుతుందని, అందువల్ల వ్యవసాయ సంస్కరణల ఆచరణలో భూస్వామివర్గానికి మహాసభ హెచ్చరిస్తున్నది

38(ఇ) సెక్షన్ క్రింద అంతిమలిస్టులు ప్రకటించిన తర్వాత ఎన్నకొనబడిన కౌలుసభ్యుల సహకారం సంపూర్ణం తీసుకోకుండా కేవలం అధికార వర్గం పైనే ఆధారపడింది ఇలాంటి పద్ధతి వ్యక్తిపెత్తి అన్ని రాజకీయ పార్టీల ప్రజాసంఘాల సహకారాన్ని తీసుకోవాలి.

ఈ వ్యవసాయ సంస్కరణలు సక్రమంగా అమలు చేయుటకు అవసరమైన సూచనలు, చట్టంలో కేవలమే మార్పులను గురించి జిల్లా రైతు సంఘం, కమ్యూనిస్టుపార్టీ పక్షాన ల్యాండ్ కమిషన్ సభ్యులు ఖమ్మం వచ్చినప్పుడు, రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీగులాం హైదరీ వచ్చిన సందర్భంలో, ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు వచ్చిన సమయము మెమొరాండంలు సమర్పించబడ్డాయి వానిపై ప్రజాసంఘాలు చేసిన ఏకీభవనూచనలనుకూడా యీ రోజువరకు అమలు చేయక భూస్వాములకే మేలు చేకూర్చే విధంగా ప్రవర్తిస్తున్న ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నది.

అంతేగాక ధృవపత్రాలు దొరికిన వారికి ఖిజ్జా యిప్పించే విషయంలో విచారణ ఆపుచేయటాన్ని మహాసభ తన తీవ్ర అసమ్మతిని తెలియపరుస్తూ, చట్టంలో అవసరమైన మార్పులు తీసుకొని వచ్చుటకు ప్రభుత్వం ముందుకు రావాలని, ఆచరణలో చట్టం అమలు జరుపుటలో జరుగుతున్న అవక తవకలను అరికట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది

మనజిల్లాలో ఇంత పెద్దఎత్తున వ్యవసాయ సంస్కరణలు అమలు జరుగుతున్న సందర్భంలో అధికారులు, భూస్వాముల అనుకూల ధోరణిని ప్రభుత్వ భూస్వామ్య పక్షపాత వైఖరిని మార్చి, కౌల్దారుకు అత్యధికంగా మేలు చేకూర్చేందుకు అన్ని రాజకీయపార్టీలు తమ రాజకీయ భేదాభిప్రాయాలను అవలపెట్టి ఐక్యంగాఉండి పనిచేయుటకు ముందుకు రావలసిందిగా కమ్యూనిస్టు, కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీలకు విజ్ఞప్తి చేస్తోంది

భూస్వామి దొంతి గోపాలరెడ్డిగారి దురాగతాలు

హైద్రాబాద్ శాసనసభలో వాయిదా తీర్మాన

హైద్రాబాద్, ఆగస్టు 8

మెదక్ జిల్లా భూస్వామి శ్రీ దొంతి గోపాలరెడ్డిగారు కౌల్దార్లపై జరుపుతున్న దురాగతాలను చర్చించాలని నేడు శాసనసభలో వ్రంటు సభ్యుడు శ్రీ గురవారెడ్డిగారు వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఆ తీర్మానంలో ఇలా వుంది :

ఇప్పటికి 20 సంవత్సరాలుగా భూములను సాగుచేసుకొంటున్న కౌల్దార్లను ఆ భూములనుండి వెళ్ళగొట్టడంకోసం శ్రీ దొంతి గోపాలరెడ్డి తేలాయిగారు శివంపేట గ్రామములో జారై 4 వ తేదీన 200 మంది తమ స్వంత సైనికులను పంపించారు కౌల్దార్లవద్ద వున్నట్టిన రసీదులు తగైరాలున్నందువల్ల తమ సీడ్లారు రైతులకు అనుకూలంగా పుత్తివపులు జారీచేసి పోలీసుసహాయం అర్థించారు

కాని ఆ తహసీల్దారే ఆ తర్వాత భూస్వామికి లొంగిపోయి రైతులకు అనుకూలంగా జారీచేసిన తొలి పుత్తివపును ఉపసంహరించుకొన్నారు దీన్ని పురస్కరించుకొని భూస్వామి 300 మంది స్వంత మనుష్యుల సమేతుతో ఆ భూములను ఆక్రమించుకొన్నారు తహసీల్దారు ఈ విషయంలో భూస్వామికి సమర్థిచ్చారు భూస్వామికి తహసీల్దార్ చట్టవిరుద్ధంగా సమర్థత ఇస్తూండడం వల్ల పరిస్థితులు విషమించే ప్రమాదంవుంది. ఈ వత్తాను చూసుకొని భూస్వామి కౌల్దార్లను హత్య చేసినా ఆశ్చర్యంలేదు అందువల్ల పరిస్థితి అదుపులోకి తేవడానికి ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలి"

తీర్మానంపై శ్రీ గురవారెడ్డిగారు ప్రసంగిస్తూ ఈ భూస్వామి దురాగతాలను ఇది మొదటి సంఘటనగా భావించరాదని అధికారులకు ఆయన దురాగతాలను గురించి ఎన్ని సమాచారాలు సంపూర్ణంగా అధికారులకు తెలిసినవని చెప్పారు

ముఖ్యమంత్రి తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ అసలు ఇందులో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టతగ్గ అత్యవసర విషయం ఏమీ లేదన్నారు ఆ సంఘటనమీద అధికారుల విచారణ జరిపిస్తున్నారని విచారణ ముగిసేవరకు ప్రస్తుతపరిస్థితి యథాతథంగా వుండాలని వుత్తర్వులు జారీచేశారని తగవులో ఏది చూస్తూడినా అది విచారణకు విఘాతం కలిగిస్తుందని అన్నారు

స్పీకర్ తీర్మానానికి అనుమతి నిరాకరించారు (పి బి)

హైద్రాబాద్ మంత్రులపై అభిశంసన తీర్మానాలు

ఆగస్టు 14 న చర్చ

హైద్రాబాద్, ఆగస్టు 9

రెవెన్యూమంత్రి శ్రీ కొండా రంగారెడ్డిగారిపైన, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ జి యస్. మేల్కోటేపై ప్రతిపాదించిన రెండు అభిశంసన తీర్మానాలను ఆగస్టు 14 న హైద్రాబాద్ శాసనసభ చర్చిస్తుంది.

ఈ రెండు తీర్మానాలకు 40 మందికి మించిన సభ్యులు బలపర్చినందున, వాటిని స్పీకర్ నేడు దాఖలు చేసుకున్నారు

ఎక్సయిజ్ కాంట్రాక్టుల విషయమై రంగారెడ్డిగారి విధానం కల్లుగీతకారులకి హానికరంగా వుందని, హరిజనులకు, పీడితప్రజలకు మంత్రి ఇచ్చిన హామీలను కేటాయించటంలేదని అభిశంసన తీర్మానంలో తెలిపారు తన అధికారాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించు కుంటున్నారని, కౌల్దార్లకు వ్యతిరేకంగా భూస్వాములనుబలపరుస్తున్నారనికేల్కోటేపై తెచ్చిన తీర్మానంలో ఆయన కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని తెలిపారు. కార్మికుల జీతాలు, మున్నగు సమస్యలను ఆయన పరిష్కరించడంలేదని, కార్మికుడ్యమ కార్యకర్తలపై నిరంధ విధానాన్ని అరికట్టడంలేదని అన్నారు

రంగారెడ్డిగారిపై తీర్మానాన్ని ఫ్రంట్ సభ్యుడు శ్రీ కె వెంకట్రామారావు, మేల్కోటేపై తీర్మానాన్ని శ్రీ పట్టు వెంకటయ్యగౌడ్ ప్రతిపాదించారు

సిరిసంచతెలుగుప్రాంతం

పార్లమెంటు సెలక్టుకమిటీ ఆ విషయాన్ని గుర్తించక పోవడం అన్యాయం

"మధ్యప్రదేశ్‌లోని చాందాజిల్లా సిరిసంచ తాలూకా తెలుగు ప్రాంతం, రాష్ట్ర పునర్నిర్మాణ సంఘ నివేదికపై పార్లమెంటు నియమించిన సెలక్టుకమిటీ ఆదిలాబాద్ జిల్లాలోని మహారాష్ట్ర ప్రాంతాలను ఫిర్కాలవారీగా విడదీయడానికి ఓటినను చూపింది. కాని తెలుగు తాలూకా సిరిసంచను, బస్తరు దక్షిణభాగాన్ని ఆంధ్రప్రదేశ్‌కు చేర్చవలసి వుంటుందనే విజ్ఞతను చూపలేకపోయింది

చాందాజిల్లా మొత్తంమీద చూస్తే తెలుగు మాట్లాడేవారు ఒక బలీయమైన అల్పసంఖ్యాకవర్గం కాని, సిరిసంచ పూర్తిగా తెలుగుభాగం. 1950 జనాభా లెక్కలనుబట్టి ఈ తాలూకాలో తెలుగు మాట్లాడుభాషగాగల వారి సంఖ్య నూటికి 72 వంతులు తాలూకాలోని జనాభాలో నూటికి ఇరవైమంది గోండ్లు మహారాష్ట్రం మాట్లాడేవారి సంఖ్య అందరికన్నా తక్కువ నూటికి మూడు వంతులే జనాభాలెక్కలప్రకారం ఈతాలూకాలోని తెలుగువారు కానివారు కూడా గోండీభాషగా తెలుగుమాట్లాడుతారు ముఖ్యంగా గోండ్లు, ఇతర్లు గోండిభాష మాట్లాడినా, బయటవారు తెలుగే మాట్లాడుతారు ఆ విధంగా గోండీ, తెలుగూ కూడా వారి మాతృభాషలే అయ్యాయి

వాస్తవంగా చూసినా అది తెలుగు తేలానికి రాకలసింది. మొదటగా ఇది హైద్రాబాద్ సంస్థానంలో పుండేది 1860 లో సిరిసంచ, అలపాక, సూరుపల్లి, చర్ల తాలూకాలను తూర్పుగోదావరిజిల్లాలో భద్రగోదావరి జిల్లాగా ఎరుక గోదావరి జిల్లాగా వ్యవహరించేవారు. కాని పరిపాలనలో కొన్ని చిక్కులు వచ్చి, దానిని 1905 లో చాందా జిల్లాకు మార్చారు ఆ విధంగా విశాలీయ పాలకుల పరిపాలనలో సిరిసంచతాలూకా మారి భళ్ళలో మూడు రాష్ట్రాలకు మారినా దాని తెలుగుతనం ఎప్పుడూ మారలేదు.

వ్యాపార రీత్యాకూడా సిరిసంచ తాలూకాకు ఆంధ్ర ప్రాంతంతోనే సంబంధంవుంది మధ్యప్రదేశ్‌లోని పెద్ద వంచకు దగ్గరగా వున్న ఓమాదిరి పట్టణం చాందా ఒక్కటే అదయినా సిరిసంచకు 185 మైళ్ళల్లోవుంది. దాని కైనా ఓ రోడ్డూ, దారీలేదు వర్షాలంలో ఆ దిక్కుకే పోవడానికి వీలుండదు

ఇక తాలూకాలో కావలసిన సమకులన్నింటినీ వారు హైద్రాబాద్ వైపులోని మంచిరాల నుంచో, వరంగల్లు నుంచో కొనుక్కొంటారు సిరిసంచకు మంచిరాల 85 మైళ్ళు, వరంగల్లు 65 మైళ్లూ వుంటుంది సిరిసంచ ప్రజలకు దగ్గిరగావున్న రైలుస్టేషన్ మంచిరాలే

సిరిసంచ తాలూకాలోని ప్రధానమైన వ్యాపారపంటలు పొగాకు, కలపా పొగాకు గుంటూరుకీ, కలప రాజమండ్రికీ ఎగుమతి చేస్తారు.

ఏవిధంగా చూసినా సిరిసంచ తెలుగుదేశానికి రావలసిన భాగం.

కాంగ్రెస్‌లో "కమ్యూనిస్టుల ప్రవేశం"

శ్రీ దేబర్ కంగారు

మద్రాసు, ఆగస్టు 10

ఆంధ్రలో రెండు మూడు ప్రాంతాల్లో కమ్యూనిస్టులు తమ ఉద్దేశ్యంతో కాంగ్రెసులో ప్రవేశించారని తనకు సమాచారం అందినదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు

ఆ ప్రాంతాల్లోని కాంగ్రెసు సంస్థలు తటస్థమైన తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తాను కోరుతున్నారు

తాను రెండురోజుల క్రితం కృష్ణగిరిలో శ్రీ జయప్రకాశ్ నారాయణతో జరిపిన సంభాషణలలో ఎన్నికల విధానాలకు సంబంధించిన విషయాలు ప్రస్తుతి కూడా సమంజసంగా వచ్చిందని పత్రికలవారి ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు

కమ్యూనిస్టులతో ఎన్నికల ఒడంబడికలు చేసుకోవలసిన ఆవశ్యకతను గురించి శ్రీ జయప్రకాశ్ నారాయణ తన పార్టీవారికి సలహా యిచ్చినట్లు వార్తలను తాను పత్రికల్లో చదివానని శ్రీ ధేబర్ అన్నారు. ప్రజాసోషలిస్టుపార్టీ ప్రతిపక్షం కాలట్టి దాని పై తాను వ్యాఖ్యానించ దలచలేదని అయనన్నారు

బొంబాయి ప్రభుత్వం పారిశ్రామిక శాఖకు చెందిన విమానం మూడుతేలి ఎమాంలో కూలిపోయిన ఫలితంగా 13 గురు చనిపోయారు

రెవెన్యూబోర్డు కార్యాలయం

ముద్రాసునుండి ఇప్పట్లో మార్చేదీలేనిదీ చెప్పలేంటా

కర్నూలు, ఆగస్టు 9

కర్నూలు, హైదరాబాదు జిల్లాల్లోని పరిపాలనయంత్రాంగ, ఆంధ్ర తెలంగాణా విడిపోనంతవరకు ఉండవలసిన ఏర్పాటూ లేదేవరకు, మద్రాసులోని రెవెన్యూబోర్డు కార్యాలయాన్ని కర్నూలుకు మార్చడం జరుగుతుందో లేదో చెప్పడం సాధ్యపడదని ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంలో తెలిపారు.

రెవెన్యూబోర్డు కార్యాలయాన్ని సాధ్యమైనంతవరకు హైద్రాబాదులో వుంచాలనే అనుకొంటున్నామని కూడా తెలిపారు

ఈ రెవెన్యూబోర్డును రద్దుచేయాలనే ప్రతిపాదన ఏదీ ప్రస్తుతం ప్రభుత్వంఎదుట లేదని ఆయన ఒక ఉపప్రశ్నకు జవాబు చెబుతూ అన్నారు

కొల్లేటి వారగ్రామాలు

జలమయం

పోతునూరు ప్రాంతంలో 3500 ఎకరాల్లో పైర్లునష్టం

పోతునూరు, ఆగస్టు 9

ఇటీవల సంభవించిన అతివృష్టి వల్ల కొల్లేరు పొంగి ఏలూరు తాలూకా పోతునూరు దగ్గర కొల్లేటికి పోనిచ్చట్టమైన పాడవున నీటిలో కొట్టుకుపోయింది ఫలితంగా 8500 ఎకరాలలో పైర్లు పూర్తిగా నీటిలో మునిగాయి భూములలో గడానికి పైగా మునుగుతూనే వుంది మరో రెండు వారాలవరకు ఈ మునుగుతూనే తగ్గకుండటమనేది కూడా అవకాశం కన్పించుటలేదు ఎన్నో వ్యయప్రయాసలకు జోడై సాగుచేసిన భూములన్నీ మునుకు గురికావడంతో పేదరైతాంగం తమ భవిష్యత్తుమీద ఆందోళన చెందుతున్నారు. తిరిగి వ్యవసాయం చేయడానికి అవసరమైన ఖర్చులకొరకు కూడా ప్రభుత్వ సహాయంకొరకు కనిపిస్తున్నారు కొల్లేటి వార అనేక గ్రామాలు మనుష్యులు, పశువులు నిలబడడానికి చోటులేకుండా జలమయమయ్యాయి ఈ గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదంవుంది

రేడియో

ఆగస్టు 13 సోమవారము

విజయవాడ

ఉదయము 7-0 (తెలుగు); 7.15 ఇంజినాయిత; 7-30 మద్రాసు వరకు; 8-0 (ఆం జా), 12-30 మధ్యాహ్న విద్యార్థులకు, 1-0 గానసుధ; 1-30 గీతకుంటరి; 2-0 నిలయ విద్యార్థులకు; 2-30 క్లారినెట్, 2-50 ప్రాథమిక విద్యార్థులకు; 5-30 కోట రామకృష్ణమయ్య వయోలిన్ 5-45 జానపద గీతములు; 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థులకు; 7-0 (తెలుగు), 7-15 గ్రామస్థులకు; 7-30 ఈ యస్ లక్ష్మి; 7-45 పుస్తక పరిచయము-సమీక్ష, 8-0 సంగీతం చిత్ర-సమీక్ష, 8-30 కోట రామకృష్ణమయ్య వయోలిన్, 9 30 పి. ఎస్ సుబ్బలక్ష్మి; 10-0 సమాప్తి

మద్రాసు బి.

ఉదయము : 7-15 ఉదయగానం, 8-0 (ఆం జా); 12-0 కార్మికులకు, 12-30 మధ్యాహ్న విద్యార్థులకు; 1-0 గీతమాలిక, 1-40 గానమంజరి; 2-0 గీతమంజరి, 2-10 మద్రాసు ఎ కేంద్రం, 2-50 ప్రాథమిక విద్యార్థులకు, 5-0 మద్రాసు ఎ కేంద్రం, 6-15 గ్రామస్థులకు, 7-15 గ్రామస్థులకు, 7-30 జంత్రసమ్మేళనము, 8-0 జి గారు, 9-15 అగ్నిశిఖ - నాటిక - రచన వైశాలి, 10-30 సమాప్తి

హైద్రాబాద్

ఉదయము 7-0 (తెలుగు), 7-15 కార్యక్రమ వివరణ - టి వి విశ్వనాథన్, 12-30 భజన్, 1-0 శాస్త్, 1-50 (తెలుగు), 5 30 గీత్, భజన్, 6 30 గ్రామసీమ - తెలుగు కథ్యచిత్ర చిలకమర్తి లక్ష్మీనరసింహం - ప్రసంగము, 7-0 (తెలుగు), 7-15 గ్రామ సీమ, 7-30 సాహిత్యమీమాంస - పెద్దింటి ప్రభాకరరావు, 7-45 టి వి విశ్వనాథన్, 8-15 భజన్, 8-30 ఎస్ ఎస్ బాపూజీ, 8-45 గీత్, భజన్, 9-0 (ఆం జా), 9-15 (ఉర్దూ), 9-30 మహార్ ఫీస్సీ, 10-30 సమాప్తి.

రైల్వే వర్కర్ మాస పత్రిక

విట్రుపుంట, ఆగస్టు 9

నెల్లూరుజిల్లా, విట్రుపుంటనుండి త్వరలో "రైల్వే వర్కర్"అను మాస పత్రికను వెలువరించుటకు స్థానిక రైల్వే కార్మికనాయకులు శ్రీ కె. సుందరమూర్తిగారు సంపాదకులు, ప్రచురణకర్తగా మేడ్రాస్‌నుండి డిక్లరేషన్ పొందారు

విలేకరులకు సూచనలు

విశాలాంధ్ర దినపత్రికకు జిల్లా వార్తలు, ప్రకటనలు రాగితానికి ఒకవైపున మాత్రమే స్పష్టంగా వ్రాయాలి పెన్సిలుతోగాని, రెండు వైపులా గాని, సంతకం లేకుండాగాని వ్రాసిన సంగతి వార్తలు అంగీకరించబడవు.

కావలెను రెండు వందల్నుంచి రకాలలో అందమైనబొమ్మలు సరియు ఆప్ సెట్ మాదిరి క్యాలెండర్ల అమ్మకమునకు అర్హులు పేరకించుటకు ఆకర్షణీయమైన కమిషన్ యితరవివరములపై ఏజెంట్లు కావలయును. వేడి ఉచిత కేటలాగునకు వ్రాయండి

EMPIRE CALENDAR MFG Co
Post Box No 6734 Calcutta-7

రామ్నాస్
హిందూ హోమియో మెడికల్ హాలు గుంటూరు
పర్వదినరోగములకు హోమియోచికిత్స కేట్లాగు కువ్రాయండి
డాక్టరు యస్.యల్.రావు

టెక్నలాజికల్ డిప్లమా ఎగ్జామినేషన్స్ బోర్డు (ఆంధ్ర)
ప్రయివేటు అభ్యర్థులకు డిప్లమా పరీక్షలకు అవకాశము.

నోటిఫికేషన్

ఆంధ్ర టెక్నలాజికల్ సంస్థ వారిచే నిర్వహింపబడు డిప్లమా పరీక్షలకు కూర్చుండుటకు కథా పాఠ్యము XERయుండి దానికి సంబంధించిన వృత్తిలో పది సంవత్సరముల అనుభవముగల ప్రయివేటు అభ్యర్థులకు 22-10-56 తేదీనుండి కాకినాడ ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాలలో పై సంస్థవారి ఆధ్వర్యమున ప్రవేశపరీక్ష ఈ క్రింది డిప్లమా కోర్సులకు జరుపబడును.

(1) సివిల్ ఇంజనీరింగు
(2) ఆటో మొబైల్ ఇంజనీరింగు.
(3) ఎలక్ట్రికల్ ఇంజనీరింగు
(4) మెకానికల్ ఇంజనీరింగు

పై ప్రవేశపరీక్షలకు హాజరైను అభ్యర్థులు దరఖాస్తు ఫారములకు, వివరణ వివరములకు రైటుకు, టెక్నలాజికల్ డిప్లమా ఎగ్జామినేషన్సు బోర్డు (ఆంధ్ర), 20 ఆలివర్ రోడ్డు, మద్రాసు 4, వారికి వ్రాయవలెను.

ప్రతిదరఖాస్తును, తమ చిరునామా వ్రాసి ఆరణాల స్టాంపు అంటించిన 9"×4" పొడవుగల కవరుతో జత పంపవలెను పై ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులను అంగీకరించుటకు చివరి తేదీ 10-9-1956

రైరు మన్
టెక్నలాజికల్ డిప్లమా ఎగ్జామినేషన్ బోర్డు (ఆంధ్ర)

ANDHRA UNIVERSITY
NOTIFICATION

The ensuing Examinations mentioned below will commence on the dates mentioned against them Candidates who have applied for these Examination should proceed to the respective centres which they selected three days before the commencement of the examination and obtain their Hall tickets in person from the Chief Superintendent of the centre concerned

Matriculation Examination 10th September 1956

Oriental Titles Examination (Preliminary) and Admission Text to Bhasha Prayeena course 10th September 1956

Oriental Titles Examination (Final) 15th September 1956

(By Order)
K V GOPALASWAMY,
Registrar

బజారుధరలు

విజయవాడ, ఆగస్టు 11

సౌజన్యం [illegible]

బంగారం ధరలు

మేలిమి తులం	104	8 0
నగలు	103	8 0
వరహము 68 8 0 జాతి	67	8 0
కిలో 100 తులములకు	173	0 0
1 తులము	1	12 6

ధాన్యం ధరలు

24 సిరిధ్	27	8 0
కంకిపన్నాలు	26	8 0
12 సిరిధ్	25	8 0
అక్కిపప్పు	25	8 0
కనుకలు	24	12 0
కొబ్బరిముక్క	24	12 0

నిత్యావసరధరలు

24 సిరిధ్	64	0 0
కంకిపన్నాలు	61	0 0
12 సిరిధ్	58	8 0
అక్కిపప్పు	58	8 0
కనుకలు	56	8 0
కొబ్బరిముక్క	56	8 0

అపరాలధరలు

మినుములు 240 పౌండు	68	8 0
[illegible]	38	8 0
పల్లి పెసలు (మూటాకి)	44	0 0
పప్పు పెసలు 220	41	0 0
ఉప్పుపెసలు (పెట్టెకి)	40	0 0
పెసర్లు (కేశవాళి)	41	0 0
పెసరిపప్పు (పంచదారలు)	37	0 0
ధనియాలు 90 పౌండులు	32	0 0
తులసి	31	0 0
ఆవులు	39	0 0
పందిరిగా (ఉయ్యాలకు)	90	14 6
చిల్లం [illegible] 6-8-0,	5	12 0
మిర్చి [illegible] 16/-	23	0 0
రిక్షా [illegible]	1	14 0
[illegible]	7	0 0
తిండిపండు (మలబారు)	5	0-0 6
మువ్వలు తూకం (మలబారు)	24	0 0
కొబ్బరికాయ 1 డజన్	35	12 0
కేవలం కొబ్బరి 177 పౌండు 60-8/	62-/	
" తూకం మలబారు	16	14 0
" కే 160 పౌండు	16	6 0
" మడ్డిపిండి 160 పౌండు	18	8 0
కొబ్బరికాయలు 1000	180	0 0
పసుపు పుట్ట	160	0 0
నంగులు 100	99	12 0
ఫార్వర్డ్ "	96	0 0

బియ్యం ఎగుమతి ధరలు

2 మేలుగుల బస్తా నందితో సహా

ఉప్పుడు బియ్యం

బర్మాలు పోలిష్	85 8 0	86 0 0
కోకనాడలిక్		87 0 0

పచ్చి బియ్యం

కుసుమ	39	0 0
అక్కుపుట్టు	40	0 0
32	40	0 0
కృష్ణాటుకలు	41	0 0
ఢిల్లీ భోగాలు	41	12 0
పన్న కృష్ణ కాటుకలు	42	0 0
బంగారు తీగెలు	44	0 0

అపరాలు

గోధుమలు పంజాబు	42	0 0
" ఆస్ట్రేలియా	41	8 0
జర్మన్ గోధుమలు లేవు	0	8 0
కందిపప్పు	46/-	51 0 0
పెసరపప్పు బస్తా	39	0 0
మైదా [illegible]	53	0 0
శనగపిండి	40/-	44 0 0

బియ్యం

బర్మా పోలిష్ 85 8 0 86 0 0
కోకనాడ 87 0 0

రాష్ట్రాల బిల్లుకు లోక్ సభ ఆమోదం

మూడవ పఠనంలో ప్రతిపక్ష సభ్యులపై నెహ్రూ దురుసుమాటలకు తీవ్ర ఆక్షేపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10

సవరణలతోకూడిన రాష్ట్రాల పునర్నిర్మాణం బిల్లును లోక్ సభ నేడు ఆమోదించింది.

బిల్లుపై ఈరోజుతో మూడవ పఠనం పూర్తవుతున్నప్పుడు ప్రధాని నెహ్రూ మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేకం" అంటూ ఆయన ఆ ప్రసంగం ప్రారంభించారు "రాష్ట్రాల సరిహద్దులను భాషాప్రాతిపదికపై నిర్ణయించాలనడం కూడా పూర్తిగా తప్పు" అని అన్నారు

ఆ వెంటనే ఆయన ప్రతిపక్ష సభ్యులపై దురుసుగా విమర్శలు కొనసాగించారు అహమ్మదాబాద్ ఘటనలనూ, బొంబాయి ద్విభాషా రాష్ట్రానికి ప్రజల వ్యతిరేకతనూ పేర్కొని "పార్లమెంటు అధికారానికి ఈ సవాలును సభ్యులే ప్రోత్సహించారా?" ప్రతిపక్ష సభ్యులపంక వేలు మాత్రపెడుతూ ఆరోపించారు

"మళ్లీ లోపాలను తెచ్చిపెట్టడమే వీరి పని వీరే ఇప్పటి అల్లరులను ప్రేరేపించి, ప్రోత్సహించారు"ని ఆయన తన ప్రసంగంలో అన్నారు

"ఇది చాల నీచమయిన ఆరోపణ" అని ప్రతిపక్ష సభ్యులు కొందరు ఒక్కసారిగా ఆక్షేపించారు అయితే కాంగ్రెసు సభ్యులు పెద్దగా గోల ప్రారంభించి, ప్రతిపక్ష సభ్యుల మాటలను వినబడనియకుండా చేశారు

తీవ్రమైన నెహ్రూ ఇంకా దురుసుగా మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులకు "కూడు లేదు"న్నారు

క్షణంలో మరింత గందరగోళం చెలరేగింది

స్పీకరు కూడా తన స్థానంలో లేచి నిలబడి, ప్రధానాన్ని విమర్శిస్తూ పీఠాన్ కెంపుర్జీ (కమ్యూనిస్టు) తీవ్ర పదాలను ప్రయోగిస్తున్నప్పుడు, ప్రభుత్వం తన విమర్శలలో కూడా తీవ్రతయిన మాటలను ఉపయోగించడం సరియయినదే అని అన్నారు

"అయితే ఈ లోగా ప్రధాని నెహ్రూ ఈ విషయాన్ని పునరాలోచించినట్లుంది. తాను ఉపయోగించిన మాటలకు క్షమాపణ తెలిపారు (శ్రీ మేఘనాథపాలన్ నిరసిస్తూ ఇదే మాటను ప్రయోగించి నెహ్రూ ఆ తరువాత క్షమాపణ చెప్పుకోవలసి వచ్చింది)

నెహ్రూ మొత్తంమీద అరగంట సేపు ప్రసంగించారు "ఈ భాషా రాష్ట్రాలు మనల్ని ప్రమాదకరమయిన దారులనుపట్టిస్తాయనీ, భాషారాష్ట్రాలు ఉన్నత భావాలకు సంబంధించిన విషయం అయితే అవలక్షణంగాని అన్నా, రాజకీయ సమస్యాత్రం కాదనీ, ఇరవై ఏళ్ల క్రిందట నేను చిన్న రాష్ట్రాల పక్షపాతి నేగాని, ఇప్పుడు నాఅభిప్రాయాన్ని పూర్తిగా మార్చుకున్నాను" అనీ, ఈ ప్రసంగం సందర్భంలో ఆయన స్పష్టంగా చెప్పుకున్నారు

"భాషారాష్ట్రాలకై పోరాటం మొదలే స్వాతంత్ర్యపోరాటాన్ని కొనసాగించడమే అని అనడం తప్పు అని అన్నారు

హింసాపూరిత ఆందోళనను మానుకోవాలి, పార్లమెంటు నిర్ణయాలను తిరస్కరించాలని ప్రజలనుకోరారు దీనిలో ఈ సమస్య తీరిపోయిందన్నారు.

నెహ్రూకు గోపాలన్ 'కృతజ్ఞత'

నెహ్రూ మాట్లాడిన తరువాత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ మాట్లాడారు "స్వాతంత్ర్యానికి పూర్వం ప్రకటించిన అభయాలను కాంగ్రెసు ఇప్పుడు పాటించబోవడంలేదు," అని నెహ్రూ ఇంత స్పష్టంగా చెప్పినందుకు 'కృతజ్ఞతలు తెలిపారు

"భాషారాష్ట్రాలకాంక్ష ప్రజల్లో గాఢంగా ఉంది ఇప్పుడు అటువంటి రాష్ట్రాలను నిర్మించడానికి నిరాకరించడం నిస్పృహను కలిగించి చాలా తీవ్ర, మయిన పర్యవసానాలకు దారితీయగలదు" అని రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యలన్నీ తీరిపోవలసిన సమయంలో ప్రభుత్వం తగాదాలు తెచ్చిపెట్టిందని అన్నారు అయితే ఈ బిల్లువల్ల కొంత మేలు కలుగుతున్నది కాబట్టి దీనిని వ్యతిరేకించడంలేదని చెప్పి శ్రీ ముఖర్జీ తన ప్రసంగం ముగించారు

హిందూమహాసభ శ్యామప్రసాద్ ముఖర్జీ యస్. సి. చటర్జీ మాట్లాడుతూ, కాంగ్రెసుపార్టీ విచారం చేసినదానికి కాంగ్రెసు ప్రభుత్వం ఇప్పుడు చేస్తున్నది పూర్తిగా వ్యతిరేకం అన్నారు రాష్ట్రాల పునర్నిర్మాణం విషయంలో ప్రభుత్వం ప్రజాతంత్ర వ్యతిరేక పద్ధతులను అనుసరించిందన్నారు

శ్రీ ఎస్. వి. గాడిల్ మాట్లాడుతూ ద్విభాషారాష్ట్రం గురించి పార్లమెంటు చేసిన నిర్ణయాన్ని తిరిగి ఆ నిర్ణయంలో మార్పు వచ్చేవరకు లేక సరి చబలేవరకు శిరసావహిస్తూనే ఉంటామని అన్నారు ఈ నిర్ణయంపట్ల కాక యిష్టంలేదు కాని ఇప్పుడు మామూలు వాతావరణం లేర్పడటం అవసరం గనుక ఆ నిరసిస్తున్నామన

ఈ బిల్లును అమలు జరిపేందుకు సభ్యులందరూ దీక్ష పూనాలంటూ వేళ్యవహారాలమంత్రి శ్రీ పంత్ చర్చకు జవాబు ఇచ్చారు

లండన్ సమావేశం ఏర్పాటులో పశ్చిమరాజ్యాలుపన్నినపన్నాగం

సోవియట్ పత్రిక 'ఇజ్వెస్తియా' వెల్లడి

మాస్కో, ఆగస్టు 9

సూయజ్ సమస్యను గురించి చర్చించేందుకు లండన్ లో జరుగనున్న సమావేశంలో సాధారణమైన మెజారిటీ ద్వారా నిర్ణయాలు తీసుకోబోతున్నట్లు ఫ్రెంచి అధికారవర్గాల ద్వారా తెలుస్తోందని సోవియట్ ప్రభుత్వ పత్రిక "ఇజ్వెస్తియా" నేడు వెల్లడించింది

"దీనిని బట్టి ఒక విషయం తేటతెల్లమవుతోంది సమావేశకర్తలు సమావేశం జరగటానికి ముందే కొన్ని నిర్ణయాలు చేసి పూర్తయ్యారు వాటిని సమావేశంపై రుద్దాలనుకొంటున్నారు" అని కూడా ఆ పత్రిక వ్రాసింది

సూయజ్ సమస్య ఉత్పన్నమైన తర్వాతకూడా అమెరికా ఆర్థికసహాయము యింకా తగ్గిస్తారు అందుకూ తీవ్రంగా ఉంటుంది

ఆంధ్రశాసన సభ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

మరే అరకాశాలు ఇవ్వాని

నెల్లూరు కోర్టు కాలూరాలలోని 10 వేల కుటుంబాలగోడు అలకించి, వేలకుల్ నోటీసులు వెంటనే ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను

గ్రామోద్యోగుల కోర్కెలు

మధ్యాహ్నం సమావేశంలో శ్రీ పి. కొండయ్య చౌదరిగారు మాట్లాడుతూ ఇలా అన్నారు

ప్రభుత్వం గ్రామోద్యోగుల కోర్కెలను ఆమోదించలేదు ఆర్థికభారమే వారికోర్కెలు ఆమోదించకపోవడానికి కారణమని ముఖ్యమంత్రి అంటున్నారు అటువంటప్పుడు గ్రామోద్యోగులకు ప్రాజెక్టులక్రింద ఒక్కొక్కరికి 5, 6 ఎకరాల చొప్పున పట్టాఇవ్వాలని సలహాఇస్తున్నాను

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు కుడి కాలవకు ఖర్చులు తగ్గించుకు ప్రభుత్వ దళారీ 7 వేల క్యూసెక్కుల నీరు పారేందుకు మాత్రమే వీలుగా తవ్వాలని చీఫ్ ఇంజనీరును సూచించినట్లు వదంతులున్నవి ఈ కాలువను 21 వేల క్యూసెక్కుల నీరుపారుదలకు అనువుగా నిర్మిస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీలో హామీ ఇవ్వాలని కోరుతున్నాను జిల్లాబోర్డులను పూర్తి రద్దయినా చేయాలి, లేక ఎన్నికలైనా పెట్టి బోర్డులను పునర్నిర్మించి ప్రస్తుత ద్వంద్వ పరిపాలనను అంతంచేయాలి

పుణుంబాక శ్రీరాములు (కాం) రహదారుల విషయంలో ప్రభుత్వం చూపుతున్న అలక్ష్యం క్షంతవ్యం కాదన్నారు. పరద ప్రాంతాలలోని మురుగునీటి పథకాలు ఏళ్ళ తరబడి అమలుజరపకుండా ప్రభుత్వం ఉపేక్ష వహిస్తున్నది లాభపాటిగా పున్న విద్యుచ్ఛక్తి పథకాలపైనా అటువంటి ఉదాసీనతేలేదు అని అన్నారు

కె. శ్రీరామమూర్తి (సో) కడపజిల్లా పాలన చాలా అధ్వాన్నంగా వున్నదని, పరిమైక సిబ్బంది లేని స్వపరిపాలనకు పరకుండా జరిపించాలని అన్నారు

శ్రీ పి. కోదండరామయ్య (కాం) గోదావరి వరదనివారణ పథకం తయారుచేయడానికి ఒక ప్రత్యేక పబ్లిక్ వర్క్స్ డివిజన్ వేయాలన్నారు

భూసంస్కరణలు అవసరం

శ్రీ కుందాపాటి వాగిరెడ్డి (కమ్యూ) ఇలా చెప్పారు గవర్నరు ఉపన్యాసం ఒక జమా ఖర్చుల పట్టికలాగా ఉన్నదే కాని ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి అనుసరించే విధానాన్ని సూచించడంలేదు మనకంటే చాలా ప్రజాస్వామిక పాలనా విధానాన్ని చేపట్టిన తెలంగాణా ప్రాంతములోసైతం భూసంస్కరణలు విషయంలో ఏదో కొన్ని చట్టాలుచేశారు కాని మనరాష్ట్రి ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారం విషయంలో వారికంటే వెనుకబడివున్నది

కనుకాలపై కరిక్ట పరిమితిని నిర్ణయించి అందుకు పైబడ్డ భూములు పేదలకు పంచిపెట్టడంవల్లగాని, కౌలు సాయ కూలీలకు కనీస వేతనాలు నిర్ణయించి అమలు జరపడంవల్లగాని కౌలు సాయ కూలీలకు మిగిలేదేమీలేదని సంబరి శ్రీనివాసరావుకంటే కౌలు సాయ కూలీ ప్రతినిధులు ఈ శాసన సభలో చెప్పడం ఆశ్చర్యకరం పాలక పార్టీకన శాసనసభ్యులు ఈ సమస్యపై తీసుకొనవలసిన వైఖరిగాదిది కనుక భూసంస్కరణలు ప్రవేశపెట్టేటట్టు వారు ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను

కౌలు సాయ కూలీలకు కనీస వేతనాలను నిర్ణయించేచట్టం రాష్ట్రమంతటా అమలుజరపాలి

ప్రాజెక్టుల నిర్మాణానికీ, ఆంధ్ర పరిశ్రమల అభివృద్ధికీ ప్రజలసహకారం కావాలని ప్రభుత్వం అంటున్నది కాని, నాగార్జునసాగర్ ప్రాజెక్టులో పనిచేయడానికి వెళ్ళిన కూలీలకు కనీస కూలీ ముట్టేటట్టు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొన్నదో? పైగా వారు పేరుకొన్న పాకలు పీకివేయించేందుకు ప్రభుత్వం పూనుకొంది మాచెర్లలో సిమెంటుఫ్యాక్టరీలో పని చేసేందుకు చుట్టుపట్ల ప్రాంతాలనుండి కూలీలు వచ్చి పాకలుపేసుకొన్నారు అధికారులు ఆ పాకలు పీకివేసి ప్రజలన్నాలను చేస్తున్నారు ప్రజల సహకారం తీసుకొనేపద్ధతి ఇదేనా?

రొంపేరు బంజరు

రొంపేరు బంజరు భూముల విషయంలో ముఖ్యమంత్రి ఎదుట అందరూ కనిపెట్టిన ఒడంబడికకు విరుద్ధంగా ప్రభుత్వం అక్కడి రైతులను భూములనుండి తొలగించి రాజకీయబాధితులకు భూములు పెట్టబెడుతూంది, ఈ విధానాన్ని వ్యక్తి చెప్పాలి

గ్రామోద్యోగుల విషయంలో దివి కొండయ్య చౌదరి సూచించి పరిష్కారమార్గం అనుచితమయినదిమళ్ళీ కరకైన ఇజాందార్లను సృష్టించడం తప్ప ఇప్పుడు ప్రభుత్వం ఇస్తున్న జీతాలకుతోడు, పంచాయితీల డబ్బు నుండి కొంత కేటాయించి, పంచాయితీ గుమాస్తాల పనులకూడ వీరికి ఒప్పజెప్పితే ఇటు పంచాయితీ పనులు త్వరగా సక్రమంగా సాగుతాయి, వీరి జీతాలసమస్య కొంత తీరుతుంది ఈ సూచనను ప్రభుత్వం ఆలోచించాలి

శ్రీ ఆంథోనిరెడ్డి (కాం) విశ్వవిద్యాలయాలలోనూ, హైస్కూళ్లలోనూ, ప్రాథమిక పాఠశాలలలోనూ పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఆర్థిక పరిస్థితిని కూడ పరదరికే మన విద్యార్థాయి పెరుగుతుందని ఆశించడం పొరపాటన్నారు కాంటే నీ జీతాలు పెంచమనికై ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించాలని విజ్ఞప్తి కేంద్ర ప్రభుత్వం ఇస్తానన్న ఆర్థిక సహాయంతో, ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలాపాధ్యాయుల జీతాలను కులభరంగా పెంచవచ్చు

శ్రీ కె. పున్నయ్య ఇలా ప్రసంగించారు

ప్రభుత్వం యస్. జి. పోలు కోర్కెలను మన్నించాలి కాలూరాఫీసుల్లో పనిచేసే వారికి గృహవసతి ఏర్పాటు చేయాలి

మేమంతా ఈ సమావేశం వ్యవసాయ సంస్కరణలను చర్చించే సమావేశంగావుంటుందని ఆశించాము కాని మాకంతా ఆశాభంగం కలిగింది గవర్నరు ఉపన్యాసం ఈ సమస్యనే తడవలేదు

అక్కరాజు సుబ్బారావు కమిటీ రిపోర్టు మా కందించారు అది సంస్కరణల నివేదికకాదు కనుక గట్టిన భూస్వామ్య వ్యవస్థను చిరస్థాయి చేసేందుకు తయారుచేసిన నివేదిక అది దీన్ని తిరస్కరించాలి కుంటిరెడ్డి గారు భూసంస్కరణలు ప్రవేశపెట్టాలని బహిరంగంగా చెప్పి ప్రభుత్వప్రతిష్టను నిలబెట్టారు భూములను వ్యవసాయకూలీలకు దక్కనీకుండా చేయడానికే ప్రభుత్వ విధానం తోడ్పడుతుంది బంజరు భూములిచ్చుంటే రాజకీయ బాధితులను మాత్రకున్నారు లంకభూములంటే, పక్కుగాపానికి కాలాలంటున్నారు ప్రాజెక్టుభూములంటే కౌలివ్వకుండా నిషేధం పెట్టారు ఇక భూమిశాలలపై పరిమితి పెట్టడానికి నిరాకరించి వారి స్వాధీనంలో ఉన్న వేలాది ఎకరాలు మాత్రం దక్కనివ్వడం లేదు ఇది ఘోరమైన విషయం

లంకభూములు వేలంవేసేపద్ధతి

శ్రీ కందిళ్లా గోవిందరెడ్డి (కమ్యూ) గారు ఇలా చెప్పారు

లంకభూములలో మూడవపంటకు పక్కుగాపానికై వేలంవేసే పద్ధతిని మేము, ప్రజలు వ్యతిరేకిస్తున్నారు పక్కుగాపానికని వేలంపాడి భూస్వాములు ఆ భూముల్లో పంటలు పెట్టుకొంటున్న విషయం మేము ప్రభుత్వ దృష్టికి ఎన్నోసార్లు తెచ్చాము కాని ప్రభుత్వం పట్టించుకోవడంలేదు ఎన్నో ఏండ్లుగా ఫ్రీలీజర్ సొసైటీలు సాగుచేసుకొంటున్న ఈ భూములతరహాలోభూస్వాములకు స్వాధీనం చేయడం అన్యాయం ప్రభుత్వం నిర్ణయించిన హెచ్చు రేట్లు చెల్లించలేక ఈ సొసైటీలకు మిగతా రెండుపార్టు దక్కకుండా పోతున్నవి

శ్రీ కుందా నారాయణప్ప (కాం) ఇలా అన్నారు

భూసంస్కరణలు విషయమై ప్రభుత్వం ఏదో ఒక చర్య తీసుకొని వుంటే ప్రజలంతా గందోళనపడేవారు భూసంస్కరణలతోపాటు, పట్టణాలలోని ఆస్తిపరుల ఆస్తులకు పరిమితి నిర్ణయించే సమస్యనుకూడ ప్రభుత్వం ఆలోచించాలి కాని సమస్యల నన్నిటినీ వాయిదావేయడం కోసం యాంత్రికపరిక్రమకు చీరలు, ధోతులు కేటాయించకపోగా మరమగ్గాలను ప్రవేశపెట్టడమంటే వారికోటి మూడు తీయడమేనని నా అభిప్రాయం మగ్గాలను రిజిస్టరు చేయాలనే ఉత్తర్వు ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడిచేయాలి

అహమ్మదాబాదులో కాల్పులు

[1 వ పేజీ తరువాయి]

పది వన్నెండు గంటలమధ్య కొన్ని చోట్ల పెలిహోప్ స్తంభాలను పీకిపారేసినట్లు వార్తలు అందాయి సూరంగ పూర్ ప్రాంతంలో పోలీసు చౌకీలపై దిగి రాళ్ళు విసిరారు

ఈ ప్రాంతాలలో మధ్యాహ్నానికల్లా పోలీసుబలగం బాగా కేంద్రీకరించబడింది కర్ఫ్యూ కట్టుదిట్టంగా అమలుజరపబూనుకొన్నారు రాయిపూర్ ప్రాంతంలో ప్రజలను తమ తమ ఇళ్లు చేరుకోవలసిందిగా ఆజ్ఞాపించారు

ఇతర ప్రాంతాలనుండి పోలీసు బలగం

సుజరాత్, బొంబాయి ప్రాంతాలనుండి అదనపు పోలీసు బలగాలు ఈరోజు ఇక్కడ రప్పించబడ్డాయి అహమ్మదాబాద్, స్టేషనులోను అహమ్మదాబాద్ సమీపంలోవున్న రెండు స్టేషన్‌లలో రైల్వే పోలీసు బలగాన్ని ఆధికంచేశారు.

నగరంలో కర్ఫ్యూ ఉత్తర్వులను ఉల్లంఘించిన కారణాన్లా పోలీసులు కాల్పులు జరపడం ప్రారంభించారు. మధ్యాహ్నానికల్లా 250 మందికిపైగా అరెస్టుచేయబడ్డారు

ఘీంతా ప్రాంతంలో హింసాకాండలకు దిగారని చెప్పి, పోలీసులు కాల్పులు సాగించారు వెంటనే ఒకరు మరణించారు మరోముగ్గురు గాయపడ్డారు

మధ్యాహ్నానికల్లా అల్లరులు మణినగర్, ఎల్లిస్ బ్రిడ్జి ప్రాంతాలకు వ్యాపించినట్లు వార్తలు వచ్చాయి నగరంలో మరికొన్నిచోట్ల ప్రముఖ కాంగ్రెసు వాదుల ఇళ్లపై దాడికి పూనుకొన్నట్లు తెలిసింది మండ్వీ పోలీసులో నగర కాంగ్రెసు కార్యాలయంపై దాడిజరిగింది "సత్యాగ్రహ" కాలనీవద్దకు వెళ్లి నిజానాలు ఇచ్చారు కాని పోలీసులువచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు

బిల్లిస్ బ్రిడ్జి ప్రాంతంలో కోచరబ్ గాంధీ ఆశ్రమంపై రాళ్లు విసిరారు పోలీసులు కాన్పుబాయువు ప్రయోగించి, ప్రజలను చెదరగొట్టారు

మణినగర్‌లో పాల కేంద్రానికి, ఎక్సు స్టాండుకు నిప్పు పెట్టారు రోడ్డుపై నిలబెట్టిన బస్సులపై రాళ్ళు విసిరారు నష్టం కలుగుతుందనే భయంతో ఆ బస్సులను వెనక్కి మరల్చారు

కర్ఫ్యూ విస్తృత పరచినందువల్ల కాయగూరలు, పాలు, తదితర నిత్యజీవితావసర వస్తువుల సరఫరా సరిగా లేదు అందువల్ల వీటి ధరలు పెరిగిపోయాయి వీరట్లు ధర నూటికి రెండొంతులు పెరిగింది.

యూనివర్సిటీ విద్యార్థుల సమ్మె

ఆనంద్‌వద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్ యూనివర్సిటీ విద్యార్థులు మూడు వేలమంది మూడు రోజుల నుండి క్లాసులకు వెళ్లడం మానివేశారు అహమ్మదాబాద్‌లో పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరపాలని విద్యార్థులు ఒక తీర్మానం చేశారు వారు పదిమంది కొన్ని దళాలుగా ఏర్పడి గ్రామాలలో బొంబాయి ద్విభాషా రాష్ట్రవ్యతిరేక ఉద్యమం నిర్మించడానికై బయలుదేరారు ప్రతి చోటా సభలుపెట్టి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరిస్తామని, ప్రత్యేక మహారాష్ట్ర ఏర్పడే వరకు విశ్రమించబోమని పత్రంపై సంతకాలు సేకరిస్తామని విద్యార్థి ప్రతినిధి చెప్పారు

కాలోల్‌లో కాల్పులు: ఇద్దరి మృతి

అహమ్మదాబాద్, ఆగస్టు 10

ఇక్కడికి పదహారుమైళ్ల దూరంలో వున్న కాలోల్ పట్టణంలో ద్విభాషా రాష్ట్రానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు చేస్తున్నవారిపై పోలీసులు ఈరోజు సాయంకాలం కాల్పులు సాగించారు కాల్పులలో ఇద్దరు మరణించారు

ఉద్రిక్తతలైన ప్రజలు పోలీసులపై రాళ్ళు విసిరారని, అందువల్ల కాల్పులు సాగించవలసి వచ్చిందని ఒక పోలీసు అధికారి పెలిహోప్‌లో చెప్పారు

బరోడాలో కర్ఫ్యూ

బరోడా, ఆగస్టు 10

బరోడా నగరమంతటా ఈరోజు పొద్దుపొడ్రం రెండు గంటలనుండి కర్ఫ్యూ విధించబడింది ఈ ఉత్తర్వు పదహారు గంటలపాటు అమలులో వుంటుంది

ప్రజాసమాజాం పోలీసు జ్యాములపైన ప్రభుత్వ భవనాలపైన రాళ్ళు విసిరినందువల్ల ఈ చర్య తీసుకోవలసి వచ్చినట్లు

మండ్వీ ప్రాంతంలో ఈ వేళ ఉదయం ప్రజలు పెద్దఎత్తున గుమిగూడారు వీరిని చెదరగొట్టడానికై పోలీసులు గాలిలోకి రైఫిళ్ళు పేల్చారు

నిన్నటినుండి సాయుధ పోలీసులు నగరంలో గస్తీ తిరుగుతున్నారు

ఈరోజుకూడ నగరంలో ఎర్వ్యాప్తి సమ్మెజరిగింది సమ్మె నిన్నటిరోజున ప్రారంభించబడింది సూర్యోదయం, కాలేజీలు, దుకాణాలు వగైరాలన్నీ మూసివేశారు

నాగార్జున ప్రాజెక్టుకై భూముల స్వాధీనం

నష్టపరిహారం గురించి బిల్లు

కర్నూలు, ఆగస్టు 10

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకోసం ఆంధ్రప్రభుత్వం స్వాధీన పర్చుకున్న భూములకు, నష్టపరిహారం ఇచ్చేవిషయమై నేడొక బిల్లు ప్రకటించబడింది

ఈబిల్లుప్రకారం 1953 డిసెంబరు 8 న భూములకు మార్కెటులో ఎంత విలువవుందో అదే విలువ, ఇవ్వబడుతుంది నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం సాధ్యమని చెప్పే నివేదిక అవాడు ప్లానింగ్ కమిషన్‌కి సమర్పించబడింది

ఈవరకే భూమి స్వాధీనం కార్యక్రమం ప్రారంభమైన సందర్భాలకు మాత్రమే, ఈ బిల్లు వర్తిస్తుంది.

అత్యవసర పరిస్థితుల కంట్రోలు, స్వాధీనం (కాస్కాలిఖాతి కాయులు) చట్టాన్ని మరొక రకేళ్లు పొడిగించే బిల్లును కూడా ప్రభుత్వం ప్రకటించింది ఈబిల్లు బొగ్గు, విద్యుచ్ఛక్తి పంపకాలకు సంబంధించినది

తుంగభద్రలోని బ్రిటిషు, దచ్చి పాలుల భార్యలు, పిల్లలు 84 గురు ప్రత్యేక విమానంలో శుక్రవారంనాడు స్వదేశాలకు తరలించబడ్డారు

వ్యభిచార నేరాలు

స్త్రీనికూడా శిక్షించాలనే బిల్లుకు లోక్‌సభ తిరస్కృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 10

వ్యభిచారం విషయంలో పురుషుణి మాత్రమే శిక్షించి, స్త్రీని వదిలివేసే పద్ధతిని రద్దుచేయాలంటూ శ్రీ పూలసింహాజీదాభీ (కాం) ప్రవేశపెట్టిన బిల్లును, లోక్ సభవారు నేడు తిరస్కరించారు

మంత్రి శ్రీ దాతార్ బిల్లును వ్యతిరేకిస్తూ, సమావేశంలో సామాజిక పరిస్థితులు నిర్వక్షంగా వున్నవని, అందుచేత ప్రస్తుతం అమలులోవున్న పద్ధతిని మార్చేపనయం కాలేదని అన్నారు

అసలు పెండ్లి, పీనల్ కోడ్‌లో వ్యభిచారం ఒక నేరంగాలేదని, ఆ తర్వాత ప్రజాభిప్రాయాన్ననుసరించి అది చేర్చబడిందని మంత్రి చెప్పారు

ఈనాడుకూడా వ్యభిచారాన్ని నేరాల జాబితానుండి తొలగించి, సామాజిక తప్పిదంగామాత్రమే దాన్ని పరిగణించాలనే వాదన వుందన్నారు ఈ విషయాన్ని కూడా దృష్టిలోఉంచుకుంటే, స్త్రీలవిషయంలో చట్టాన్ని మార్చడం సమంజసమని తేలుతుందన్నారు.

శ్రీ కుందా నారాయణప్ప (కాం) ఇలా అన్నారు

భూసంస్కరణల విషయమై ప్రభుత్వం ఏదో ఒక చర్య తీసుకొని వుంటే ప్రజలంతా గందోళనపడేవారు భూసంస్కరణలతోపాటు, పట్టణాలలోని ఆస్తిపరుల ఆస్తులకు పరిమితి నిర్ణయించే సమస్యనుకూడ ప్రభుత్వం ఆలోచించాలి కాని సమస్యల నన్నిటినీ వాయిదావేయడం కోసం యాంత్రికపరిక్రమకు చీరలు, ధోతులు కేటాయించకపోగా మరమగ్గాలను ప్రవేశపెట్టడమంటే వారికోటి మూడు తీయడమేనని నా అభిప్రాయం మగ్గాలను రిజిస్టరు చేయాలనే ఉత్తర్వు ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడిచేయాలి

రాజమండ్రి కౌన్సిల్ వైస్ చైర్మన్

రాజమండ్రి, ఆగస్టు 10

రాజమండ్రి మున్సిపల్ కౌన్సిల్ వైస్ చైర్మన్‌గా శ్రీ మూలా నాగేశ్వరరావు (కాంగ్రెసు) ఎన్నికైనారు అయనకు 20 ఓట్లు రాగా అయనతో పోటీచేసిన శ్రీ కుందయ్యకు 18 ఓట్లు వచ్చాయి.

డిస్ట్రిబ్యూటర్లు
ఆంధ్ర ప్రీమియర్ ఫిలింస్ లిమిటెడ్, విజయవాడ నైజాం విజయ డిస్ట్రిబ్యూటర్స్ సికింద్రాబాద్.
రాయలసీమ భాస్కర్ పిక్చర్స్ గుంటూరు సైదాపురం విక్రమ పిక్చర్స్, బెంగుళూరు

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త — శాస్త్రిగడ్డ రాజగోపాలరావు — ముద్రణ స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, లేకింగ్ కోరుపేట విజయవాడ సంపాదకవర్గం — పిటూరి హనుమంతరావు, [అధ్యక్షులు] కంఠంపాటి సత్యనారాయణ, శాస్త్రిగడ్డ రాజగోపాలరావు.